ఏప్రిల్, 2014

# స్థానిక పాలన

## గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 3 పేజీలు: 68 వెల: రూ. 20/-

**ఓటు హక్కును ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని విజయవంతం చేయండి**








**మన ఓటు వజ్రాయుధం, మీ ప్రతినిధి ఎంపిక మీ చేతుల్లోనే**



ది. 08.3.2014 ఎ.ఎం.ఆర్ - అపార్డు లో మహిళాదినోత్సవ సందర్భంగా జరిగిన సభలో
అపార్డు డైరెక్టరు జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్, జాయింట్ డైరెక్టర్ డా.సి.నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.




ది. 10.3.2014 డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ & స్టాటిక్స్ వారు నూతనంగా రిక్రూట్ అయిన ఎ.డి.లు., ఎ.ఎస్.ఓ.ల
2వ బ్యాచ్ ఇండక్షన్ శిక్షణను ప్రారంభించిన డా॥ డి.దక్షిణా మూర్తి, డైరెక్టర్, డిఇఎస్ తదితర అధికారులు.



ది. 18.3.2014 నూతనంగా ఎంపికైన ఆర్‌డబ్ల్యుఎస్ ఇంజనీర్లకు శిక్షణా కార్యక్రమాలను ప్రారంభించి ప్రసంగిస్తున్న
అపార్డు జాయింట్ డైరెక్టర్ డా॥ సి.నాగరాజు, ఛీఫ్ ఇంజనీరు సిఆర్‌డబ్ల్యుఎస్, రవి, ఇతర అధికారులు.

ఎఎంఆర్ అపార్డ్
AMR-APARD

# స్థానిక పాలన

గ్రామీణ వికాస మాసపత్రిక

సంపుటి: 6 సంచిక: 3

ఏప్రిల్, 2014

ఎడిటర్
**జి.డి. ప్రియదర్శిని** ఐ.ఏ.ఎస్.
డైరెక్టర్, అపార్డ్

ఎడిటోరియల్ బోర్డు
**డా॥ సి. నాగరాజు**
**హెచ్. కూర్మారావు**
**ఆర్. సూర్యనారాయణరెడ్డి**
**డా॥ కె. ఆసయ్య**
**ఎ. నాగేశ్వరరావు**

కాన్సెప్ట్, ప్లానింగ్,
ఎడిటింగ్, డిజైనింగ్
**సెంటర్ ఫర్ మీడియా & పబ్లికేషన్స్, అపార్డ్**
**& కాక్స్‌టన్ ఆఫ్‌సెట్ ప్రైవేట్ లిమిటెడ్**
హైదరాబాద్

ప్రచురణ

ఎ.ఎం.ఆర్. - అపార్డ్
రాజేంద్రనగర్
హైదరాబాద్-500 030
ఆంధ్రప్రదేశ్, ఇండియా
ఫోన్ : 040-24018656
ఫ్యాక్స్ : 040-24017005
E-mail : editorsthanikapalana@gmail.com
Website: www.apard.gov.in

ఈ సంచికలో రచయితలు వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పనిసరిగా ప్రభుత్వానికి గాని అపార్డ్‌కి గాని చెందినవిగా భావించనక్కరలేదు.

# విషయ సూచిక

సంపాదకీయం ..... 4
క్రొత్తగా నియమించబడిన ఎ.డి.లు & ఎ.ఎస్.ఓ.ల ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం ... 5
అపార్డ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు ..... 6
గ్రామ రెవెన్యూ పరిపాలనలో గ్రామ రికార్డులు, సమీకృత గ్రామ లెక్కల పాత్ర ..... 7
పాలనా వికేంద్రీకరణలో గ్రామ సభ ప్రాముఖ్యత ..... 9
రాజీవ్ గాంధీ సశక్తీకరణ అభియాన్ (ఆర్‌జిపిఎస్ఎ) గ్రామాల సాధికారతకు నాంది ..... 10
రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ్ అభియాన్ ..... 11
ఆర్.జి.పి.ఎస్.ఎ. లక్ష్యాలు, పరిధి ..... 13
ఆర్.జి.పి.ఎస్.ఎ. బడ్జెట్ ..... 14
ఆర్.జి.పి.ఎస్.ఎ. నిధుల సమీకరణ ..... 16
ఆర్.జి.పి.ఎస్.ఎ. ప్రణాళిక ..... 17
ఆర్.జి.పి.ఎస్.ఎ. నిధుల విడుదల ..... 20
ఆర్.జి.పి.ఎస్.ఎ. అనుబంధాలు ..... 20
ఓటు ప్రాముఖ్యం ..... 27
ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల ఎదుగుదల పథకం (ఏపీఆర్ఐజీపీ) కోసం కర్నూలు జిల్లా ముడుమాల గ్రామంలో కుటుంబముల వాస్తవ పరిస్థితుల విశ్లేషణ ..... 29
కేరళలోని పంచాయతీల సందర్శన ..... 31
గ్రామ పంచాయతీల స్థానికపాలనలో కేరళ ప్రత్యేకత ..... 32
విద్యా హక్కు చట్టం అమలు తీరు! ..... 33
జి.ఎన్.వి.ల అపూర్వ విజయాలు ..... 34
ప్రభుత్వ భూములు – వాటి వినియోగం ..... 36
డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఇండియా ఐక్యత. ఒక పరిశీలన ..... 38
కాలుష్య నియంత్రణ – పాటించవలసిన అంశాలు ..... 40
భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు – ఎన్నికల కమీషన్ ..... 41
గ్రామపంచాయతీల ప్రణాళికలు ..... 42
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము ఉత్తర్వులు ..... 46
ఈ – కామర్స్ పరిస్థితి ..... 59
స్థానిక పాలన – సుస్థిర అభివృద్ధి ..... 60
భాషా నైపుణ్యాలుంటేనే ముందడుగు ..... 62
ప్రకృతి రక్షణే – భవిష్యత్తుకి భరోసా ..... 63
సామాజిక బాధ్యత ..... 65
గణాంక శాఖ మొదటి బ్యాచ్ ఎ.డి.లు, ఎ.ఎస్.ఓ.ల 28 రోజుల శిక్షణా ముగింపు ..... 66
గ్రామీణ యువతకు గ్రామీణాభివృద్ధిలో సర్టిఫికేట్ కోర్సు సి-సాట్ ..... 66

# ఓటు - సాధారణ ఎన్నికలు - 2014

ఓటు హక్కు సామాన్యుని చేతుల్లో పాశుపతాస్త్రం వంటిది. ఆ హక్కు ద్వారా తమ గ్రామ భవిష్యత్తు, రేపటి రాష్ట్రపాలన, రాబోయే దేశ పాలకులను నిర్ణయించే శక్తి కలది. కనుక ఆ ఓటు హక్కును సక్రమంగా వినియోగించుకొని మన దేశ భవిష్యత్తును మనమే నిర్ణయించుకోవాలి ! అంటే మనకున్న ఓటు ద్వారా మన పాలకులను మనమే నిర్ణయించే అవకాశం. పార్టీలు, పోటీ చేసే అభ్యర్థులు చూపే ప్రలోభాలకు లొంగకుండా నిజాయితీగా మన ఓటు, మనకు నచ్చిన వారికే వేయాలి. ఓటు వేసేటప్పుడు లాభాలను ఆశించకుండా అభ్యర్థులను ఆలోచించి మన దృష్టిలో మంచి అభ్యర్థి అనుకొన్న వారికే ఓటు వేయాలి.

ఈ ఒక్క అవకాశాన్ని దుర్వినియోగం చేసి డబ్బుకో, త్రాగుడు కోసం, ఓటును అమ్ముకొనకూడదు. ఒక్కసారి అమ్ముకొంటే ఐదు సంవత్సరాల వరకు ఎన్నుకొన్న అభ్యర్థి మనకు కనిపించరు. "డబ్బిచ్చి నీ ఓటును కొనుకొన్నా నీకెందుకు పని చేయా"లంటారు. ఈ నేపథ్యంలో మీరు కోల్పోయేది ఎంతో మీకు తెలియదు. కనుక జాగ్రత్తగా ఆలోచించి ప్రజలకు ఉపయుక్తంగా ఉండే అభ్యర్థికే ఓటు వేసి గెలిపించుకొని మన గ్రామాన్ని, రాష్ట్రాన్ని, దేశాన్ని అభివృద్ధి చేసే వారికే ఓటు వేయాలి. ఒక క్షణంలో వేసిన ఓటు తప్పుగా వేస్తే అయిదు సంవత్సరాల వరకు ఏమీ చేయలేం. గమనించండి ! మన ఓటును తగిన అభ్యర్థికి వేసి మన భవ్యిష్యత్తును మనమే నిర్దేశించుకోవాలి. ఒక్క తప్పు చేస్తే మనలను వెంటాడుతూనే ఉంటుంది ఆ తప్పు. ఆలోచించండి.

మన భవిష్యత్తు మన చేతుల్లోనే ఉంది. ఒక్కసారి గుర్తుంచుకోండి. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన కావాలంటే మనమే నిర్ణయించాలి. అంటే సరైన వ్యక్తికే ఓటు వేయాలి.

మన భారతదేశం ప్రపంచంలోనే రెండో అతి పెద్ద దేశంగా పిలువబడ్డానికి కారణం ప్రజాస్వామ్యం విజయం. కాలానుగుణంగా ఎన్నికలు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి పౌరునికి ఓటు హక్కు ఉంది. పేద, ధనిక, స్త్రీ, పురుష బేధం లేదు. ప్రపంచ దేశాలలో ప్రత్యక్ష ప్రజాస్వామ్యం గల దేశమైన స్విట్జర్లాండ్‌లో నేటికి మహిళలకు ఓటు హక్కు లేదు. మన మహిళలు ఎంత అదృష్టవంతులో. వీరి ఓట్ల శాతమే పురుషుల కంటే ఎక్కువ. స్త్రీలు కూడా స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవడం ముదావాహం. జెండర్ సమానత్వంతో మన దేశంలో ఓటు హక్కును వినియోగించుకోవడం జరుగుతుంది.

కనుక ప్రతి ఒక్కరు నిర్భయంగా తమ ఓటును వేసి మంచి ప్రతినిధులను ఎన్నుకొన్న నాడు మన భవిష్యత్తు అభివృద్ధిని మనమే నిర్ణయించుకొన్న వారమవుతాము. అందుకే మన ఓటును సద్వినియోగం చేసుకొని దేశ భవిష్యత్తుని ఎంపిక చేసుకొందాం !. 2014 సాధారణ ఎన్నికలలో పాల్గొందాం !

జైహింద్

( జి.డి. ప్రియదర్శిని )



# క్రొత్తగా నియమించబడిన ఎ.డి.లు & ఎ.ఎస్.ఓ.ల ఇండక్షన్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ ప్రారంభం



**ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ గణాంక శాఖ వారు నూతనంగా నియమించబడిన అసిస్టెంట్ డైరెక్టర్ (గణాంకం), అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లకు 10.03.2014 నుండి 28 రోజుల పాటు రెండవ బ్యాచ్ శిక్షణా కార్యక్రమంను గణాంక శాఖ డైరెక్టర్ డా॥ డి. దక్షిణామూర్తి ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా హాజరైన ఎంఆర్-అపార్డ్ జాయింట్ డైరెక్టర్ సి. నాగరాజు మాట్లాడుతూ డా॥ రంగరాజన్ కమిటీ సిపారసుల మేరకు దేశంలో గణాంకాలను పరిష్టం చేయుటకు కృషి జరుగుతుందని, అదే విధంగా అడ్మినిస్ట్రేటివ్ రీఫార్మ్స్ కమిటీ వీరప్ప మొయిలీ అధ్యక్షతన గల కమిటీ సిపారసుల మేరకు గణాంక అధికారులకు శిక్షణ నివ్వడం జరుగుతుందని అన్నారు. ఈ గణాంక లెక్కల వివరాలను ఖచ్చితంగా పారదర్శకతో సేకరించి రాష్ట్ర ప్రజలకు అందజేయాలని డా. నాగరాజు పేర్కొన్నారు.**

డా. దక్షిణామూర్తి ప్రసంగిస్తూ గణాంక శాఖ మన రాష్ట్రంలో అందిస్తున్న లెక్కలకు ఎంతో ప్రాధాన్యతుందని, ముఖ్యంగా వ్యవసాయ గణాంకాలను సేకరించి ప్రతినెల 5వ తేదీకల్లా హెడ్ కార్టర్స్‌కు పంపిస్తే వాటిని పొందుపరచి ప్రభుత్వానికి 10వ తేదీకల్లా ప్రభుత్వానికి సమర్పించితే వాటిని ప్రజలకొరకు విడుదల చేయడం జరుగుతుందని అన్నారు. వీటిలో ఎంత పంటవేశారు, వర్షం ఎంతపడింది, కొరత ఎక్కడుంది అనే అంశాలు ఎంత నిజాయితీతో సేకరించితే అంతా పారదర్శకత పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర సీనియర్ జాయింట్ డైరెక్టర్లు, గణాంక శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

**- సి.ఎం.పి.**

# అపార్డ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు



**అపార్డ్‌లో మార్చి 8న మహిళా దినోత్సవ సందర్భంగా కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఇందులో అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని ముఖ్య అతిథిగా పాల్గొని నేటి ఆధునిక స్థితిని మహిళలు అవగాహన చేసుకొని ముందుకు పయనించాలన్నారు. ముఖ్యంగా మహిళలు నేడు సవాళ్ళను ఎదుర్కొంటు పరిస్థితులను చక్కదిద్దుకోవాలన్నారు.**


ఈ కార్యక్రమం సి.యన్.ఆర్.ఎం. నిర్వహించిన గ్రామ సమాఖ్య సభ్యులు, బి.ఎన్.వి మహిళల రెండు రోజుల శిక్షణా సమావేశంలో పాల్గొన్నారు. వారు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన గ్రామంను మనమే బాగు చేసుకొనవలెనంటే మహిళలు అర్థవంతంగా తమ పనులను తాము సక్రమంగా నిర్వహిస్తు కుటుంబంతో పాటు గ్రామాన్ని కూడ ముందుకు తీసుకెళ్ళాలని సిఎన్ఆర్ఎమ్ హెడ్, హెచ్. కూర్మారావు అన్నారు.

ఈ కార్యక్రమంలో సి.డి.పి. సెంటర్ హెడ్ ప్రొఫెసర్ సూర్యనారాయణ రెడ్డి, సిఎన్ఆర్ఎమ్ ప్యాకల్టీ సభ్యులు జయపాల్ రెడ్డి, హాలీమ్‌లు పాల్గొన్నారు.

**- సి.ఎం.పి**

# గ్రామ రెవెన్యూ పరిపాలనలో గ్రామ రికార్డులు, సమీకృత గ్రామ లెక్కల పాత్ర

**గ్రామ లెక్కలు ఈ దిగువ తెలియపరిచిన గ్రామ రికార్డుల వివరాల ఆధారాలతో తయారు చేయబడినవి. కావున గ్రామ రికార్డుల గురించి ముందుగా తెలుసుకొనే అవసరమున్నది.**




### గ్రామ పటం లేక నక్షా

గ్రామంలోని భూములను మొత్తం (గుడి కట్టు) గ్రామ రేఖా చిత్రాన్ని చూపించేదే గ్రామ పటం. గ్రామ పటంలో గ్రామ సరిహద్దులు, వాటి మధ్య సర్వే నెంబర్ల పొందిక చూపిస్తుంది. భూములు, వీటితో పాటు, గ్రామ కంఠాలు, రోడ్లు, కాలువలు, చెరువులు, శ్మశానాలు వంటి పోరంబోకు భూములను కూడా గ్రామ పటం చూపిస్తుంది.

ఒక్క మాటలో చెప్పాలంటే గ్రామ భౌతిక రూపం గ్రామ పటంలో కనిపిస్తుంది. కనుక ఒక సర్వే నంబరుకు చెందిన భూమి గ్రామంలో ఎక్కడ ఉందో గుర్తించడానికి గ్రామ పటం చాలా అవసరం. ఇది సంబంధిత గ్రామ రెవిన్యూ అధికారి వద్ద, మండల సర్వేయరు వద్ద, అసిస్టెంటు డైరెక్టరు ఆఫ్ సర్వే కార్యాలయంలో కూడా ఉంటాయి.

స్కెచ్‌ను ఉపయోగించి, సరిహద్దులను గుర్తించడానికి సర్వే పరిజ్ఞానం కావాలి. ఆంధ్రప్రాంతంలో గ్రామ రెవెన్యూ అధికారి వద్ద, తహశీల్దారు కార్యాలయంలో ఒక సెట్టు ఉంటాయి. కాని తెలంగాణా ప్రాంతంలో సర్వే అసిస్టెంటు డైరెక్టరు కార్యాలయంలో మాత్రమే ఒక సెట్టు ఉంటుంది.

***పొలంకొలతల పుస్తకం (యఫ్.యమ్.బి) - ఫీల్డు మెజర్‌మెంట్ బుక్ లేక టిప్పన్:*** గ్రామ పటం సర్వే నెంబర్ల సమాహారం. ప్రతీ సర్వే నంబరుకు ఒక పటం (స్కెచ్) ఉంటుంది. అందులో సర్వే నంబరు నిర్ధిష్ట కొలతలను సూచిస్తుంది.

ఆంధ్రప్రాంతంలో ఒక్కొక్క సర్వే నంబరులో య. 10 మెట్టభూమి లేదా య.5లు పల్లం (తరి) ఉండగా, తెలంగాణా ప్రాంతంలో ఒక్కొక్క సర్వే నంబరులో య.30 లు మెట్ట, య. 2, 3 లేదా 4 ఎకరాల తరి భూమి వుంటుంది.

రెండు సర్వే నంబర్లకు మధ్యన గల విభజన రేఖ (సరిహద్దు) భూమిపై తెలియాలన్నా లేదా ఒక సర్వే నంబరులోని విభాగాల (సబ్ డివిజన్స్) మధ్య సరిహద్దులు తెలియాలన్నా ఆ సర్వే నంబరు స్కెచ్ (పటం) కావాలి. గ్రామంలోని అన్ని సర్వే నెంబర్లకు ఒక్కొక్కదానికి విడిగా పటాలు వుంటాయి. వీటన్నింటిని వరుస క్రమంలో పెట్టి తయారు చేసిందే పొలం కొలతల పుస్తకం. దీనినే ఆంధ్రా ప్రాంతంలో 'ఎఫ్.యం.బి' అని, తెలంగాణా ప్రాంతంలో 'టిప్పను' అని సంక్షిప్తంగా పిలుస్తారు.

ఒక సర్వే నెంబరులో మార్పులు చేసినప్పుడు, మండల సర్వేయురు, ఆ యఫ్.యం.బి.లో మార్పులు చేసి రెవెన్యూ డివిజనల్ ఆఫీసులో వుండే డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేకి పరిశీలనకు పంపిస్తారు. అతడు సర్వేయర్ తయారు చేసిన స్కెచ్ సరిగా వున్నది, లేనిది చూచి ఆమోదిస్తారు. లేదా సరి చేయడానికి త్రిప్పి పంపుతారు.

### రిసెటిల్‌మెంట్ రిజిష్టరు

ఆంధ్ర ప్రాంతంలో దీనిని రిసెటిల్‌మెంట్ రిజిష్టరు లేక, డైగ్లాటు అని, అదే విధంగా తెలంగాణా ప్రాంతంలో శేత్‌వార్ అని అంటారు. ఈ రిజిష్టరులు బ్రిటీష్ కాలంలో తయారుచేయబడి ముద్రించబడిన రిజిష్టర్లు, సర్వే సెటిల్‌మెంట్ కార్యకలాపాలు ఒక్కొక్క గ్రామానికి పూర్తిచేసి గతంలో దీనిని తయారు చేశారు.

మిగతా అన్ని గ్రామ లెక్కలకు మూలస్తంభమువంటిది. ఈ రిజిష్టరులో ఒక రెవెన్యూ గ్రామానికి సంబంధించిన అన్ని రకాల భూముల సర్వే నెంబర్లు, వాటి వివరాలు, వాటి విస్తీర్ణాలు, అవి సర్కారు భూములా లేక ఇనాం భూములా, అందులో మాగాణి, మెట్ట లేక

పోరంబోకులు, ఆయా భూములలోని మట్టి తరగతి, రకం, తరం ఎకరం ఒక్కింటికి రేటు, అప్పటి రేట్ల ప్రకారం శిస్తు వివరాలు వుంటాయి.

మాగాణి భూములకు ఏ జలాధారం వలన పారుదల ఏర్పడినది, ఆ జలాధారం తరగతి సామర్థ్యం తెలియజేస్తుంది. ఈ రిజిష్టరు గ్రామ గుడికట్టు మొత్తం తెలియజేస్తుంది. ఈ రిజిష్టరులో ఆయా సర్వే నెంబరులలో ఏర్పడే మార్పులన్నింటిని ఎప్పటికప్పుడు ప్రత్యేక రిజిష్టరులో నమోదు చేసి ఈ రిజిష్టరుకు అనుబంధంగా నిర్వహిస్తారు. ఈ రిజిష్టరులోని కాలాలను భర్తీ చేసే విధానం నమూనాలో చూడాలి.

ఈ రిజిష్టరులో ఏదేని సర్వేనంబర్లకు ఏవైనా మార్పులు సంభవిస్తే సమీకృత గ్రామ లెక్క 2వ నంబరులో ముందుగా నమోదు చేసి తదుపరి శాశ్వత రిజిష్టరులోని 14వ కాలంలో ఆ మార్పును నమోదు చేయ వలసి ఉన్నది. అనగా సర్వే నంబరులో సబ్ డివిజను వలన మార్పులు వర్గీకరణ మినహా మరియే మార్పులు చేయరాదు.




## సమీకృత గ్రామ లెక్కలు

*గ్రామ లెక్క నెం.1 (ఒకటి) :* ప్రభుత్వ భూములు, కౌలుకు యివ్వబడిన భూములు, దరఖాస్తు భూములు, అన్యాక్రాంతాలు, దరఖాస్తు క్రింద పట్టాకు యిచ్చే విస్తీర్ణం తెలియజేసే రిజిష్టరు (శాశ్వత రిజిష్టరు).

*గ్రామ లెక్క నెం. 2* (గ్రామంలో ఆధీనపు మార్పులను కనపరిచే లెక్క): ఒక ఫసలీలో గ్రామంలోని పట్టా భూములలో ఏర్పడిన మార్పులను ఈ రిజిష్టరు తెలియజేస్తుంది. ఇందులో 12 కాలాలు ఉంటాయి.

*గ్రామ లెక్క నెం. 3 (అడంగలు/ పహాణీ పత్రిక) :* (భూమి స్వభావం, అనుభవం/ ఆక్రమణ మరియు సాగుబడి తెలియజేసే లెక్క) ఫసలీ కాలంలో ఒక రెవెన్యూ గ్రామంలోని మొత్తం సర్వే నెంబర్లలో సాగుబడి చేయబడిన పైర్ల వివరాలు, సాగుబడి చేసిన వ్యక్తుల వివరాలు, అనుభవ స్వభావం, సాగుబడికి ఆధారమైన జలాధారాల పేర్లు, వాటి క్రింద పారుదల అయిన విస్తీర్ణం, మాసవారి సాగుబడి మరియు కోత జరిగిన వివరాలు, దిగుబడి అంచనాలు మొదలైన వివరాలు తెలియజేసే లెక్కనే అడంగలు లేక పహాణి అంటారు.

*గ్రామ లెక్క నెం. 3 -ఎ :* నెలసరి సాగు లెక్క మరియు దిగుబడి అంచనా తెలియజేసే లెక్క.

*గ్రామ లెక్క నెం. 4 :* భూకమతం, నీటి పన్ను డిమాండు రిజిష్టరు.

*గ్రామ లెక్క నెం. 4 - ఎ :* నీటి ఛార్జీలను తెలియజేసే పట్టి.

*గ్రామ లెక్క నెం. 4 - బి :* రెమిషను తెలియజేసే లెక్క.

*గ్రామ లెక్క నెం. 4 -సి :* ప్రభుత్వ భూములలోని ఆక్రమణలను తెలియజేసే రిజిష్టరు.

*గ్రామ లెక్క నెం. 5 :* డిమాండు వసూలు మరియు నిలువ తెలియజేసే లెక్క ఆసామీ వారీ.

*గ్రామ లెక్క నెం. 6 :* రోజువారీ వసూలు తెలియ జేయు రిజిష్టరు (చిట్టా).

*గ్రామ లెక్క నెం. 7* (యిర్సాలు నామా) : భూమి శిస్తు వగైరాలను వసూలు చేసిన మొత్తాలను నిర్ణీత తేదీలలో యిర్సాలు చేయటానికి ప్రభుత్వ ఖజానాకు చలానా రూపంలో యిర్సాలు పంపవలసి ఉన్నది. దీనినే యిర్సాలు నామా అంటారు. ఒక గ్రామంలోని అన్ని రకాలైన ప్రభుత్వ భూముల మీద, పట్టా భూముల మీద వసూలు చేసిన అన్ని రకాల బకాయిలను, కొత్తగా రూపొందించిన 6వ నెంబరులో నమోదు చేసి నిర్ణీత తేది నాటికి వసూలైన మొత్తాన్ని కూడి ఖజానాకు ఇర్సాలు చేయవలసి ఉంటుంది. ప్రస్తుతం ప్రభుత్వం వారి ఉత్తర్వుల ప్రకారం ప్రతి శుక్రవారం ఇర్సాలు తేదీగా నిర్ణయించారు. ఏదైనా శుక్రవారం సెలవు వస్తే తదుపరి ప్రభుత్వ కార్యాలయాలు పనిచేసే రోజున వసూలైన పైకాన్ని యిర్సాలు చేయాలి.

*గ్రామ లెక్క నెం. 8* (జలాధారములను తెలుపు రిజిష్టరు) : భారీ / మధ్యతరహా / చిన్న తరహా పారుదల ప్రాజెక్టుల క్రింద స్థిరీకరించిన ఆయకట్టు వివరాలను తెలియజేస్తుంది.

*గ్రామ లెక్క నెం. 8 - ఎ (పారుదల గోష్వారా) :* ఇది ఒక్కొక్క జలాధారం క్రింద ఒక ఫసలీ కాలంలో ఎంతెంత విస్తీర్ణం పారుదల అయింది తెలియజేస్తుంది. ఇది జలాధారం క్రింద పారుదల జరిగిన అన్ని తరగతుల భూములకు మొత్తం మీద విధింపబడిన నీటి తీరువా నీటి తీరువా అపరాధాలను తెలియజేస్తుంది.

*గ్రామ లెక్క నెం. 9 :* నీటి పన్ను చెల్లింపునకు రసీదు.

***- బి. వెంకటేశ్వర రావు,***
*సెంటర్ హెడ్, ల్యాండ్ సెల్*



# పాలనా వికేంద్రీకరణలో గ్రామ సభ ప్రాముఖ్యత

**భారత దేశ పాలనా వ్యవహారాలలో వికేంద్రీకరణకు ఎంతో ప్రముఖ్యతను రాజ్యాంగం 49వ ప్రకరణం ద్వారా కల్పించింది. కాని దానిని చాలా కాలా గుర్తించ లేదు. అయినా 1959లో గ్రామ పంచాయతీల పాలనను తెచ్చి గ్రామ పాలనకు పరిష్టత చేకూర్చడం జరిగింది. గ్రామ పంచాయతీల ప్రభుత్వాలు సక్రమంగా పనిచేయక పోవడంతో అభివృద్ధి కుటుంబడుతుందని ఎంచి కేంద్ర ప్రభుత్వం 1993 లో 73, 74 రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక ప్రభుత్వాలను బలోపేతం చేసెందుకు శ్రీకారం చుట్టింది. ఈ సవరణలను అమలు చేసి కేరళ, పశ్చిమ బెంగాలు, త్రిపుర రాష్ట్రాలు స్థానిక ప్రభుత్వాలను బలపరచి అభివృద్ధి చెందాయి. అదే రీతిలో అధికార వికేంద్రీకరణ ద్వారానే గ్రామ స్వపరిపాలన గ్రామ సభలను పంచాయతీలలో బల పరచవలెనని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం - 1994 ను అమలు లో పెట్టింది.**

73వ రాజ్యాంగ సవరణలో 243 జి అధికరణం రాజ్యాంగంలో 11వ షెడ్యూల్డు లో పేర్కొన్నా 29 అంశాలను గ్రామపంచాయతీలకు రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ చేయాలి ఆ 29 అంశాలు 11వ షెడ్యూల్డులో పేర్కొంది. అవి


1. వ్యవసాయం
2. భూమి అభివృద్ధి, భూ సంస్కరణలు భూసార పరిరక్షణ
3. సాగునీరు, నీటి నిర్వహణ, వాటర్ షెడ్ల అభివృద్ధి
4. పశు సంవర్ధక పరిరక్షణ, పాడి పరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ
5. మత్స్య పరిశ్రమ
6. సామాజిక అడవులు, తోటల పెంపకం
7. చిన్నతరహా అటవీ ఉత్పత్తులు
8. ఆహార ప్రోసెసింగ్ పరిశ్రమ
9. ఖాదీ, గ్రామీణ, కుటీర పరిశ్రమలు
10. గ్రామీణ గృహనిర్మాణం
11. మంచి నీరు
12. ఇంధనం, పశుగ్రాసం
13. రోడ్ల నిర్మాణం, కల్వర్టులు కట్టడం, వంతెనలు, కాలువలు, జల మార్గాలు ఇతర కమ్యూనికేషన్లు
14. గ్రామీణ విద్యుద్దీకరణ, విద్యుచ్ఛక్తి పంపిణీ
15. సాంప్రదాయేతర ఇంధన వనరుల అభివృద్ధి
16. దారిద్ర్య నిర్మూలన పథకాల అమలు
17. విద్యా - ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలు నిర్వహణ
18. సాంకేతిక శిక్షణ - వృత్తి విద్యా ప్రోత్సాహకం
19. వయోజన విద్యా - అనియత విద్యా
20. గ్రంధాలయాల స్థాపన, నిర్వహణ
21. సాంస్కృతిక కార్యక్రమాలు
22. మార్కెట్లు, సేవల నిర్వహణ
23. ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలు ఆరోగ్యం, పారిశుద్ధ్యం
24. కుటుంబ సంక్షేమం
25. మహిళ, శిశు అభ్యుదయం
26. సాంఘిక సంక్షేమం
27. బలహీన వర్గాల సంక్షేమం - షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం
28. ప్రజా పంపిణీ వ్యవస్థ మెరుగుదల
29. సామాజిక ఆస్తుల నిర్వహణ

ఈ 29 విషయాలు పంచాయతీలకు పూర్తిగా బదిలీ చేయాలి, నిధులు, విధులు సిబ్బందితో నిర్వహించాలి అప్పుడే స్థానిక ప్రభుత్వ పాలనలో వికేంద్రీకరణకు అర్థం ఉంటుంది. గ్రామ పంచాయతీలకు పూర్తి అధికారాలతో పాటు, నిధులు సమకూర్చకుండ అభివృద్ధి ఆశించలేము. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేస్తున్న పన్నులలో కొంత శాతం గ్రామ పంచాయతీలకు ప్రజలకు సౌకర్యాల కల్పనకు బదలాయించినపుడే అభివృద్ధికి నోచుకొంటాయి.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్ 79 సాధరణ పాలన తేదీ. 7.11.2013న గ్రామపంచాయతీల ఆర్థిక సామాజిక, న్యాయ అంశాలు, మరియు ప్రణాళిక రచన వాటి అమలుకు ప్రభుత్వం ఆదేశాలను జారి చేసి అభివృద్ధిని ప్రోత్సహించేందుకు నాంది పలికింది. మన రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు నిధులను సమకూర్చడంతో మరింత శ్రద్ధ తీసుకోవలసిన అవసరం ఎంతో ఉంది. ఎంత అభివృద్ధిని సాధించాలన్నా నిధులు లేకుండా గ్రామపంచాయతీలు పనిచేయవు. 78 % పంచాయతీలకు ప్రభుత్వయిచ్చే నిధులతోనే పని చేస్తున్నాయి. కేవలం వనరులున్న గ్రామ పంచాయతీలు స్వయం సమృద్ధంగా నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం గ్రామసభల ను బలోపేతం చేసి, అందరిని భాగస్వాములుగా చేసి ముందుకు సాగాలని ప్రయత్నించుతుంది. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం సామర్థ్యం ముందుకు గ్రామ పంచాయతీలను నడిపిస్తుందని ఆశిద్దాం.


**- సి.ఎం.పి.**

# రాజీవ్ గాంధీ సశక్తీకరణ అభియాన్ (ఆర్‌జిపిఎస్‌ఎ) గ్రామాల సాధికారతకు నాంది



**పంచాయతీ ప్రభుత్వాల బలమే - దేశాభివృద్ధికి బలం ప్రజల మంచి జీవనానికి మార్గం**

**'రాజీవ్ గాంధీ సశక్తీకరణ అభియాన్ (ఆర్‌జిపిఎస్‌ఎ) సామాన్యుని సాధికరతను పొందేందుకు ఉద్దేశించిన చట్టం. దీని అమలు వలన గ్రామీణ ప్రజలకు సౌకర్యాలను కల్పనలో విద్యా, ఆరోగ్యం, వైద్యం, రోడ్డు రవాణా, మురుగు నీటి పారుదల, పర్యావరణ పరిరక్షణకు చేపట్టవలసిన కార్యక్రమాలకు బలం చేకూరుతుంది. ఈ పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం నిధులను మంజూరు చేస్తే రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడం జరుగుతుంది.**




ఈ పథకాన్ని పంచాయితీరాజ్ శాఖ పూర్తి అధికారంను గ్రామాధికారులకు కలుగజేసి ఫలితాలను పొందేందుకు నిర్దేశించింది. రాజ్యాంగంలోని పార్టు 9 అమలులోని ప్రాంతాలకు వర్తించదు దేశంలో 2.5 లక్షల ఎన్నికైన పంచాయితీలకు నిధులు కేటాయింపు, విధులు అప్పగించడం కార్యనిర్వాహకుల నియామకంల విషయంలో స్వేచ్ఛ నిచ్చింది.

పంచాయతీలకు అధికార విధుల వికేంద్రీకరణలో మానవ వనరులను, భవన సదుపాయాలను మౌలిక వసతులు శిక్షణ సౌకర్యాలను సమకూరుస్తుంది. ఈ ఆర్.జి.పి.ఎస్.ఎ. ద్వారా పంచాయతీల పనుల తీరులో ప్రజల భాగస్వామ్యంను పెంచేందుకు పనిచేస్తాయి. అదే విధంగా గ్రామ సభలను శక్తివంతం చేయుటకు పనిచేస్తుంది. పంచాయతీలకు సాంకేతిక, నిధుల సహాయంను సమకూర్చుతుంది.

ఈ పథకం యొక్క ఉద్దేశ్యం పంచాయితీల సామర్థ్యం పనితీరును మెరుగుపరచడం, ప్రజాస్వామ్యయుతమైన నిర్ణయాలు తీసుకోవడం, బాధ్యలతో వ్యవహరించడం, ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించడం. సమాచార సేకరణ వ్యవస్థ ఏర్పాటు సామర్థ్యం పెంపుకు కృషి చేస్తుంది. అధికార వికేంద్రీకరణకు బాధ్యతల పంపిణీకి సహకరిస్తుంది. ఈ ఆర్‌జిపిఎస్ పరిధి దేశంలోని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు అందజేస్తుంది. రాష్ట్రాలలో పంచాయతీల అవసరాలకు సహాయ సహకారలను అందజేసి శక్తివంతంగా రూపొందేందుకు తోడ్పడుతుంది.

పంచాయితీరాజ్ వ్యవస్థలో పని చేస్తున్న రాష్ట్రాలలో వాటి సామర్థ్యం పెంపును తన ఆవిష్కరణలకు ప్రోత్సాహం అనుబంధ వ్యవస్థాగత నిర్మాణం ఎన్నికైన ప్రజాప్రతినిధులకు సిబ్బందికి వారికి బాధ్యతల నిర్వహణకు మౌలిక వసతుల కల్పన, పాలనా సంబంధ సాంకేతిక సంబంధ సామర్థ్యాలను పెంపొదించేందుకు కృషి చేస్తుంది. ఆర్థిక సాయంను 12వ పంచవర్ష ప్రణాళికలోని పరిధి క్రింద ఆర్‌జిపిఎస్‌ను తెచ్చి సేవలను అందించుతుంది.

ఈ ఆర్‌జిపిఎస్ సక్రమంగా అమలు చేస్తే పంచాయితీలు పనితీరు మెరుగుపరచబడి ప్రణాళికలు సక్రమంగా అమలు చేయుటకు సుగమమవుతుంది.

# మార్గదర్శకాలు

## 1. కార్యచరణ ప్రణాళిక

అత్యున్నత ప్రమాణాలతో కూడిన పాలన ఇప్పుడు అందరి ఆకాంక్ష. ప్రస్తుతం అత్యవసరం కూడా. ఈ ఆకాంక్షకు, అవసరానికి కారణాలు ఉన్నాయి. ముఖ్యంగా ఉత్తమ స్థాయి పాలన అవసరానికి మొట్టమొదటి కారణం ఆర్థిక రంగ పురోగతి. అలాగే, విద్యావంతులైన సామాన్య ప్రజానీకంలో తమ హక్కుల గురించిన అవగాహన క్రమంగా పెరుగుతోంది. వాటిని కాపాడుకోవాలన్న తపన కూడా వారిలో తీవ్రమవుతోంది.

ఇది పాలన ప్రాధాన్యతను మరింతగా పెంచింది. బాధ్యతాయుత ప్రవర్తన, భాగస్వామ్య భావన, ఉత్తమ పాలన అన్నవి ఇప్పుడు అన్ని ప్రజాహిత కార్యక్రమాల్లోను ప్రజల పాత్రను ప్రోత్సహించడానికి తప్పనిసరిగా మార్చారు. సామాజిక ప్రయోజనాల కోసం ఇటీవల కాలంలో భారీ ఎత్తున నిధులను కేటాయించడం, కార్యక్రమాలను వ్యవస్థలైన పంచాయతీల ద్వారా మాత్రమే ప్రజల భాగస్వామ్యానికి, వారి బాధ్యతాయుత ప్రవర్తనకు అవకాశం ఇవ్వవచ్చును. అందువల్ల ఉత్తమ శ్రేణికి చెందిన పాలనను ప్రజలకు అందించడానికి పటిష్టమైన పంచాయతీ రాజ్ వ్యవస్థ అత్యవసరం.

పంచాయతీలకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు, పథకాల నిర్వహణ బాధ్యతను అప్పగించడానికి కేంద్ర మంత్రిత్వ శాఖలు కాని, రాష్ట్ర ప్రభుత్వాలు కాని ఆక్షేపణలు వెల్లడించడానికి అతి ముఖ్యమైన కారణం పంచాయతీల్లో నిర్వహణా సామర్థ్యం కొరతగా ఉంటుందని, ఈ కారణంగా పంచాయతీల నుంచి ఆశించిన స్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించలేమని అవి తరచూ ఆందోళన వ్యక్తం చేస్తుంటాయి. అది నిజం కూడా. పంచాయతీల్లో పాలనా నిర్వహణాపరంగాను, సాంకేతిక నైపుణ్యం పరంగాను కూడా లోపాలు ఉన్న విషయం ఆందోళన కలిగిస్తున్న మాట వాస్తవమే. ఇది ఒక సుడిగుండంలా తయారవుతుంది. సామర్థ్యం లోపం, ఫలితంగా స్వల్పస్థాయి వికేంద్రీకరణ, పర్యవసానంగా సాధికారత లోపించిన వ్యవస్థలు సర్వత్రా కనిపిస్తాయి. ఈ కారణంగానే, పంచాయతీలు, తదితర వ్యవస్థల్లో ముందుగా సామర్థ్యం పెంపు

# రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ్ అభియాన్

చేపట్టడం జరుగుతోంది. వీటన్నిటి ప్రయోజనం ఒక్కటే - అట్టడుగు స్థాయిలోని వారికి వీటి ఫలితాలను అందించడం. ఈ సందర్భంగా రాజ్యాంగబద్ధంగా రూపుదిద్దుకున్న పంచాయతీల ప్రాముఖ్యత అత్యధిక ప్రాధాన్యతను సంతరించుకుంది.

రాజ్యాంగం ప్రకారం, దేశమంతటా మూడు అంచెల పంచాయతీరాజ్ వ్యవస్థ సువ్యవస్థితమై ఉంది. అయితే, రాజ్యాంగంలోని పార్టు 9 అమలు లోని ప్రాంతాలలో ఈ నిబంధన వర్తించదు. దేశంలో మొత్తం 2.5 లక్షల ఎన్నికైన పంచాయతీలు ఉన్నాయి. వాటిలో ప్రజలు ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు ఉన్నారు. పంచాయతీలకు నిధుల కేటాయింపు, విధుల అప్పగింత, కార్యనిర్వాహకుల నియామకం (మూడు ఎఫ్‌లు -ఫండ్స్, ఫంక్షన్స్, ఫంక్షనరీలు)ల విషయంలో రాష్ట్రాలకు రాజ్యాంగం స్వేచ్ఛనిచ్చింది. అందువల్ల పంచాయతీలకు అధికార విధుల వికేంద్రీకరణ విషయంలో రాష్ట్రాల మధ్య తేడాలు ఉన్నాయి. వాటికి తగినట్టుగానే, ఆ విధంగా వాటికి అప్పగించిన విధుల ను బట్టి మానవ వనరులను, భవన సదుపాయాలను, మౌలిక వసతుల ను, శిక్షణ సౌకర్యాలను సమకూరుస్తున్నాయి.

సాంప్రదాయకంగా, కేంద్రం ప్రభుత్వ ప్రతిపాదిత పథకాలు, అదనపు కేంద్ర సహాయక కార్యక్రమాలను వివిధ మంత్రిత్వ శాఖలు, విభాగాల పరిధిలో భాగంగా, నిర్ణయ ప్రక్రియలో, నిర్వహణ విధానాల్లో క్రమానుక్రమణికకు చోటు కల్పించారు. ఈ రకమైన, కార్యాచరణల విధివిధానాలు క్రమానుసరణ ప్రక్రియను అనుసరిస్తున్న సమయంలో ఎప్పటికప్పుడు ఎదురయ్యే సమస్యల పరిష్కారంలో భాగంగా సందర్భోచిత చర్యలను అవసరానికి తగినట్లుగా చేపట్టడం సాధ్యంకాదు. ఈ విషయంలోనే రాజ్యాంగబద్ధంగా ఏర్పాటైన స్థానిక ప్రజాస్వామ్య మెరుగుపరచవలసి ఉంది. ప్రత్యేకించి, పారదర్శకత, బాధ్యత, సేవలను అందిచడంలో మెరుగైన నైపుణ్యం సమకూర్చడానికి అనుగుణంగా గ్రామ సభల పనితీరు ప్రక్రియను పటిష్టం చేయవలసి ఉంది.

షెడ్యూల్ 5లో ప్రస్తావించిన ప్రాంతాల్లో గ్రామ సభల ద్వారా స్వయం పాలన, వాటి పరిధిలోని వనరుల విషయంలో ప్రజల నియంత్రణకు కొన్ని నిర్దిష్టమైన విధివిధానాలను షెడ్యూల్డ్ ప్రాంతాలకు పంచాయతీల విస్తరణ చట్టం (పంచాయత్ ఎక్స్‌టెన్షన్ టు షెడ్యూల్డ్ ఏరియాస్ యాక్ట్ ‌- పిఇఎస్ఏ) 1996 నిర్దేశిస్తోంది. అయినా, వాటి అమలు సంతృప్తికరంగా లేదు.

అందుకు రాష్ట్ర ప్రభుత్వాలు తమ పరిధిలోని చట్టాలను ఈ నిబంధనలకు అనుగుణంగా సవరించడానికి అంతగా ఆసక్తి చూపించకపోవడం కూడా కొంతవరకు కారణం. మరో కారణం ఏమిటంటే, గ్రామ సభలను శక్తివంతం చేయడానికి చేస్తున్న కృషి అంతంత మాత్రమే. పంచాయతీలను పటిష్టం చేయడం, పిఇఎస్ఏ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయడం జాతీయ ప్రయోజనాలకు చాలా అవసరం. అప్పుడే షెడ్యూల్ 5 ప్రాంతాల్లో కూడా సుపరిపాలన, బాధ్యతాయుత ప్రవర్తన నెలకొంటుంది.

ఏప్రిల్ 2010 లో నిర్వహించిన కార్యదర్శుల స్థాయి కమిటీ నిర్ణయం ప్రకారం, పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ, ఇతర శాఖలు- హోమ్ వ్యవహారాల శాఖ, ఈశాన్య రాష్ట్రాల వ్యవహారాల శాఖ (డిపార్టుమెంట్ ఆఫ్ నార్త్ ఈస్టర్న్ రీజియన్స్), గిరిజన ప్రాంతాల వ్యవహారాల శాఖ, పట్టణాభివృద్ధి శాఖలు సమష్టిగా 2011 నుంచి ఈశాన్య రాష్ట్రాల్లో ప్రజాస్వామ్య బద్ధమైన పాలనా వ్యవహారాల వికేంద్రీకరణకు ఆయా

రాష్ట్రాలతో సంప్రదింపుల ద్వారా కృషి జరుగుతోంది. దీనికి తోడుగా, సాంకేతికంగాను, ఆర్థికంగాను మద్దతు కొనసాగించే లక్ష్యంతో సకాలంలో ఎన్నికల నిర్వహణ, మహిళలకు తగిన ప్రాతినిధ్యం ఇవ్వడం, గ్రామ సభలకు సముచిత బాధ్యతలను, వాటి భారాన్ని మోపడం ద్వారా అధికారాల వికేంద్రీకరణ కృషిని కొనసాగించడం చాలా అవసరం.

పాలన వ్యవహారాలను, ప్రజలకు సమకూర్చే సేవలను మెరుగు పరచడానికి వీలుగా పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయాలంటే, అధికారాల సక్రమ పంపిణీ, వ్యవస్థాగత ఏర్పాట్లు, ప్రజల్లో బాధ్యతను పెంపొందించే వివిధ ప్రక్రియలను ఖరారు చేయడమే సరైన మార్గాలు. ఇందుకు ప్రణాళికాబద్ధమైన, వ్యూహాత్మకమైన విధంగా రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోవాలి. ప్రయోజనకరమైన సహకారం అందించేందుకు వాటిని సిద్ధం చేయాలి. అప్పుడే పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టం అవుతుంది.

ఇప్పటి వరకు ప్రజలు నేరుగా ఎన్నుకున్న స్థానిక సంస్థలు రూపుదిద్దుకోకుండా ఉండిపోయిన ఈశాన్య రాష్ట్రాల్లో పంచాయతీ వ్యవస్థ సుప్రతిష్ఠితమవుతుంది. అలా జరిగినప్పుడు రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ, అభియాన్ (ఆర్‌జిపిఎస్ఎ) నుంచి అవసరాల ప్రాతిపదికగా తగిన విధంగా ఆయా పంచాయతీలకు సాంకేతిక, నిధుల సహాయం లభిస్తుంది.

## 2. ఆర్‌జిపిఎస్ఎ లక్ష్యాలు

దేశంలో పంచాయతీరాజ్ వ్యవస్థను శక్తివంతంగా తీర్చిదిద్దడానికి, ఆ ప్రయత్నంలో గుర్తించిన లోపాలను తొలగించడానికి రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ అభియాన్ తోడ్పడుతుంది.

*ఆర్‌జిపిఎస్ఎ ఆశిస్తున్నదేమిటంటే...*

పంచాయతీలు, గ్రామ సభల సామర్థ్యాన్ని, పనితీరును మెరుగుపరచడం

ప్రజాస్వామ్యయుతమైన నిర్ణయాలను తీసుకోవడంలోను, బాధ్యతతో వ్యవహరించడంలోను పంచాయతీలకు సహకరిస్తుంది. ప్రజల భాగస్వామ్యాన్ని ప్రోత్సహిస్తుంది.

సమాచార సేకరణ వ్యవస్థ ఏర్పాటుకు, సామర్థ్యం పెంపునకు తోడ్పడుతుంది.

రాజ్యాంగంలోను పిఇఎస్ఎ పరిధిలోను నిర్దేశించిన విధంగా అధికారాల వికేంద్రీకరణకు, బాధ్యతల పంపిణీకు సహకరిస్తుంది.

ప్రజల భాగస్వామ్యానికి, పారదర్శకతకు, బాధ్యతతో కూడిన వ్యవహార శైలికి గ్రామ సభల పనితీరు అట్టడుగు మౌలిక పునాదిగా గుర్తించి, అందుకు తగిన విధంగా పంచాయతీలను పరిపుష్టం చేసేందుకు కృషి చేస్తుంది.

పంచాయతీలు లేని ప్రాంతాల్లో ప్రజాస్వామ్యబద్ధమైన స్థానిక పాలనకు అవకాశాల కల్పనలోను, వాటిని శక్తివంతంగా తీర్చిదిద్దడంలోను చేయూతను అందిస్తుంది.

రాజ్యాంగం నిర్దేశించిన విధంగా పంచాయతీల రూపురేఖలు సంతరించుకోవడానికి తోడ్పడుతుంది.

## 3. ఆర్‌జిపిఎస్ఎ - పరిధి

రాజీవ్ గాంధీ పంచాయత్ సశక్తీకరణ అభియాన్ తన కృషిని, సహకారాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాలకు, కేంద్రపాలిత ప్రాంతాలకు అందజేస్తుంది. మనం ఇప్పుడు అధ్యయనం చేస్తున్న మార్గదర్శకాలకు సంబంధించినంతవరకు 'రాష్ట్రం' అని ఎక్కడ ప్రస్తావించినా అది కేంద్రపాలిత ప్రాంతం అన్న అర్థం కూడా ఉన్నట్లు గమనించాలి. అదే విధంగా, 'పంచాయతీలు' ప్రస్తావన ఎక్కడ కనిపించినా, ఈశాన్య ప్రాంతాల్లో పంచాయతీ వ్యవస్థ కాని, స్థానిక ప్రభుత్వ వ్యవస్థ కాని లేని ప్రాంతాలుగా గమనించాలి.

## 4. పథకం స్వరూప స్వభావాలు

రాష్ట్రావసరాలకు అనుగుణమైన వ్యూహాత్మకమైన ప్రణాళిక

ఒక్కో రాష్ట్రంలో పంచాయతీల స్థాయి ఒక్కో విధంగా ఉంది. అందువల్ల తమ పరిధిలో వాటిని పటిష్టం చేసేందుకు, తమ అవసరాలకు తగినట్లు, సందర్భాలకు తగినట్లు పంచాయతీలను రూపొందించుకోవాలి. ఈ విషయంలో ఆర్‌జిపిఎస్ఎ రాష్ట్రాల అవసరాలను, ప్రాధాన్యతలను దృష్టిలో పెట్టుకుని, అవసరమైన మార్పులు చేయడానికి ఆయా రాష్ట్రాలకు సహకరించి, ఆ విధంగా పంచాయతీ వ్యవస్థ శక్తివంతం కావడానికి తోడ్పడుతుంది.

ఇప్పటికే పంచాయతీ రాజ్ వ్యవస్థ పటిష్టంగా ఉన్న రాష్ట్రాల్లో వాటి సామర్థ్యం పెంపు, నూతన ఆవిష్కరణలకు ప్రోత్సాహం, అనుబంధ వ్యవస్థాగత నిర్మాణం, ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు, సిబ్బందికి వారి బాధ్యతల నిర్వహణకు అవసరమైన రీతిలో వివిధ ప్రక్రియలను, విధివిధానాలను వివరించే మార్గదర్శక సూత్రాలను సిద్ధం చేయడం వంటి కార్యక్రమాల్లో సహకారం అందిస్తుంది.

పంచాయతీ వ్యవస్థ పటిష్టంగా లేని రాష్ట్రాలకు అవసరమైన మౌలిక వసతుల కల్పన, పాలనా సంబంధ, సాంకేతిక సంబంధ సామర్థ్యాలను పెంపొందించేందుకు దృష్టి కేంద్రీకరిస్తుంది.

ఆర్థిక సాయం కోరుతున్న రాష్ట్రాలు ముందుగా అయిదు సంవత్సరాల పాటు అంటే 12వ పంచవర్ష ప్రణాళిక కాలానికి సంబంధించి, ముందస్తు ప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను, ఈ పథకం పరిధిలో పరిశీలనకు అర్హమైన కార్యక్రమాలు, సేవల వివరాలను సిద్ధం చేసుకుని సమర్పించాలి.

రాష్ట్రాల ఎన్నికల సంఘాలు (ఎస్ఇసీలు), రాష్ట్రాల ఆర్థిక సంఘాలు (ఎస్.ఎఫ్‌సీలు) కూడా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖకు రాష్ట్ర ప్రభుత్వాలతో సంప్రదించి, తమ ప్రణాళికలను అందజేయవచ్చు.

**పనితీరు ఆధారిత నిధుల కేటాయింపు**

పనితీరు ఆధారంగా నిధులను సమకూర్చే ప్రక్రియను ఆర్‌జిపిఎస్ఎ 2014-15 సంవత్సరం నుంచి ప్రారంభిస్తుంది. 20 శాతం నిధులను రాష్ట్ర ప్రభుత్వాల పనితీరును, వారు సమర్పించిన ప్రణాళికలోని అంశాల విషయంలో పరిశీలించి అందుకు అనుగుణంగా విడుదల చేస్తుంది.

**ధన సాయానికి షరతులు**

పంచాయితీ రాజ్ వ్యవస్థను పటిష్టం చేయడం అంటే అవసరమైన

మూల ధనాన్ని, నిపుణులను, భవనాలను, ఇతర మానవ వనరులను సమకూర్చడం మాత్రమే కాదు. అధికార వికేంద్రీకరణ సాఫీగా జరగాలి. అట్టడుగు స్థాయి నుంచి పకడ్బందీగా ప్రణాళిక సిద్ధం చేసుకోవాలి. అన్ని విభాగాల మధ్య ప్రయోజనకరమైన సమన్వయం సమకూర్చుకోవాలి. బాధ్యతల పంపిణీ స్పష్టంగా ఉండాలి.

ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి. ఈ అంశాలన్నిటి విషయంలో రాష్ట్రాలు సంతృప్తికరమైన పురోగతిని చూపగలిగినప్పుడే, పథకం కింద వివిధ అంశాలకు ఆర్‌జిపిఎస్‌ఎ సహకారం లభిస్తుంది.

ఆర్‌జిపిఎస్‌ఎ నుంచి ఆర్థిక సహకారం ఆశిస్తున్న రాష్ట్రాలు కొన్ని అత్యవసరమైన, తప్పనిసరి షరతులకు కట్టుబడి ఉండాలి. వాటిలో...

- ☆ పార్టు 9లో ప్రస్తావనకు రాని ప్రాంతాల్లో రాష్ట్ర ఎన్నికల కమిషన్ (ఎస్‌ఇసి) పర్యవేక్షణలో, నియంత్రణలో పంచాయతీలు లేదా స్థానిక సంస్థలకు నిత్యం క్రమం తప్పకుండా ఎన్నికలు నిర్వహిస్తూ ఉండాలి.
- ☆ పంచాయతీలు, ఇతర స్థానిక సంస్థల్లో మహిళలకు కనీసంగా మూడో వంతు స్థానాలను రిజర్వు చేయాలి.
- ☆ అయిదేళ్లకు ఒకసారి రాష్ట్రస్థాయి ఆర్థిక సంఘాలను (ఎస్‌ఎఫ్‌సీలు) ఏర్పాటు చేయాలి. వాటి సిఫార్సు అమలు గురించి చట్ట సభలకు స్వీకృత చర్యల నివేదిక (యాక్షన్ టేకెన్ రిపోర్టు) సమర్పిస్తూ ఉండాలి.
- ☆ జిల్లా స్థాయి ప్రణాళికా సంఘాలను (డిపిసీలు) అన్ని జిల్లాల్లో ఏర్పాటు చేయడంతో పాటు అవి సమర్థవంతంగా పనిచేసేందుకు అవసరమైన మార్గదర్శకాలు / నిబంధనలు ఖరారు చేయాలి.

పైన వివరించన నిబంధనలను పాటించడంలో విఫలమైన రాష్ట్రాలకు ఆర్‌జిపిఎస్‌ఎ నుంచి ఎటువంటి ఆర్థిక సహాయం లభించదు.

పైన (4.2 పేరాలో) సూచించిన విధంగా... పనితీరుతో ముడిపెట్టిన 20 శాతం నిధులను పొందడానికి రాజ్యాంగ సవరణ 73లో పేర్కొన్న నిబంధనల అమలు విషయంలో రాష్ట్ర ప్రభుత్వాలు ప్రదర్శించే పనితీరు దిగువ తెలిపిన అంశాల్లో సంతృప్తికరంగా ఉండాలి. అవి...

పంచాయతీలకు పాలనాపరమైన, సాంకేతికపరమైన మద్దతు అందించడానికి స్పష్టమైన విధాన నిర్ణయాలను ఖరారు చేయాలి.

పన్నులు, ఫీజుల్లో సముచిత వాటాను పంచాయతీలకు కేటాయించి వాటి ఆర్థిక మూలాలను పటిష్టం చేయాలి.

సమష్టి నిధుల నుంచి పంచాయతీలకు వాటి వాటాను సముచిత కాలాల్లో అందించాలి. అలాగే, ఎస్‌ఎఫ్‌సిల నుంచి కేంద్ర ఆర్థిక సంఘం నుంచి సమకూర్చిన నిధులను సకాలంలో అందజేయాలి.

నిధులు, అధికారాలు, విధుల నిర్వాహకులను పంచాయతీలకు అందుబాటులో ఉంచాలి.

అట్టడుగు స్థాయి నుంచి మొదలుపెట్టి ప్రణాళిక, సమన్వయం సాధించడానికి అన్ని సన్నాహాలను సమకూర్చడంతో పాటు అవి ఉపయుక్తంగా ఉండేలా పనిచేసేందుకు తోడ్పడాలి.

రాష్ట్రాల ఎన్నికల సంఘాలకు (ఎస్‌ఇసి) పూర్తి స్వతంత్ర ప్రతిపత్తి కల్పించి, ఎన్నికలను స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా నిర్వహించడానికి సహకరించాలి.

పంచాయతీల సామర్థ్యాన్ని పెంపొందించే లక్ష్యంతో వ్యవస్థాగత నిర్మాణాన్ని పటిష్టం చేయడం, ఈ ప్రయత్నంలో అర్హులైన భాగస్వాముల ను ఎంపిక చేయడం, సాధారణంగా అందుబాటులో ఉండని అవకాశాల ను చేరువచేయడం, వారి సామర్థ్యం ప్రమాణాలను మెరుగుపరచడం వంటి చర్యలు తీసుకోవాలి.

పంచాయతీల పనితీరును లెక్క కట్టడానికి అనువైన విధానాన్ని రూపొందించి అందుబాటులోకి తీసుకు రావాలి.

గ్రామ సభలను శక్తివంతంగా నిర్వహించే కృషిలో భాగంగా మహిళా సభలను / వార్డు సభలను పటిష్టం చేయాలి.

బాధ్యతాయుత ప్రవర్తనను ప్రోత్సహించేందుకు వ్యవస్థాగత ప్రక్రియలను అంటే, స్వచ్ఛందంగా సమాచార వెల్లడి, సామాజిక ఆడిట్ వంటివి అందుబాటుకు తీసుకు రావాలి.

బడ్జెట్ తయారీ, అకౌంట్స్, ఆడిట్ నిర్వహణ. ఇ-ఆధారిత విధానాల ను ఉపయోగించుకునే నైపుణ్యాలను మరింత మెరుగుపరచాలి. జిల్లాస్థాయి, కనీసం మధ్యస్థాయి వరకు పంచాయతీల్లో అకౌంట్లను ఆన్‌లైన్‌లో సక్రమంగా నిర్వహించేందుకు, బడ్జెట్ / అకౌంట్స్‌కు సంబంధించిన సమాచారాన్ని సచ్ఛందంగా వెల్లడించడానికి అవసరమైన మార్గదర్శకాలను / నిబంధనలను జారీ చేయాలి.

పిఇఎస్‌ఎ (పెసా) నిబంధనలు, రాష్ట్రాలు రూపొందించిన చట్టాల అమలుకు కట్టుబడి ఉండేలా చూడాలి.

పైన వివరించిన అంశాలపై 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్రాలు పురోగతిని సాధించవలసి ఉంటుంది. పంచాయతీల సామర్థ్యం పెంపు ప్రయత్నాలలో భాగంగా సాంకేతిక, పాలనాపరమైన విధాన నిర్ణయాలను ఖరారు చేసే కొన్ని అంశాల విషయంలో మొదటి రెండు సంవత్సరాల వ్యవధిలోనే పురోగతిని చూపించవలసి ఉంటుంది.

రాష్ట్రాలు సమర్పించే ముందస్తు ప్రణాళికల్లో 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో పైన పేర్కొన అంశాలపై తాము సాధించడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను, అధిగమించడానికి ఎంచుకున్న మైలు రాళ్లను స్పష్టీకరించాల్సి ఉంటుంది. వార్షిక ప్రణాళికల్లో ఆయా సంవత్సర వ్యవధిలో నిర్దేశించుకున్న లక్ష్యాల వివరాలను పొందుపరచవలసి ఉంటుంది. (అనుబంధం 1లో పూర్తి వివరాలు చూడవచ్చు)

### ఆర్‌జిపిఎస్‌ఎ పరిధిలో రాష్ట్రాల ముందస్తు /వార్షిక ప్రణాళికల స్వరూపం

అయిదేళ్ల కాలవ్యవధికి సంబంధించి 12వ పంచవర్ష ప్రణాళికా కాలంలో చేపట్టనున్న ముందస్తు ప్రణాళికలను తయారు చేయడంలో రాష్ట్రాలు పంచాయతీ రాజ్ వ్యవహారాల్లో తమ దూరదృష్టి ఆశయాల ను, ఆకాంక్షలను, సాధించడానికి నిర్దేశించుకున్న లక్ష్యాలను స్పష్టంగా వివరించాలి. అటువంటి ముందస్తు ప్రణాళికల్లో తప్పనిసరిగా దిగువ తెలిపిన అంశాలపై సమాచారం అందజేయాలి.

### బడ్జెట్

- ★ పంచాయతీలను శక్తివంతం చేయడంలో మూడు ఎఫ్‌లు పాత్ర-ఫండ్స్, ఫంక్షన్స్, ఫంక్షనరీలు, మానవ వనరులు, మౌలిక వసతులు,

ఆర్థిక వనరులు, శిక్షణ సదుపాయాల తీరు తెన్నులు, బాధ్యతను నిర్ధారించే వ్యవస్థలు.

* సామర్థ్యం పెంపునకు, శిక్షణ ఇచ్చి నైపుణ్యం పెంపొందించడానికి సిద్ధం చేసిన సంస్థాగత ఏర్పాట్లు, స్థితిగతులు, పంచాయతీలకు అందజేస్తున్న ఇతర మద్దతు స్వరూపాలు.
* పంచాయతీల స్థితిగతులను మెరుగుపరచేందుకు వీలుగా 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న లక్ష్యాల వికేంద్రీకరణ, సామర్థ్యం పెంపు (పాలనాపరమైన, సాంకేతికపరమైన వ్యవస్థాగతమైన, ఆర్థికపరమైన శిక్షణ సంబంధమైన అంశాల్లో), చర్యలు.
* నిర్ణయించుకున్న లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించుకున్న విధివిధానాలు, కార్యక్రమాలు.
* ప్రతిపాదిత ప్రణాళిక అమలుకు అవసరమైన నిధుల లభ్యత, నిధుల అవసరాల అంచనాలు వివరించాలి.

వార్షిక ప్రణాళికల్లో ఆ యేడాదికి నిర్దేశించుకున్న లక్ష్యాలు, చేరదలచిన మైలు రాళ్లు, అందుకు గాను చేపట్టడానికి రూపొందించుకున్న కార్యక్రమాలు, బడ్జెట్ అంచనాలు.

4.4.3 ఒకవేళ ఏదైనా సంవత్సరంలో ఆశించిన లక్ష్యాలను సాధించడంలో విఫలమైనట్లయితే, వాటిని తరువాతి సంవత్సరంలో కొనసాగించ వచ్చు. మొదటి సంవత్సరం తరువాత సిద్ధం చేసే ప్రణాళికల్లో ఇలా గడచిపోయిన ఏడాది అసంపూర్తిగా వుండి పొడిగించవల సి వచ్చిన వాటి వివరాలు కూడా పేర్కొనవలసి ఉంటుంది.

**సాంకేతిక సహాయంపై జాతీయ ప్రణాళిక**

ఈ క్రింద తెలిపిన మార్గాలలో పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ రాష్ట్రాలకు సహాయం అందజేస్తుంది.

అంతేకాక, రాష్ట్రాలు అందజేసిన ప్రణాళికలలోని కార్యక్రమాల ను పరిశీలించి, వాటి అమలును పర్యవేక్షించడంతోపాటు, పనితీరుతో ముడిపెట్టిన నిధుల విడుదలకు వీలుగా వాటి పనితీరును అంచనా వేస్తుంది.

ప్రణాళికల తయారీ, గ్రామ సభలకు అందించవలసిన పాలనా పరమైన, సాంకేతిక పరమైన మద్దతు గురించి అవగాహన రావడానికి పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ తోడ్పడుతుంది. గ్రామ సభలకు భవన వసతి కల్పనలో పర్యావరణ అనుకూల, తక్కువ ఖర్చుతో ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఉపకరించే విధంగా నిర్మించడానికి సాధ్యమైన డిజైన్‌లను సమకూరుస్తుంది.

సామర్థ్యం పెంపు, శిక్షణ వంటి విషయాల్లో నాణ్యతా ప్రమాణాలు కాపాడేందుకు సహకరిస్తుంది. ప్రత్యేకించి ఇందుకోసమే, రాష్ట్రాల బృందాలకు శిక్షణ ఇవ్వడం, రాష్ట్రాల అనుభవాలను పరస్పరం అందించుకోవడం, ఉత్తమ విధానాలుగా గుర్తించిన వాటిని గుర్తించడం, వాటిని అన్ని రాష్ట్రాలకు వివరించడం, రాష్ట్రాలకు ఉపయోగపడే అంశాలపై సమాచారాన్ని సేకరించి అందజేయడం వంటి కార్యక్రమాలను చేపడుతుంది. (వివరాలను అనుబంధం - 6 లో చూడవచ్చును).

ప్రభుత్వ, ప్రభుత్వేతర వనరుల అభివృద్ధి సంస్థలు కొత్త ఆలోచనల ను, పద్ధతులను ఆవిష్కరించడానికి అవసరమైన ప్రోత్సాహం అందిస్తుంది.

ఉత్తమ పనితీరు చూపిన పంచాయతీలకు, గ్రామ సభలకు ప్రోత్సాహాలను అందించడంతో పాటు, వాటి పనితీరును లెక్కకట్టడానికి నిర్దిష్టమైన విధివిధానాల రూపకల్పనలో రాష్ట్రాలకు తగిన మద్దతు అందిస్తుంది. అలాగే, ఉత్తమ పనితీరును చూపిస్తున్న పంచాయతీల ను, కొన్ని ప్రత్యేక సదుపాయాల అవసరమైన పంచాయతీలను గుర్తించడంలో కూడా తోడ్పడుతుంది.

పైన వివరించిన కార్యక్రమాల నిర్వహణకు పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ జాతీయ స్థాయిలో కార్యక్రమాల నిర్వహణ విభాగాన్ని (నేషనల్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్ - ఎన్‌పిఎంయు) ను ఏర్పాటు చేసింది. ఆ విధంగా సాంకేతిక, వైజ్ఞానిక సహకారం విషయంలో జాతీయ స్థాయి వ్యవస్థను చేపట్టింది.

పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఎన్‌పిఎంయు ద్వారా తాను చేపట్టే కార్యక్రమాల గురించి ముందస్తు ప్రణాళికలను, వార్షిక ప్రణాళికలను స్వయంగా సిద్ధం చేసుకుంటుంది.

ఆ విధంగా రాష్ట్రాలకు పైన (4.5.1 పేరాలో) సూచించిన విధంగా మద్దతు అందిస్తుంది. అలా తయారు చేసే ప్రణాళికలను జాతీయ సాంకేతిక సహాయ ప్రణాళిక (నేషనల్ ప్లాన్ ఫర్ టెక్నికల్ అసిస్టెన్స్) అని వ్యవహరిస్తారు.

**అమలు - పర్యవేక్షణ**

ఈ పథకానికి సంబంధించి మొత్తం విధాన రూపకల్పన, మార్గదర్శకత్వం కేంద్రస్థాయి స్టీరింగ్ కమిటీ (సిఎస్‌టి - ఆర్‌జిపిఎస్‌ఎ) అందజేస్తుంది. ఈ కమిటీకి కేంద్ర పంచాయతీ రాజ్ మంత్రి సారథిగా ఉంటారు. పథకం అమలు పురోగతిని ఈ కమిటీ పర్యవేక్షిస్తూ ఉంటుంది. కమిటీ ఏర్పాటు విధివిధానాలను అనుబంధం-2లో చూడవచ్చు.

జాతీయ స్థాయిలో సాధికార కేంద్ర కార్యనిర్వాహక కమిటీ (సిఇసి - ఆర్‌జిపిఎస్‌ఎ) ఉంటుంది. ఈ పథకం జాతీయ స్థాయిలో అమలు జరుగుతున్న తీరు తెన్నులను పరిశీలిస్తుంది. ఇది పంచాయతీ రాజ్ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో పనిచేస్తుంది. దీని ఏర్పాటు విధివిధానాల ను అనుబంధం - 2 లో చూడవచ్చు.

సాంకేతిక సహకారానికి సంబంధించి జాతీయ స్థాయి ప్రణాళికను, వివిధ రాష్ట్రాలు అందించే ప్రణాళికలను సిఇసి ఆమోదించవలసి ఉంటుంది. ఒకసారి అనుమతి లభించగానే, నిధుల మంజూరుకు సంబంధించిన సాధారణ విధానం మేరకు వాటిని విడుదల చేయడం జరుగుతుంది.

ఈ పథకంలో భాగమైన వివిధ అంశాలకు సంబంధించి సవివరమైన మార్గదర్శకాలను ఆమోదించే అధికారం సిఇసికి ఉంటుంది.

వివిధ రంగాల్లో నిపుణులైనవారు, అధికారులు ఈ ప్రణాళికలను పరిశీలించి ఆమోదించడంలో సిఇసికి సహకరిస్తారు.

వార్షిక ప్రణాళికలను ఆమోదించడంలో గత ఏడాది నిర్ణయించుకున్న

లక్ష్యాల సాధనలో ఏ మేరకు రాష్ట్ర ప్రభుత్వం సఫలమయిందో పరిగణనలోకి తీసుకుంటారు. వాటి ఆధారంగానే 20 శాతం నిధుల కేటాయింపు జరుగుతుంది.

ప్రతి సంవత్సరంలోను రాష్ట్రాలు సాధించిన పురోగతిని అధ్యయనం చేయించడం లేదా అధికారుల బృందాన్ని నియమించడం, కాని, నిపుణులను పంపడం వంటి చర్యలను సిఇసి చేపడుతుంది.

నేషనల్ ప్లాన్ ఫర్ టెక్నికల్ అసిస్టెన్స్ కింద ఆవిష్కరణలకు సంబంధించిన ప్రాజెక్టులను కూడా సిఇసి అనుమతినిస్తుంది.

ఇదే విధంగా రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీని (ఎస్ఇసి) ఏర్పాటు చేయవలసి ఉంటుంది. ఈ కమిటీలు వివిధ స్థాయిల నుంచి అందిన ప్రణాళికలను ఖరారు చేయడం, వాటి అమలును పర్యవేక్షించడం వంటి విధులను నిర్వహిస్తారు.

రాష్ట్ర పరిధిలో స్టీరింగ్ కమిటీలను కూడా ఏర్పాటు చేసుకుని, విధాన మార్గదర్శకాలను అందించవచ్చు. ఈ రకమైన అన్ని కమిటీల్లోనూ పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ప్రతినిధులతో పాటు ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న పంచాయతీల ప్రతినిధులు ఉంటారు.

ఆర్‌జిపిఎస్ఎ తన విధుల నిర్వహణలో అన్ని ఇతర ప్రభుత్వ శాఖల సహకారం తీసుకుంటుంది. ఆయా శాఖలకు జాతీయ స్థాయిలోను, రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను ఏర్పాటు చేసిన ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్లు తోడ్పడతాయి.

## వనరుల కల్పనా సంస్థలతో సమన్వయం

స్వచ్ఛంద సంస్థలతోను, వనరుల సేవలను అందించే సంస్థలతోను సమన్వయం ఏర్పాటు చేసుకోవడాన్ని ఆర్‌జిపిఎస్ఎ ప్రోత్సహిస్తుంది.

ఇప్పుడు పంచాయతీలకు లభిస్తున్న పాలన, సాంకేతిక మద్దతు విషయంలో అనుసరిస్తున్న ఉత్తమ విధానాలను సంపుటీకరించి, అందరికీ అందచేస్తుంది. ముఖ్యంగా సిబ్బంది ఎంపిక, సామర్థ్యం పెంపు, బాధ్యత పంపిణీకి చేపట్టే సామాజిక ఆడిట్ వంటి ప్రక్రియల విషయంలో ఉత్తమ విధానాలను గుర్తించి అందరికీ సమకూరుస్తారు.

సిబ్బందికి సమగ్రమైన శిక్షణ ఇప్పించడంలోను ఉపయోగకరమైన నైపుణ్యం ఉన్న సంస్థలను గుర్తించడానికి, వివిధ ప్రక్రియలను అభివృద్ధి పరచడంలోను, పరిశోధన, అధ్యయనాలను ప్రోత్సహించడం, ఒక రాష్ట్ర అనుభవాల ఆధారంగా మరొక రాష్ట్రం లబ్ధి పొందడానికి పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అన్ని విధాలా ప్రోత్సాహం అందిస్తుంది.

## 5. నిధుల సమీకరణ

రాష్ట్ర స్థాయి ప్రణాళికలకు నిధుల కేటాయింపులో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు 75:25 నిష్పత్తిలో ఆర్‌జిపి.ఎస్.ఎ విడుదల చేస్తుంది. ఈశాన్య రాష్ట్రాలకు ఈ నిష్పత్తి 90:10 గా ఉంటుంది.

టెక్నికల్ సహాయానికి సంబంధించి ఆర్‌జిపిఎస్ఎ నిధుల్లో 5 శాతం వరకు పర్యవేక్షణ, సాంకేతిక సహాయ సంబంధిత అవసరాలకు (4.5.1.1 మరియు 4.5.1.2 పేరాలలో సూచించినట్లు) వినియోగించవచ్చు అదనంగా, ఏడాదికి రూ.10 కోట్ల వరకు ఆవిష్కరణలకు గాను (4.5.1.3 లో సూచించిన విధంగా) ఖర్చు చేయవచ్చు. ఇంకా, ఏడాదికి రూ. 50 కోట్ల వరకు ఉత్తమ పనితీరు చూపిన పంచాయతీలకు లేదా గ్రామ సభలకు ప్రోత్సాహకాలకు గాను (4.5.1.4 పేరాలో ప్రతిపాదించిన విధంగా) వ్యయపరచవచ్చు. జాతీయ స్థాయిలోని ఈ కార్యక్రమాలకు పూర్తిగా కేంద్రం నిధులను సమకూరుస్తుంది.

మిగిలిన నిధుల మొత్తాన్ని రాష్ట్రాలకు వారి ప్రణాళికలను అమలు చేయడానికి అందజేస్తారు. కేంద్రం అందించిన నిధులకు (ఈశాన్య రాష్ట్రాలకు 90 శాతం, ఇతర రాష్ట్రాలకు 75 శాతం కేంద్రం అందిస్తుంది) ఈశాన్య రాష్ట్రాలు 10 శాతం మేరకు, ఇతర రాష్ట్రాలు 25 శాతం మేరకు అనుబంధ నిధులను (మ్యాచింగ్) సమకూర్చవలసి ఉంటుంది. ఈశాన్య రాష్ట్రాలు కనీసంగా 10 శాతం వాటా భరించాల్సి ఉంటుంది.

కేంద్ర వాటాను పొందడానికి రాష్ట్రాల అర్హతను ఆ రాష్ట్రంలోని గ్రామీణ జనాభా, రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ ప్రాంతాల విస్తీర్ణం, ఆమోదించిన ప్రణాళికలు, అందజేసిన నిధులను (2014 -15 నుంచి) వినియోగించిన తీరు, 4.3.3. పేరాలో నిర్దేశించిన కొలమానాల మేరకు సాధించిన పనితీరు ఆధారంగా నిర్ధారిస్తారు.

కేంద్ర నిధుల్లో 10 శాతం మొత్తాన్ని జనాభా, 5వ షెడ్యూల్ ప్రాంత విస్తీర్ణం ఆధారంగా కేటాయిస్తారు. 2012-13, 2013-14 సంవత్సరాలకు సంబంధించినంత వరకు, ఆర్‌జిపిఎస్ఎ నిధుల స్వీకరణకు ఆయా రాష్ట్రాల జనాభా, షెడ్యూల్ 5 ప్రాంతాల విస్తీర్ణం, ఆమోదించిన ప్రణాళికలు, నిధుల వినియోగం ప్రాతిపదికలవుతాయి.

కేంద్ర వాటా 80 శాతం నిధులను 2014-15 నుంచి రాష్ట్ర జనాభా షెడ్యూల్ 5 ప్రాంతాల విస్తీరణం, జనాభా, ఆమోదించిన ప్రణాళికలు, అందించిన నిధుల వినియోగం వంటి అంశాల ఆధారంగా కేటాయిస్తారు. పేరా 4.3 లో నిర్దేశించిన కార్యాచరణ లక్ష్యాల సాధనలో పురోగతి చూపిన రాష్ట్రాలకు 20 శాతం మంజూరు చేస్తారు.

పని తీరు ఆధారంగా అందించే 20 శాతం నిధుల్లో ఎక్కువ పురోగతి సాధించిన రాష్ట్రాలకు ఎక్కువ మొత్తం లభిస్తుంది.

ఒక్కో రాష్ట్రానికి ఏ మేరకు ఎన్ని నిధులను మంజురు చేయాలనే విషయంలో ఆర్‌జిపిఎస్ఎ అనుబంధ సిఇసి ఖరారు చేస్తుంది.

ఈశాన్య రాష్ట్రాలకు ప్రత్యేకించిన నిధులను ఆ ప్రాంతంలోని రాష్ట్రాలు 5.3 నుంచి 5.6 పేరాల్లో సూచించిన విధంగా పొందడానికి అర్హమవుతాయి.

ప్రతి రాష్ట్రమే కూడా తనకు కేటాయించిన నిధుల్లో 5 శాతం వరకు 12 వ ప్రణాళికా వ్యవధిలో కార్యక్రమాల రూప కల్పనకు, వాటి నిర్వహణకు ఖర్చుచేయవచ్చు. మొదటి రెండు సంవత్సరాల కాలంలో వీటి ఖర్చు 5 శాతం నుంచి 25 శాతం వరకు వినియోగించడానికి అనుమతిస్తారు. ఎందుకంటే, తొలిదశలోనే కార్యక్రమాల అమలు వేగవంతం కావడానికి, ప్రణాళికల తయారీకి, నిర్వహణకు ఎక్కువ మొత్తాలు అవసరమవుతాయి.

ఏ రాష్ట్రమైనా, తనకు కేటాయించిన నిధుల్లో 25 శాతం మొత్తాన్ని గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణానికి, వాటి మరమ్మతులకు వ్యయం చేయవచ్చు. అయితే, అందుకోసం సేకరించే భూమి కోసం ఈ నిధులను ఉపయోగించకూడదు.

అదే విధంగా తమకు అందిన నిధుల్లో నుంచి 1 శాతం వరకు సమాచారం, విద్యాబోధన, సమాచార మార్పిడి (ఇన్‌ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ -ఐఇసి) కార్యక్రమాలకు ఉప యోగించవచ్చు.

ఆర్‌జిపిఎస్ఎ కింద లభించే నిధులతో చేపట్టే కార్యక్రమాలకు యూనిట్ వ్యయం / ఖర్చు పరిమితి గురించిన వివరాలు అనుబంధం-3 లో చూడవచ్చు. యూనిట్ ఖర్చును నిర్ధారించడం లేదా ఖర్చుకు పరిమితి విధించడం సాధ్యం కాని సందర్భాల్లో అవసరమైన అనుమతుల ను మంజూరు చేసే అధికారం సిఇసికి ఉంటుంది.

అవసరమైన సందర్భాల్లో యూనిట్ ఖర్చును 25 శాతం వరకు సవరించడానికి సిఇసికి అవకాశం ఉంది. అయితే, అంతకన్నా హెచ్చు మొత్తాన్ని పథకం మార్గదర్శకాలలో సూచించిన ప్రక్రియలను చేపట్ట వలసి ఉంటుంది.

ఆర్‌డిపిఎస్ఎ అనుమతి లభించిన వెంటనే ప్రతి రాష్ట్రం కూడా రూ.50 లక్షలు అందుకుంటుంది. దానితో 2012-13, 2013-14 సంవత్సరాలకు ముందస్తు ప్రణాళికలకు, వార్షిక ప్రణాళికలకు తుదిరూపు ఇచ్చేందుకు వినియోగించవచ్చు. ఆ ప్రయత్నాలను సజావుగా పూర్తి చేయడానికి అవసరమైన సలహాలను అందించే సలహాదారుల నియామకానికి, వర్క్‌షాప్‌లను నిర్వహించడానికి, అధ్యయనాలు చేపట్టడానికి ఉపయోగించుకోవచ్చు.

ఒక వేళ ఏ రాష్ట్రమైనా ఆర్‌జిపిఎస్ఎ అనుమతి అభించక ముందే 2012-13 సంవత్సరానికిగాను ఆ విధమైన నిధుల మద్దతును అందుకుని ఉంటే, చివరిగా మంజూరు చేసే మొత్తంలో నుంచి ఆ మేరకు కోత వేసి మిగిలిన దాన్నే చెల్లిస్తారు.

రాష్ట్రాల పథకానికి అనుమతి లభించడానికి ముందు రాష్ట్ర ప్రభుత్వాలు సిబ్బంది వేతనాల కోసం కాని, ఇతరత్రా కాని ఖర్చు చేసిన మొత్తాల భారాన్ని ఆర్‌జిపిఎస్ఎకి బదలాయించడానికి అనుమతించరు.

ఇంతకు ముందు ప్రణాళిక కాలంలో అంటే 11వ పంచవర్ష ప్రణాళికలో భాగంగా పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ అనుమతించిన పథకాలు ఏవైనా ఉంటే, వాటిని ఆర్‌జిపిఎస్ఎకి సమర్పించి 12వ ప్రణాళిక కాలంలో కొనసాగించవచ్చు.

## 6. రాష్ట్రాల ప్రణాళికల్లో చేర్చదగిన కార్యక్రమాలు

రాష్ట్రాలు తమ అవసరాలు / ప్రాధాన్యతల ఆధారంగా ఈ పథకం కింద చేపట్టదలచిన కార్యక్రమాలను ఎంచుకుని, అందుకు తగిన విధంగా ప్రణాళికలను రూపొందించుకోవచ్చు. ఈ క్రమంలో పథకంలోనే సూచించిన వివిధ కార్యక్రమాల చిట్టాను పరిశీలించవచ్చు. ప్రతి రాష్ట్రమూ అన్ని కార్యక్రమాలను తప్పనిసరిగా ఎంపిక చేసుకోవలసిన అవసరం లేదు. రాష్ట్రాల ప్రణాళికల్లో చేర్చడానికి అనువైన కార్యక్రమాల చిట్టాను దిగువ చూడవచ్చును)వివరాలు అనుబంధం-4లో ఉన్నాయి)

**పాలనాపరమైన, సాంకేతిక మద్దతు :**

మూడు అంచెల్లో ఉన్న పంచాయతీ వ్యవస్థలో ఒక్కో దశలో అవసరమైన పాలనాపరమైన, సాంకేతిక మద్దతు అవసరాలను ప్రతి రాష్ట్రమూ ముందుగా అంచనా వేసుకుని, అన్ని పంచాయతీలు వాటికి నిర్దేశించిన విధులను సమర్థవంతంగా నిర్వహించడానికి అవసరమైన సిబ్బంది, ఇతర పాలన, సాంకేతిక నైపుణ్యం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలి.

గ్రామ పంచాయతీలకు పాలన, సాంకేతిక మద్దతు గురించిన రాష్ట్ర ప్రభుత్వాల అంచనాల ప్రాతిపదికగా నిధులను అందచేస్తారు. బ్లాకు స్థాయి, జిల్లా స్థాయి పంచాయతీ సంస్థలకు రాష్ట్రాలే తగిన సిబ్బందిని సమకూర్చవలసి ఉంటుంది.

ఇప్పటికే పంచాయతీల్లో అందుబాటులో ఉన్న పాలన, సాంకేతిక మద్దతు భారాన్ని ఆర్‌జిపిఎస్ఎకు బదిలీ చేయడానికి వీలులేదు.

**గ్రామ పంచాయతీలకు భవన వసతి**

గ్రామ సభలకు భవన సదుపాయం కల్పించేందుకు రాష్ట్రాలే వివిధ వనరుల నుంచి నిధుల సమకూర్చుకోవాలి. ముఖ్యంగా, గ్రామీణ అభివృద్ధిమంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పథకాల సాయంతో ఈ కార్యక్రమాన్ని పూర్తి చేయాలి. అయితే, ఇతర పథకాల నుంచి నిధులను పొందడానికి సాధ్యం కానప్పుడు, ఆర్‌జిపిఎస్ఎ గ్రామ పంచాయతీలకు నూతన భవన నిర్మాణానికి నిధులను అందిస్తుంది. అంతేకాక, ఇప్పుడు ఉన్న భవనాలకు మరమ్మతులు చేసేందుకు, ఇలాంటి అడ్డంకులు లేకుండా అందుబాటులో ఉండేందుకు చేపట్టవలసిన నిర్మాణాలకు, టాయిలెట్ల నిర్మాణానికి (మహిళలకు విడిగా ఏర్పాటు చేసేందుకు), విద్యుత్, త్రాగునీటి సదుపాయాల కల్పనకు కూడా ఆర్‌జిపిఎస్ఎ నిధులను సమకూరుస్తుంది. ఆర్‌జిపిఎస్ఎ నిధుల్లో ఎక్కువ భాగం అనుబంధం-3లో సూచించిన విధంగా అందిస్తుంది.

విశాలమైన లేక మరింత సదుపాయంగా ఉండే భవనాలను అమర్చాలని ఆశిస్తే వాటికి రాష్ట్రాలు తమ వంతుగా ఇతర పథకాల నుంచి కూడా నిధులను జతపరచవచ్చును. తక్కువ వ్యయం, పర్యావరణ అనుకూల డిజైన్‌లను రాష్ట్రాలు ఎంచుకోవాలని ఆర్‌జిపిఎస్ఎ ఆశిస్తోంది.

**ఎన్నుకున్న ప్రజాప్రతినిధులు, సిబ్బంది సామర్థ్యం పెంపు -శిక్షణ**

పంచాయతీలకు ప్రజలు ఎన్నుకున్న ప్రతినిధులు (ఇ ఆర్), వాటిలో పనిచేసే సిబ్బంది తమ విధులు సక్రమంగా నిర్వహించడానికి తగిన విజ్ఞానం, నైపుణ్యం సమకూర్చుకోవడం లక్ష్యంగా ఈ కార్యక్రమం రూపొందింది. ఇందుకు అవసరమైన కార్యక్రమాలకు నేషనల్ కెపాసిటీ బిల్డింగ్ ఫ్రేమ్‌వర్క్ (ఎన్.సి.బి.ఎఫ్.) పరిధిలో నిధులు అందుతాయి.

సగటున, ప్రతి పంచాయతీలోను ఒక్కో ఎన్నికైన ప్రతినిధి (ఇ ఆర్) లేదా అక్కడ పనిచేసే ఉద్యోగికి ఏడాదికి అయిదు రోజుల పాటు శిక్షణ ఇస్తారు. అందుకు రకరకాల పద్ధతులను ఉపయోగిస్తారు. ముఖాముఖి శిక్షణ, ఇతర ప్రాంతాలకు పర్యటనలకు తీసుకెళ్లడం, వెంట తీసుకెళ్లడానికి అనువైన సమాచార మార్పిడి, లేదా హెల్ప్‌డెస్క్‌ల సాయంతో ఆయా అంశాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, ఇంకా మానవ వనరుల అభివృద్ధి సంస్థలు పాల్గొంటాయి.

**రాష్ట్ర, జిల్లా, బ్లాక్ స్థాయి వ్యవస్థా స్వరూపం**

పంచాయతీలకు ఎన్నికైన ప్రతినిధులు, సిబ్బందికి సామర్థ్యం పెంపు - శిక్షణ అన్న అంశం చాలా విస్తృతమైనది. మౌలిక అవగాహన

కలిగించడంతో పాటు, వారికి అక్షరాస్యత కలిగించడం, పంచాయతీల నిర్వహణ పరిధిలోని తాగునీరు, గ్రామీణాభివృద్ధి, విద్య, ఆరోగ్యం, మహిళల సమస్యలు, సామాజిక అడవులు, జీవనవృత్తులు వంటి అంశాలపై వారికి స్పష్టత కలిగించాలి.

ఈ విధంగా వివిధ అంశాలపై వారికి వివిధ అంశాల్లో శిక్షణ ఇవ్వడానికి పటిష్టమైన వ్యవస్థ అవసరం. దానికి ఇతరత్రా వనరుల అభివృద్ధి నైపుణ్యం ఉన్న సంస్థల భాగస్వామ్యం కూడా అవసరం. ఆర్‌జిపిఎస్ఎ కింద రాష్ట్ర స్థాయిలో పంచాయతీ వనరుల సంస్థలు (స్టేట్ పంచాయతీ రిసోర్స్ సెంటర్స్ -ఎస్‌పిఆర్‌సి), గ్రామీణ అభివృద్ధి సంస్థలు (స్టేట్ ఇనిస్టిట్యూట్స్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్- సెర్ప్) మరే రూపంలోనైనా ఏర్పాటు చేయాలి.

అదే విధంగా జిల్లా స్థాయి పంచాయత్ వనరుల కేంద్రాలు (డిస్ట్రిక్ట్ పంచాయతీ రిసోర్స్ సెంటర్స్ - డిపిఆర్‌సి) లను నెలకొల్పాలి. ఇప్పటికే ఉంటే, వాటిని మరింత శక్తివంతం చేయవచ్చు. లేదా కొత్త వాటిని ఏర్పాటు చేయవచ్చు. ఈ రకమైన సెంటర్‌లను బ్లాక్ స్థాయిలో కూడా ప్రోత్సహించవచ్చును.

**పంచాయతీలకు ఇ-సామర్థ్యం (ఎలక్ట్రానిక్ సామర్థ్యం)**

పంచాయితీల పాలనా సామర్థ్యంలోను, సేవలను అందించడంలోను మరింత నైపుణ్యం సంతరించుకునేందుకు ఇ-సామర్థ్యం (ఇ-ఎనేబుల్‌మెంట్) పంచాయతీల ఎంటర్‌ప్రైజెస్ స్టైట్ (పిఇఎస్) తోడ్పడుతుంది. అందుకు అనుగుణంగా రాష్ట్రాలు తమ పరిధిలోని పంచాయతీల్లో ఇ-సామర్థ్యం అందుబాటులోకి తీసుకువచ్చేందుకు అన్ని విధాలా కృషిచేయాలి.

**పంచాయతీ నిర్వహణ ప్రక్రియలు, విధివిధానాల్లో ఆర్థికంగా బలహీనంగా ఉన్న వాటికి మద్దతు**

చాలా పంచాయతీలకు, ప్రత్యేకించి షెడ్యూల్ 5 పరిధిలోని ప్రాంతాలకు కనీస మౌలిక కార్యకలాపాలకు గ్రామ సభల నిర్వహణ, ప్రణాళికల రూపకల్పన, సామాజిక ఆడిటింగ్, ప్రచార కార్యక్రమాలు, సమాఖ్యల ఏర్పాటు వంటివి కూడా తగినంత నిధులు అందుబాటులో ఉండడం లేదు. ఫలితంగా వాటి నిర్వహణ దెబ్బతింటున్నది. ఇటువంటి పంచాయతీలకు సహాయం అందిస్తుంది.

**పిఇఎస్ఎ మరియు ఈశాన్య ప్రాంతాలకు ప్రత్యేక చేయూత**

పిఇఎస్ఎ ప్రాంతాల్లోను, ఈశాన్య ప్రాంతాల్లోను గ్రామ సభలకు పటిష్టం చేసేందుకు ప్రత్యేక చర్యలను తీసుకోవచ్చును. ముఖ్యంగా పార్టు 9 వర్తించకుండా ఉన్న ప్రాంతాల్లో అక్కడ నివసించే వారు తమను తాము ఒక సంఘటిత శక్తిగా నిర్మించుకోలేరు. పైగా వారికి అందుబాటులో ఉండే విజ్ఞాన వనరులు కూడా తక్కువే. ఈ కారణంగా వారు తమ హక్కులను కూడా సాధించుకోలేరు.

**ప్రోగ్రామ్ నిర్వహణ**

రాష్ట్ర స్థాయి ప్రణాళికలను తయారు చేయడంలో కాని, ఆర్‌జిపిఎస్ఎ పథకాన్ని అమలు చేయడంలో కాని, చాలా రాష్ట్రాల్లోని పంచాయతీ రాజ్ విభాగాలకు తగిన శక్తి కాని, సామర్థ్యం కాని ఉండడం లేదు. అందువల్ల ముందుగా వాటి శక్తి సామర్థ్యాలను మెరుగుపరిచే చర్యలను చేపట్టాలి. ఇందుకోసం, రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను కూడా ప్రోగ్రామ్ నిర్వహణ యూనిట్‌లను నెలకొల్పడం అవసరం. ఇవి ప్లానింగ్‌ల అమలు, పర్యవేక్షణ విధుల బాధ్యతలను అప్పగించవచ్చు. మేనేజ్‌మెంట్ వ్యయం కోసం ప్రత్యేకంగా అనుమతించిన 5 శాతం నుంచి అవసరమైన నిధులను వినియోగించుకోవచ్చును.

**సమాచారం, విద్యాబోధన, సమాచార మార్పిడి**

**(ఇన్‌ఫర్మేషన్, ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్ -ఐఇసి)**

పంచాయతీల అవగాహనా శక్తిని మెరుగుపరిచేందుకు ఐఇసి కార్యక్రమాలను రాష్ట్రాలు విస్తృతంగా చేపట్టవలసి ఉంటుంది.

ఐఇసి కార్యక్రమాల్లో భాగంగా టివి, రేడియో ప్రోగ్రామ్‌లతో సహా సామాజిక రేడియా, న్యూస్ లెటర్, ఇతర ముద్రణ సాధనాలకు నిధుల ను వినియోగించవచ్చు.

**రాష్ట్ర ఎన్నికల సంఘాల పటిష్టీకరణ**

పంచాయతీ రాజ్ వ్యవస్థకు స్వేచ్ఛా, నిష్పక్షపాత ఎన్నికల నిర్వహణ పునాది రాయి వంటిది. ఇందుకు రాష్ట్రాల్లో ఎన్నికల సంఘాలను పరిపుష్టం చేయడం తప్పనిసరి. రాజ్యాంగంలోని 243 కె అధికరణ కింద వాటిని ఏర్పాటు చేయవలసి ఉంటుందని విడిగా చెప్పనక్కరలేదు. వాటి అధికారాలు, బాధ్యత విషయంలో 2011 లో పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సిఫార్సు చేసిన మేరకు ఉండాలి. అప్పుడే వాటికి రాజ్యాంగ పరంగా అప్పగించిన విధులను సక్రమంగా, సమర్థవంతంగా నిర్వహించగలుగుతాయి.

రాష్ట్ర ఎన్నికల సంఘాలకు అవి ప్రతిపాదనల రూపంలో సూచించిన మేరకు ఆర్థిక వనరులను అందుబాటులో ఉంచాలి. మౌలిక వసతులు, ఈ విఎంల కొనుగోలు, ఇతర ప్రక్రియల మెరుగుదల వంటి విషయాల్లో అవి నిధులను ఆశించవచ్చు.

తమ ప్రతిపాదనలను అవి నేరుగా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖకు సమర్పించవచ్చు. లేదా ఆయా రాష్ట్రాల ముందస్తు / వార్షిక ప్రణాళికల్లో భాగంగా ప్రతిపాదించవచ్చు. ఒక వేళ వాటిని ఎస్ఇసిలు నేరుగా మంత్రిత్వ శాఖకు పంపినట్లయితే వాటిని ఆర్‌జిపిఎస్ఎ కు చెందిన సిఇసి పరిశీలిస్తుంది. ఈ సందర్భంలో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలతో సిఇసి సంప్రదింపులు జరుపుతుంది.

**రాష్ట్రాల్లో ఆవిష్కరణ కృషి**

పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేసే లక్ష్యంతో నూతన కార్యక్రమాలను లేదా ప్రక్రియలను, లేదా ప్రాజెక్టులను రాష్ట్ర ప్రభుత్వాలు తమ ప్రణాళికల్లో ప్రతిపాదించవచ్చు. ఇందుకు గాను, ఏడాదికి రూ.2 కోట్లు వరకు వినియోగించుకోవచ్చు.

వాటిని ప్రభుత్వ లేదా ప్రభుత్వేతర సంస్థల సహకారంతో చేపట్టవచ్చు.

## 7. జాతీయ స్థాయి ప్రణాళిక-

## సాంకేతిక సహాయ కార్యక్రమాలు

సాంకేతిక సహాయం (టెక్నికల్ అసిస్టెన్స్) విషయంలో జాతీయ

స్థాయి ప్రణాళిక ఉద్దేశం ప్రధానంగా ఆర్‌జిపిఎస్‌ఎ పథకాన్ని అన్ని రాష్ట్రాల్లో విజయవంతంగా అమలు చేయడం, దానిని పర్యవేక్షించడం. జాతీయ స్థాయి ప్రణాళికలో భాగంగా పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాల గురించిన వివరాలు ఇవీ.

**జాతీయ స్థాయిలో సంస్థాగత మద్దతు**

ఇందుకోసం జాతీయ స్థాయి వ్యవస్థకు రూపం ఇవ్వనున్నారు. రాష్ట్ర / జిల్లాస్థాయి రిసోర్స్ సెంటర్ల (ఎస్‌పిఆర్‌సి / డిపిఆర్‌సి) సామర్థ్యం మెరుగుపరిచేందుకు అవసరమైన విద్యావిషయక, సాంకేతి సహకారాన్ని ఇది అందిస్తుంది.

**ప్రణాళిక, నిర్వహణ, పర్యవేక్షణ (ప్లానింగ్, మేనేజ్‌మెంట్, పర్యవేక్షణ)**

రాష్ట్రాలు సమర్పించిన ప్రణాళికలను కూలంకుషంగా పరిశీలించి, వాటి గురించి సమగ్రంగా అధ్యయనం చేసిన తరువాత మాత్రమే సిఇసి (కేంద్ర నిర్వాహక కమిటీ) ముందు పెడతారు.

రాష్ట్రాల్లో ఈ పథకం అమలులో అవి సాధించిన పురోగతిని ఏటా లెక్కించి వాటి పనితీరు ఆధారంగా 20 శాతం నిధులను మంజూరు చేస్తారు.

సమావేశాలను నిర్వహించడం ద్వారా, క్షేత్రస్థాయి పర్యటనల ద్వారా పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ ఈ పథకం అమలును పరిశీలిస్తూ ఉంటుంది.

**రాష్ట్రాలకు సాంకేతిక సాయం**

ఆర్‌జిపిఎస్‌ఎ అమలుకు అవసరమైన సాంకేతిక సహకారాన్ని రాష్ట్రాలకు అందిస్తుంది. ఆ సహాయం ఏయే రూపాలలో ఉంటుందో దిగువ గమనించవచ్చును.

- ☆ ప్రణాళికల రూపకల్పన, సామర్థ్యం పెంపు పద్ధతులు, మహిళల సమస్యలు, గ్రామ సభలకు సమీకరణలు, అకౌంట్స్, ఇ సామర్థ్యం వంటి అంశాలపై మార్గదర్శక పునశ్చరణ శిక్షణను ఇస్తుంది.
- ☆ అకౌంట్స్ మాన్యువల్స్, వర్క్స్ మాన్యువల్స్ తయారు చేయడం, నిర్వహించడం.
- ☆ ఒక రాష్ట్రం అనుభవాలను మరో రాష్ట్రం వారికి అధ్యయనం చేసే అవకాశాలు కల్పించడం, ఉత్తమ పద్ధతులను పరస్పరం తెలియచేసుకోవడం.
- ☆ అవసరాన్ని బట్టి ఇతరత్రా సహాయం లభిస్తుంది.

**పంచాయతీలు, గ్రామ సభల పని తీరు అంచనా, ప్రోత్సాహకాల అందజేత**

పంచాయతీలు పటిష్టంగా రూపొందే దశలో వాటి పని తీరు గురించిన సమీక్ష, ప్రజాస్వామ్య ప్రక్రియలు, అకౌంటింగ్ విధానాల సమగ్రతల అధ్యయనం వంటివి కీలక పాత్ర వహిస్తాయి. 11వ పంచవర్ష ప్రణాళిక కాలంలో పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖ కొన్ని విధానాలను ఖరారు చేసింది. వాటి సాయంతో పంచాయతీల / గ్రామ సభల పని తీరును అధ్యయనం చేసి మదింపు వేయడానికి సాధ్యమవుతుంది. అవే మదింపు వివరాల సాయంతో వాటికి ప్రోత్సాహక సత్కారాలను కూడా నిర్ణయించేందుకు వీలవుతుంది.

పని తీరు అంచనా వేసేందుకు ఉద్దేశించిన ఈ విధానాల కొనసాగిస్తూనే వాటిని ఇంకా మెరుగ్గా, విశ్వసనీయంగా ఉండేలా అభివృద్ధి చేసేందుకు కృషి జరుగుతోంది. ఉన్నత ప్రమాణాలు సాధిస్తున్న పంచాయతీలతో పాటు ఆశించిన స్థాయిలో పని తీరు చూపలేక పోతున్న పంచాయతీలను గుర్తించడానికి ఉపయుక్తమైన విధానాలను రూపొందించడంలో కూడా రాష్ట్రాలకు తోడ్పాటు లభిస్తుంది. అలా వెనకబడిపోయిన పంచాయతీలకు వాటి పనితీరును మెరుగుపరచుకునే విధంగా చేయూతనివ్వడమే కాక, ఉత్తమ ఫలితాలు సాధించిన వాటికి ప్రోత్సాహకాలను ఇవ్వడానికి ఈ విధానం ఉపయోగపడుతుంది.

ఒక్కో రాష్ట్రంలో ఎన్ని పంచాయతీలకు, గ్రామ సభలకు ప్రోత్సాహకాలు ఇవ్వాలనే అంశాన్ని, ఎంత మొత్తాన్ని అలా ప్రోత్సాహకాలుగా మంజూరు చేయాలనే అంశాలను మార్గదర్శక సూత్రాలకు లోబడి నిర్ణయిస్తారు.

పంచాయతీలకు కల్పించే ప్రోత్సాహకాల వివరాలు అనుబంధం - 5 లో చూడవచ్చును.

**ఆవిష్కరణలకు మద్దతు**

పంచాయతీల సామర్థ్యం, ప్రక్రియలలో మెరుగుదల సాధించాలంటే, వాటిలో ప్రభుత్వ, ప్రభుత్వేతర సంస్థల భాగస్వామ్యం మరింత చురుకైన పాత్ర పోషిస్తూ, ఆ విధంగా సామర్థ్యాల పెంపు, బాధ్యత నిర్వహక విధానాల్లో కొత్త రూపాలకు చోటు చూపించాలి. ఇప్పటికి కొన్ని సంస్థలు ఈ దిశగా కృషి చేస్తున్నాయి. కాని మరెన్నో సంస్థలు ముందుకు వచ్చి ఈ కృషిలో పాల్గొని తమ వంతు తొడ్పాటును అందించాలి. నూతన ఆవిష్కరణలకు తెర తీయాలి. అప్పుడు వాటిని కాలక్రమంలో మరింత మెరుగ్గా అభివృద్ధి చేయవచ్చు.

ఇటువంటి ఆవిష్కరణల కృషికి ఏటా రూ.10 కోట్లు వరకు నిధులను అందుబాటులో ఉంచుతారు. ప్రణాళిక, గ్రామ సభలను పటిష్టం చేయడం, సామర్థ్యం పెంపు ప్రయత్నాలకు కృషిచేసే సంస్థల సేవలకు వినియోగించవచ్చును. అటువంటి సంస్థలు ప్రభుత్వ రంగంలోనివి అయినా కాకున్నా నిధుల తోడ్పాటు లభిస్తుంది.

ఈ లక్ష్యంతో చేపట్టిన ప్రాజెక్టులను సిఇసి (ఆర్‌జిపిఎస్‌ఎ) అనుమతిస్తుంది.

**నేషనల్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్**

రాష్ట్రాలకు, పంచాయతీరాజ్ మంత్రిత్వ వాఖ అవసరమైన సహాయాన్ని, సహకారాన్ని అందించడానికి జాతీయ స్థాయిలో ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్‌ను (ఎన్‌పిఎంయు) ఏర్పాటు చేశారు.

ఆయా అంశాల్లో నిపుణులైన వారు అందులో ఉంటారు. అవసరాన్ని బట్టి స్వల్పకాలిక వ్యవధికి బాహ్య సంస్థల నుంచి, ఇతరుల నుంచి సేవలను వినియోగించుకుంటారు. ఎన్‌పిఎంయు చేపట్టే వివిధ కార్యక్రమాల వివరాలను అనుబంధం -6 లో చూడవచ్చు.

## 8. నిధుల విడుదల

రాష్ట్రాల ప్రణాళికలకు ఆర్‌జిపిఎస్‌ఎ మంజూరు చేసిన నిధులను ఆయా రాష్ట్రాల కాన్సలిడేటెడ్ ఫండ్‌కు బదిలీ చేస్తారు. లేదా ఈ ప్రణాళిక అమలుకు గాను ఒక వేళ ప్రత్యేకంగా రాష్ట్రాల్లో ఏవైనా సంస్థను ఏర్పాటు చేసి ఉంటే దాని ఖాతాలోకి మళ్లిస్తారు. కేంద్ర ప్రణాళిక పర్యవేక్షక వ్యవస్థ పరిధిలో (సెంట్రల్ ప్లాన్ స్కీమ్ మానిటరింగ్ సిస్టమ్-సిపిఎస్‌ఎంఎస్)

అటువంటి సంస్థలను ఏర్పాటు చేసి ఉండాలి. ఆర్‌జిపిఎస్‌ఎ పథకం అమలు కోసం రాష్ట్రాలు విడిగా బడ్జెట్ ప్రతిపాదనల్లో ప్రత్యేక ఖాతాను చూపించాలి.

ఆర్‌జిపిఎస్‌ఎ నిధులు రెండు దఫాలుగా విడుదల అవుతాయి. మొదటి దఫాలో ఆమోదించిన ప్రణాళికా వ్యయంలో 50 శాతం నిధుల ను అందిస్తారు. మిగిలిన 50 శాతం నిధులను నిర్ణయించుకున్న పనుల్లో 60 శాతం పూర్తి చేసినట్లుగా వినియోగ నిర్ధారణ ధ్రువీకరణ పత్రం (యుటిలైజేషన్ సర్టిఫికెట్) అందిన తరువాత అందజేస్తారు.

2012-13 సంవత్సరానికి అమలు వ్యవధి చాలా తక్కువగా ఉన్న కారణంగా, ఆమోదించిన వ్యయం మొత్తాన్ని ఒకే దఫాగా అందించేస్తారు. 2013-14 సంవత్సరం నుంచి మాత్రం, నిధుల విడుదలను అప్పటి వరకు వినియోగం కాకుండా ఉన్న మిగులు నిధులను పరిగణనలోకి తీసుకుని అ మేరకు సర్దుబాటు చేస్తారు.

ఈ ఖాతా కింద జమ చేసిన మొత్తాలపై వచ్చే వడ్డీ ఆదాయాన్ని మార్గదర్శక సూత్రాలకు లోబడి వినియోగించాలి.

ఒక వేళ నిధులను ఏదైనా శిక్షణా సంస్థకు గాని, పంచాయతీలకు గాని రాష్ట్ర ప్రభుత్వం బదిలీ చేయాలనుకుంటే, నిధుల అందిన 15 రోజుల వ్యవధిలోగా ఆ బదిలీ ప్రక్రియను పూర్తి చేయాలి. ఈ విషయంలో జాప్యం జరిగితే, రిజర్వు బ్యాంకు నిర్దేశించిన రేటు ప్రకారం పీనల్ వడ్డీని వసూలు చేస్తారు. ఆ వడ్డీని సదరు సంస్థకు చెల్లించాలి.

## అనుబంధం - 1

### పనితీరు ఆధారిత నిధుల కేటాయింపు పద్ధతి అమలు తీరు

పంచాయతీరాజ్ వ్యవస్థను పటిష్టం చేయడమనే ప్రక్రియ కేవలం అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతో మాత్రమే సాధ్యం కాదు. సాధారణంగా పాలనాపరమైన, సాంకేతిక సహాయం అందించడం, భవనాల నిర్మాణం, శిక్షణ ఇవ్వడం వంటి వాటికి ఆర్‌జిపిఎస్‌ఎ ఆర్థిక సాయాన్ని అందజేస్తుంది. ఇవికాక, మరికొన్ని అంశాల్లో కూడా వాటికి అధికారాలు, బాధ్యతలను అప్పగించాలి. అట్టడుగు నుంచి పై వరకు ఒక ప్రణాళికాబద్ధమైన పథకం సిద్ధంచేసుకుని, వాటి అమలులో జవాబుదారీతనం ఉండేందుకు అవకాశం ఇవ్వాలి. అలా అన్ని విధాలా ప్రోత్సాహం ఇచ్చినప్పుడే, గ్రామ సభలు లేదా పంచాయతీలు శక్తివంతమవుతాయి.

మానవ వనరులు, శిక్షణ సదుపాయాలు వంటి వాటి వల్ల గరిష్టంగా ప్రయోజనాలు చేకూరాలంటే, రాష్ట్ర ప్రభుత్వాలు కొన్ని చర్యలను చేపట్టాలి. ముఖ్యంగా, శిక్షణ స్వరూపం, అధికారాల బదిలీ, బాధ్యతలు, జవాబుదారీతనం వంటి వాటిని నిర్ధారించాలి. దిగువ తెలిపిన అంశాలపై రాష్ట్రాలు సాధించిన పురోగతి ప్రాతిపదికన నిధుల్లో 20 శాతం మొత్తాన్ని ఆర్‌జిపిఎస్‌ఎ విడుదల చేస్తుంది.

- ☆ పంచాయతీలకు పాలన, సాంకేతిక విషయాల్లో అందించే మద్దతు విషయంలో రూపొందించిన విధివిధానాలు
- ☆ పన్నులు, ఫీజులు, వగైరా ఆదాయ మార్గాలను ద్వారా పంచాయతీల రాబడి పెంచే యత్నాలు.
- ☆ పంచాయతీలకు నిధుల కేటాయింపు, వాటి విడుదల క్రమం. అంటే, సకాలంలో రాష్ట్ర ఆర్థిక సంఘాల నుంచి, కేంద్ర ఆర్థిక సంఘాల నుంచి మంజూరైన గ్రాంట్లు అందేలా చూడాలి.
- ☆ నిధులు, విధులు, ఉద్యోగుల బదిలీ సహేతుకంగా ఉండాలి.
- ☆ ప్లానింగ్ ప్రక్రియ, సమన్వయ సాధనలో జిల్లా స్థాయి ప్రణాళికా సంఘాల సహకారంతో అట్టడుగు నుంచి పై వరకు ఒక క్రమ పద్ధతిని పాటించాలి.
- ☆ స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడానికి చర్యలు చేపట్టాలి. అందుకు గాను, ఎన్నికల సంఘానికి పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి.
- ☆ పంచాయతీల్లో సామర్థ్యం పెంపు, ఆ ప్రక్రియలో అన్ని విధాలా అర్హులైన భాగస్వాముల ఎంపిక, సామర్థ్యం ప్రమాణాలు, విస్తృతి వంటి అంశాల్లో ఉపయోగపడే వ్యవస్థలను మరింతగా బలోపేతం చేయాలి.
- ☆ పంచాయితీల పనితీరును మదింపు చేసే ఒక నిర్దుష్ట పద్ధతిని రూపొందించి అమలు చేయాలి.
- ☆ మహిళా సభలను, వార్డు సభలను ప్రోత్సహించడం ద్వారా గ్రామ సభలను మరింత శక్తివంతం చేయాలి.
- ☆ జవాబుదారీతనం ప్రక్రియను వ్యవస్థీకృతం చేయాలి. అందులో భాగంగా, సామాజిక ఆడిట్, స్వచ్ఛంద సమాచార వెల్లడి వంటి వాటికి చోటు కల్పించాలి.
- ☆ బడ్జెటు, అకౌంట్స్, ఆడిట్ విధానాలను బలోపేతం చేయాలి. ఈ-ఆధారిత ప్రక్రియలను ప్రోత్సహించాలి.
- ☆ పిఇఎస్‌ఎ పరిధిలోని ప్రాంతాలను దృష్టిలో పెట్టుకుని, రాష్ట్ర చట్టాల ను, నిబంధనలను ఆచరణలో పెట్టడానికి చర్యలు చేపట్టాలి.

పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ కార్యదర్శి ఆధ్వర్యంలోని సిఇసి (ఆర్‌జిపిఎస్‌ఎ) ఆమోదించిన ముందస్తు, వార్షిక ప్రణాళికల ఆధారంగా రాష్ట్రాలకు నిధులు అందుబాటులోకి వస్తాయి. ముందస్తు ప్రణాళికలో ప్రతి రాష్ట్రం కూడా 12వ పంచవర్ష ప్రణాళికా కాలానికి పంచాయతీరాజ్ వ్యవస్థకు సంబంధించి తాము నిర్దేశించుకున్న లక్ష్యాలను వివరించాలి. పైన వివరించిన షరతులు, లక్ష్యాల సాధనలో సాధించిన పురోగతి, ఆర్‌జిపిఎస్‌ఎ నిధుల సాయంతో చేపట్టిన కార్యక్రమాల నుంచి సాధించడానికి అవకాశం ఉన్న ఫలితాలను ఈ ప్రణాళిక ద్వారానే అవగాహన చేసుకోవచ్చు. ముందస్తు ప్రణాళికలో వారికి అవసరమైన పాలన, సాంకేతిక మద్దతు, మౌలిక వసతులు, శిక్షణ వంటి వాటిని అంచనా వేయవచ్చును. ఆయా అంశాల విషయంలో సాధించడానికి గల అవకాశాలు గుర్తించవచ్చు. ఇక వార్షిక ప్రణాళికలలో ఏడాది వ్యవధిలో లక్ష్యాలను, వాటికి అవసరమైన నిధుల అంచనాలను వివరించవల సి ఉంటుంది.

ఉదాహరణకు, ఒక రాష్ట్రం తన ముందస్తు ప్రణాళికలో నిర్ణయించుకున్న వ్యవధిలోగా ''పంచాయతీలు స్థానిక అవసరాల ఆధారంగా అభివృద్ధికి చేపట్టవలసిన చర్యల ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకునేందుకు, వాటికి 20 శాతం నిధులను సమకూర్చడానికి ''ఒక ముసాయిదా తయారు చేసుకునేందుకు వీలుగా సమాయత్తం చేస్తామని లక్ష్యంగా ప్రకటించింది అనుకుందాం. ఈ లక్ష్య సాధనకు మరెన్నో చర్యలను చేపట్టవలసి ఉంటుంది. మరి దేనికి అనుసంధానం చేయకుండా పంచాయతీలకు అవసరమైన నిధులు కేటాయించడం, అట్టడుగు స్థాయిలో ప్రణాళికలను తయారుచేసే యంత్రాంగాన్ని సిద్ధం చేయడం, ఎన్నికైన ప్రజాప్రతినిధులకు అవసరమైన శిక్షణ

| ఈ వివిధ అంశాల్లో ఐదేళ్ల కాలానికి నిర్దేశించుకునే లక్ష్యాలు ఈ విధంగా ఉంటాయి | | | | |
|---|---|---|---|---|
| మొదటి ఏడాది | రెండో ఏడాది | మూడో ఏడాది | నాల్గవ ఏడాది | ఐదవ ఏడాది |
| ⋆ వికేంద్రీకరించిన ప్రణాళికకు సిద్ధం చేయాలి<br><br>⋆ శిక్షణ సామగ్రిని సిద్ధం చేయాలి ముందుగా రిసోర్స్ పర్సన్‌లను అందుకు సన్నద్ధం చేయాలి | ⋆ ప్రతినిధులు, సిబ్బంది ఒక దఫా శిక్షణ . . . ప్రాథమిక ప్లానింగ్ ప్రక్రియ. ఇతర ముఖ్యమైన అంశాలపై శిక్షణ, వాటిలో వాటర్ షెడ్లు, వ్యవసాయం, విద్య, ఆరోగ్యం వంటివి ఉండాలి<br><br>⋆ వచ్చే ఏడాది బడ్జెట్‌లో సమైక్య గ్రాంటుకు ప్రతిపాదనలు చేయాలి<br><br>⋆ జనాభా, పేదరికం స్థాయి ప్రాతిపదికగా నిధుల కేటాయింపు. విధి విధానాలు సిద్ధం చేయాలి.<br><br>⋆ తరువాత ఏడాది ప్రణాళికను రెడీ చేసి వాటికి గ్రామ సభ, డిపిసి నుంచి ఆమోదం పొందడానికి అవకాశం ఇవ్వాలి | ⋆ వాటర్‌షెడ్లు వ్యవసాయం, విద్య ఆరోగ్యం వంటి వాటిపై శిక్షణ కొనసాగింపు<br><br>⋆ రాష్ట్ర ప్రణాళిక నిధుల్లోంచి 5% నిధులను పంచాయితీలకు సమైక్య గ్రాంటుగా ఇవ్వాలి.<br><br>⋆ పంచాయితీల నుంచి వచ్చిన ప్రణాళికను పరిశీలించి, లోపాలను గుర్తించాలి. | ⋆ మార్గదర్శకాలను సవరించి, ఇప్పటివరకు గుర్తించిన లోపాలను సరిదిద్దుకోవాలి<br><br>⋆ ప్రణాళిక తయారీలో సమస్యాత్మక అంశాలపై మరింత శిక్షణ<br><br>⋆ 10% నిధులను రాష్ట్ర ప్లాన్ ఫండ్ కింద సమైక్య గ్రాంటు ఇవ్వాలి.<br><br>⋆ పంచాయితీల నుంచి వచ్చిన ప్రణాళికను పరిశీలించి, లోపాలను గుర్తించాలి. | ⋆ సమస్యాత్మక అంశాలపై శిక్షణ<br><br>⋆ సమైక్య గ్రాంటుగా 20% నిధుల మంజూరు |

ఇప్పించడం, కింది స్థాయి సిబ్బందికి తగిన విధంగా ప్రణాళికలను రూపొందించగల సామర్థ్యం పెంచడం వంటి ఎన్నో కార్యక్రమాలను చేపట్టవలసి ఉంటుంది.

ఇంతవరకు గమనించిన వివరాల ప్రకారం, వార్షిక లక్ష్యాలుగా ఎంచుకున్న కొన్నిటికి ఆర్‌జిపిఎస్‌ఎ నిధులు అవసరం కాగా, మరి కొన్నిటికి రాష్ట్ర ప్రభుత్వ విధానాల్లో మార్పులు - ప్లానింగ్ ప్రక్రియలు, నిధుల కేటాయింపు వంటివి అవసరమవుతాయి. ఇవే ఆ ఏడాదికి సంబంధించిన షరతులు అవుతాయి. ఈ అంశాల్లో సాధించే పురోగతి అంటే నిధుల మంజూరు, విధానాల్లో మార్పులు వంటి వాటిని ఏ ఏడాదికి ఆ ఏడాది సమీక్షించడం జరుగుతుంది. ప్రతి ఏడాదికీ, వార్షిక ప్రణాళికలను, వాటి బడ్జెట్‌లకు ఆమోదం లభించిన తరువాత, అంతకుముందు సంవత్సరంలో ఆయా అంశాలవారీగా సాధించిన పనితీరును బట్టి, విధానాల్లో చేపట్టిన మార్పులను బట్టి 20 శాతం నిధులను మంజూరు చేస్తారు. మెరుగైన ఫలితాలు సాధించిన రాష్ట్రాలకు ఎక్కువ నిధులు లభిస్తాయి. తక్కువ ఫలితాలు సాధిస్తే, తక్కువ నిధులు వస్తాయి.

## అనుబంధం - 2

### కేంద్ర కమిటీల ఏర్పాటు

**1. ఆర్‌జిపిఎస్‌ఎ అమలు పర్యవేక్షణకు కేంద్ర స్టీరింగ్ కమిటీ**

1. పంచాయతీరాజ్ శాఖ మంత్రి — ఛైర్‌పర్సన్
2. గ్రామీణ అభివృద్ధి, త్రాగు నీరు, పరిశుభ్రత, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం, సంక్షేమం, గిరిజన సంక్షేమం తదితర శాఖల మంత్రులు, సహాయ మంత్రులు, ఈశాన్య రాష్ట్రాల మంత్రులు, సహాయ మంత్రులు — సభ్యులు
3. ప్రణాళికా సంఘం డిప్యూటీ ఛైర్మన్ లేదా ఆయన ప్రతినిధి డాక్టర్ మిహిర్ షా, ప్రణాళికా సంఘం సభ్యుడు — సభ్యుడు

## అనుబంధం - 3

## ఆర్‌జిపిఎస్ఎ కింద వ్యయ సంబంధ నిబంధనలు

| క్రమ సంఖ్య | కార్యక్రమం | వ్యయపరిమితి నిబంధనలు |
|---|---|---|
| 1. | గ్రామ పంచాయతీకి సాంకేతిక పాలనాపరమైన సహాయం | 5000 జనాభా ఉన్న ఒక్కో దానికి పాలన, అకౌంటింగ్, డేటా ఎంట్రీ మద్దతునకు నెలకు గరిష్ఠంగా రూ. 25,000, సాంకేతిక సహకారానికి బ్లాక్ స్థాయిలో నెలకు రూ. 30,000 |
| 2. | గ్రామ పంచాయతీలకు భవన నిర్మాణం, మరమ్మతులకు | |
| ఎ. | నూతన భవన నిర్మాణానికి | 5,000 కన్నా తక్కువ జనాభా ఉంటే రూ. 12 లక్షలు.<br>5,000 కన్నా ఎక్కువ జనాభా ఉంటే రూ. 15 లక్షలు. |
| బి. | మరమ్మతుల అడ్డంకులు లేని ప్రవేశానికి వీలుగా చేపట్టే నిర్మాణాలు, టాయ్‌లెట్ల ఏర్పాటు తాగునీటి సదుపాయ కల్పన, విద్యుత్ సరఫరాలు (ఇప్పుడు ఉన్న భవనాలకే) | ఒక్కో భవనానికి రూ. 3 లక్షల వరకు |
| 3. | సామర్థ్యం పెంపు, శిక్షణ | |

### శిక్షణా కార్యక్రమాలు

**ఎ. ఆర్‌జిపిఎఎస్ఎ క్రింద శిక్షణకు హాజరైన ఒక్కో ప్రజా ప్రతినిధికి, ఒక్కో ఉద్యోగికి ఒక్కో రోజుకు అనుమతించే వ్యయం**

| క్రమ సంఖ్య | కేటగిరీ | ఒక్కొక్కరికి రోజుకు వ్యయం (రూపాయల్లో) |
|---|---|---|
| 1. | జిల్లా స్థాయి పంచాయతీ ప్రజా ప్రతినిధి / ఉద్యోగికి | 1850.00 |
| 2. | బ్లాక్ స్థాయి పంచాయతీ ప్రతినిధి / ఉద్యోగి | 1470.000 |
| 3. | గ్రామ స్థాయి పంచాయతీ ప్రతినిధి / ఉద్యోగి | 780.00 |
| 4. | గ్రామ స్థాయి శిక్షణ (గ్రామ సభలో శిక్షణ, క్షేత్రస్థాయి మద్దతుకు) | 447.00 |

*గమనిక : ఆయా స్థాయిల్లో శిక్షణకు ఒక్కో రోజుకు ఒక్కొక్కరికి వేర్వేరు సరుకుల వినియోగానికి అయ్యే ఖర్చు వేర్వేరుగా ఉంటుంది. వాటిని అన్నిటినీ దృష్టిలో పెట్టుకుని ఈ అంకెలు ఖరారు చేయడమైంది. అయితే, రాష్ట్రాలు శిక్షణకు ఉపయోగించే వివిధ సరకుల* పై తమ అవసరాల ప్రాతిపదికన నిధులను ఖర్చు చేయవచ్చును. కాని, మొత్తం వ్యయ పరిమితి మాత్రం పైన పేర్కొన్న పరిమితికి లోబడి ఉండాలి.

| క్రమ సంఖ్య | కార్యక్రమం | ఒక్కొక్కరికి రోజుకు వ్యయం (రూపాయల్లో) |
|---|---|---|
| బి. | కంప్యూటర్ శిక్షణ రోజుకు ఒకరికి | 1500 |
| సి. | శిక్షణ సమీక్షలకు | ఏడాది రూ. 5 లక్షల వరకు (ఒక రాష్ట్రానికి) |
| డి. | శిక్షణ సామగ్రి సిద్ధం చేసేందుకు | ఏడాదికి రూ. 5 లక్షల వరకు (ఒక రాష్ట్రానికి) |
| ఇ. | శిక్షణ మెటీరియల్ అభివృద్ధికి (ఫిల్మ్, ఎలక్ట్రానిక్ మెటీరియల్ సహా) | ఏడాదికి రూ. 10 లక్షల వరకు (ఒక రాష్ట్రానికి) |
| ఎఫ్. | రాష్ట్ర పరిధిలో క్షేత్ర పర్యటనలకు | రోజుకు ఒక్కొక్కరికి రూ. 2000 |
| జి. | ఇతర రాష్ట్రాల్లో క్షేత్ర పర్యటనకు | ఆయా రాష్ట్రాలు ప్రతిపాదించిన విధంగా . . . |
| హెచ్. | శిక్షణ ప్రయోజనాల మదింపునకు | ఏడాదికి రూ. 5 లక్షల వరకు (ఒక రాష్ట్రానికి) |
| **4.** | **వ్యవస్థల రూపకల్పన** | |
| ఎ. | అదనపు భవన నిర్మాణం, పరికరాల సేకరణ | ప్రణాళిక కాలంలో ఒక్కో రాష్ట్రానికి రూ. కోటి చొప్పున ఏడాదికి ఒక్కో ఎస్‌పిఆర్‌సికి రూ. 40 లక్షలు చొప్పున |
| బి. | అదనపు శిక్షణ ఏర్పాట్లు, ఎస్‌పిఆర్‌సి నిర్వహణ | |
| సి. | నూతన జిల్లా పంచాయతీ రిసోర్స్ సెంటర్ భవన నిర్మాణం కనీస వసతులు కల్పన | ప్లాన్ వ్యవధిలో రూ. 2 కోట్లు రాష్ట్ర ప్రతిపాదన మేరకు ప్లాన్ కాలంలో రూ. 50 లక్షల లోపు ఒక్కో డిపిఆర్‌సికి రూ. 50 లక్షలు లోపు |
| ఇ. | అదనపు బోధనా వసతి, డిపిఆర్‌సి నిర్వహణ వ్యయం | ఒక్కో డిపిఆర్‌సికి రూ. 10 లక్షలు ఏడాదికి |
| 5. | దూరవిద్య (శాట్‌కామ్ లేదా ఐపి ఆధార టెక్నాలజీ ద్వారా) | రాష్ట్ర స్థాయిలో స్టూడియో ఏర్పాటుకు రూ. 5 కోట్లు, సిట్ ఖర్చు ప్రభుత్వ ప్రతినాదనల మేరకు రూ. 10 లక్షలు ఒక సెంటర్‌కు |
| 6. | ఇంటర్‌మీడియట్ /బ్లాక్ స్థాయి రిసోర్స్ సెంటర్ | |
| 7. | ఇ-సామర్థ్యం పెంపు<br>ఎ. కంప్యూటర్, యూపిఎస్, ప్రింట్<br>బి. అదనపు సిబ్బంది | <br>రూ. 40,000<br>విడిగా రాష్ట్రం సూచించాలి |
| 8. | రిసోర్స్‌లు తక్కువగా ఉన్న పంచాయతీలకు వివిధ ప్రక్రియల ఏర్పాటుకు | ఏడాదికి ఒక్కో దానికి రూ. 50,0000 |

4. ఆర్థిక వ్యవహారాలు (వ్యయం) సహాయ మంత్రి సభ్యుడు

5. ఉత్తమ ఫలితాలు సాధించిన వివిధ రాష్ట్రాల్లో పంచాయతీరాజ్ శాఖ మంత్రులు సభ్యులు

(అధికార వికేంద్రీకరణ చర్యల సూచిక / పంచాయతీ పటిష్టత సూచిక ఆధారంగా ఛైర్‌పర్సన్ నిర్ణయిస్తారు.)

6. పంచాయతీ రాజ్ శాఖ సెక్రెటరీ సభ్యుడు

7. పంచాయతీరాజ్ వ్యవహారాల్లో కృషిచేస్తున్న ఇద్దరు ప్రముఖులు(ఛైర్మన్ నామినేట్ చేస్తారు) సభ్యులు

8. ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న రాష్ట్రాల నుంచి ఎన్నుకున్న ఐదుగురు ప్రతినిధులు (ఛైర్మన్ నామినేట్ చేస్తారు) సభ్యులు

9. ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న రాష్ట్రాల నుంచి ఎన్నుకున్న ఐదుగురు మహిళా ప్రతినిధులు (ఛైర్మన్ నామినేట్ చేస్తారు) సభ్యులు

10. పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ సెక్రెటరీ మరియు ఆర్థిక సలహాదారుడు సభ్యుడు

11. పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ సెక్రెటరీ సభ్యుడు/ సెక్రెటరీ

12. పంచాయతీరాజ్ శాఖలో ఆర్‌జిపిఎస్ఎ వ్యవహారాల జాయింట్ సెక్రెటరీ సమన్వయకర్త (రిపోర్టియర్)

ప్రత్యేక ఆహ్వానితులుగా అవసరాన్ని బట్టి ఎవరినైనా సమావేశాలకు ఛైర్మన్ ఆహ్వానించవచ్చును.

**2. ఆర్‌జిపిఎస్ఎ కేంద్ర కార్యనిర్వాహక కమిటీ**

1. పంచాయతీరాజ్ శాఖ సెక్రెటరీ ఛైర్మన్

2. ప్రణాళికా సంఘం ప్రతినిధి సభ్యుడు

3. ఆర్థిక శాఖ వ్యయ విభాగం సెక్రెటరీ సభ్యుడు

4. గ్రామీణ అభివృద్ధి, త్రాగు నీరు, పారిశుభ్రత, విద్యా, ఆరోగ్యం, వ్యవసాయం, సామాజిక న్యాయం, సంక్షేమం, గిరిజన సంక్షేమం,ఈశాన్య రాష్ట్రాల సెక్రెటరీలు సభ్యులు

5. పంచాయతీరాజ్ శాఖ అడిషనల్ సెక్రెటరీలు, ఆర్థిక సలహాదారులు, జాయింట్ సెక్రెటరీలు సభ్యులు

6. హైదరాబాద్‌లోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ జనరల్ సభ్యుడు

7. ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న రాష్ట్రాల సెక్రెటరీలు పంచాయతారాజ్ శాఖ వ్యవహారాలు (పంచాయతీరాజ్ మంత్రి నామినేట్ చేస్తారు) సభ్యులు

8. మూడు ప్రభుత్వేతర సంస్థల నుంచి ప్రతినిధులు సభ్యులు (పంచాయతీరాజ్ మంత్రి నామినేట్ చేస్తారు)

9. ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న పంచాయతీల నుంచి ఎనుకున్న ఐదుగురు ప్రతినిధులు సభ్యులు (పంచాయతీరాజ్ మంత్రి నామినేట్ చేస్తారు)

10. ఉత్తమ పనితీరు ప్రదర్శిస్తున్న పంచాయతీల నుంచి ఎనుకున్న ఐదుగురు మహిళా ప్రతినిధులు సభ్యులు (పంచాయతీరాజ్ మంత్రి నామినేట్ చేస్తారు)

11. ఆర్‌జిపిఎస్ఎ వ్యవహారాలు చూస్తున్న జాయింట్ సెక్రెటరీ సభ్యుడు / సెక్రెటరీ
ప్రత్యేక ఆహ్వానితులుగా అవసరాన్ని బట్టి ఎవరినైనా సమావేశాలకు ఛైర్మన్ ఆహ్వానించవచ్చును.

## అనుబంధం - 4

### రాష్ట్రాల ప్రణాళికల్లో చేర్చదగిన కార్యక్రమాలు

ఈ పథకం కింద రాష్ట్రాలు తమ అవసరాలు / ప్రాధాన్యతల ప్రాతిపదికన తెలిపిన కార్యక్రమాల నిర్వహణకు ఆర్థిక సాయం ఆశించవచ్చు. అన్ని కార్యక్రమాలను ప్రతి రాష్ట్రం తప్పనిసరిగా చేపట్టనక్కలేదు. ఆర్‌జిపిఎస్ఎ కింద చేపట్ట దగిన కార్యక్రమాలు.....

### 1. పాలనా పరమైన, సాంకేతిక పరమైన మద్దతు

ఎ. ప్రతి రాష్ట్రంలోను తమ పంచాయతీలకు అవసరమైన పాలన, సాంకేతిక మద్దతు సమకూర్చి అవి తమ విధులు సక్రమంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేయాలి.

బి. మూడు అంచెల్లో ఒక్కో దశలో అవసరమైన మద్దతు స్వరూపాన్ని రాష్ట్రాలు ముందుగానే అంచనా వేయగలగాలి. తగిన విధాన నమూనా సిద్ధం చేసుకోవాలి.

సి. ప్రజాస్వామ్యంలో స్థానికంగా ప్రధానమైన పాలనా విభాగం గ్రామ పంచాయతీ. పౌరులకు నిత్యావసరాలైన పరిశుభ్రత, వ్యర్థ పదార్థాల తొలగింపు, త్రాగు నీరు అందించడం, వీధి దీపాల అమరిక వంటి ప్రాథమిక సేవలు ఈ పంచాయతీల ద్వారానే సమకూర్చవలసి ఉంటుంది. సామాజిక ఆర్థిక అభివృద్ధి సాధించాలి. కావున, వాటికి అవసరమైన పూర్తి పాలన, సాంకేతిక మద్దతును అందజేయాలి. అప్పుడే అవి తమ విధులను సక్రమంగా నిర్వహించ గలుగుతాయి. అయితే ప్రస్తుతానికి ఈ సదుపాయాలు పంచాయతీల్లో సంతృప్తికరంగా లేవు. బ్లాక్, జిల్లా స్థాయిల్లో అవసరమైన నిర్వహక సిబ్బందిని సమకూర్చవలసిన బాధ్యత ప్రధానంగా రాష్ట్రాలదే.

డి. ఇందుకు సంబంధించిన యంత్రాంగానికి అయ్యే ఖర్చును ఆర్‌జిపిఎస్ఎకు బదిలీ చేయడానికి వీలు లేదు.

### 2. గ్రామ పంచాయతీలకు భవన వసతి

ఎ. ప్రతీ గ్రామ పంచాయతీకి సొంత భవనంఉండాలన్నదే ఆర్‌జిపిఎస్ఎ ప్రధాన లక్ష్యం. అప్పుడే సమావేశాల నిర్వహణ, రోజువారీ కార్యకలాపాలను సక్రమంగా అవి నిర్వహించగలుగుతాయి.

బి. గ్రామ పంచాయతీలకు భవన సదుపాయం అందించవలసిన బాధ్యత ప్రధానంగా రాష్ట్రాలదే. అందుకు గ్రామీణ అభివృద్ధి శాఖ పథకాలను ఆసరాగా తీసుకోవాలి. ఇతర పథకాల ద్వారా సాధ్యం కాని పక్షంలో ఆర్‌జిపిఎస్ఎ సమకూరుస్తుంది.

సి. ఇవి కాక, పంచాయతీల్లో దిగువ తెలిపిన సివిల్ నిర్మాణాలకు సహాయం లభిస్తుంది.

☆ నూతన భవన నిర్మాణం

☆ ప్రస్తుత భవనాలకు మరమ్మతులు

☆ అడ్డంకి లేని ప్రవేశ సౌకర్యానికి చేసే మార్పులు

☆ టాయిలెట్ల నిర్మాణం (మహిళలకు విడిగా)

☆ విద్యుత్, త్రాగునీటి సదుపాయం

డి. ఆర్‌జిపిఎస్ఎ కింద లభించే సాయంలో ఎక్కువ భాగం అనుబంధం -3 నిబంధనలకు లోబడి ఉంటుంది. కానీ, వాటికి రాష్ట్రాలు తమ వంతుగా మెరుగైన వసతుల కల్పనకు ఇతర పథకాల నుంచి నిధుల ను మళ్లించవచ్చు.

ఇ. పర్యావరణ అనుకూల డిజైన్‌లను రాష్ట్రాలు ఎంపిక చేసుకోవాలని ఆర్‌జిపిఎస్ఎ ఆశిస్తోంది. ప్రకృతి వైపరీత్యాల నియంత్రణ నిబంధనలను పాటించాలి.

ఎఫ్. భూమి వసతి సమకూర్చడానికి ఈ పథకం నుంచి ఎలాంటి సహాయం అందదు.

### 3. సామర్థ్యం పెంపు, శిక్షణ సదుపాయాలు

ఎ. ఎన్నికైన ప్రతినిధులకు, సిబ్బందికి తమ విధుల నిర్వహణ విషయంలో తగిన పరిజ్ఞానం, నైపుణ్యం ఉండాలని పథకం ధ్యేయంగా పెట్టుకుంది.

బి. ఇందుకుగాను చేపట్టే కార్యక్రమాలకు నేషనల్ కెపాసిటీ బిల్డింగ్ ఫ్రేమ్‌వర్క్ పరిధిలో చేయూత లభిస్తుంది. ఆర్థికంగా సహాయం లభించే కార్యకలాపాల్లో కొన్ని.....

☆ శిక్షణ అవసరాల మదింపు

☆ శిక్షణ మాడ్యూల్స్ రూపకల్పన

☆ శిక్షణ సామగ్రి సమకూర్చడం, ఇందులో భాగంగా లిఖిత పూర్వక సమాచారం, శిక్షణకు సంబంధించిన ఫిల్మ్‌ల తయారీ, సిడిలు, ఇతర ఉపకరణలను సిద్ధం చేసుకోవాలి.

☆ మాస్టర్ ట్రైనర్లకు శిక్షణ

☆ ముఖాముఖీ శిక్షణా తరగతుల నిర్వహణ

☆ శాటిలైట్ ఆధారిత శిక్షణ

☆ పర్యటనలు

☆ నిపుణుల సూచనలు, వర్క్‌షాప్‌ల నిర్వహణ

☆ సంప్రదాయక విధానాల్లో బోధన

☆ పంచాయతీలకు నిరంతర మద్దతు

☆ న్యూస్ లెటర్స్

☆ సర్టిఫికెట్ కోర్సులు

సి. సగటున ఒక్కో ప్రతినిధి / ఉద్యోగికి ఏడాదిలో అయిదు రోజుల శిక్షణ ఇవ్వాలి. అయితే శిక్షణ మాడ్యూల్ ఆధారంగా ఈ వ్యవధిని మార్చుకోవచ్చును. ఎన్నికలకు ముందు ప్రతినిధులకు శిక్షణ అవసరం ఉండదు.

డి. ఎస్‌సి, ఎస్టీ, మహిళా ప్రతినిధులకు, కొత్తగా ఎన్నికైన వారికీ శిక్షణ విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారు. వారికి అదనంగా కొన్ని రోజుల శిక్షణను అందించవచ్చు.

ఇ. ప్రభుత్వ, స్వచ్ఛంద సంస్థలకు చెందిన రిసోర్స్ పర్సన్‌ల ద్వారా శిక్షణకు ఏర్పాట్లు చేయవచ్చు.

### 4. మూడు అంచెల్లోను సంస్థాగత శిక్షణ

ఎ. ప్రతినిధులు, సిబ్బందికి శిక్షణ ఇవ్వడం అన్నది చాలా సంక్లిష్టమైన వ్యవహారం. ముఖ్యంగా అక్షరాస్యత వంటి ప్రాథమిక బోధనతో పాటు, పంచాయతీల అధీనంలో ఉండే వివిధ అంశాలపై - త్రాగు నీరు, గ్రామీణ అభివృద్ధి, విద్యా, ఆరోగ్యం, మహిళల సమస్యలు, సామాజిక అడవులు, జీవన వృత్తులు మొదలైనవి-వారికి అవగాహన కలిగించ వలసి ఉంటుంది. ఇన్ని అంశాలపై అవగాహన కలిగించడానికి పటిష్టమైన సదుపాయాల కల్పన ప్రధానంగా రాష్ట్రాలే చేపట్టాలి. స్వచ్ఛంద సంస్థలు, నిపుణుల సహకారం తీసుకోవాలి.

బి. ఎస్‌పిఆర్‌సి (రాష్ట్ర పంచాయతీ రిసోర్స్ సెంటర్)

☆ రాష్ట్ర స్థాయి గ్రామీణ అభివృద్ధి ఇనిస్టిట్యూట్‌లలో కాని, మరేదైనా సంస్థలో భాగంగా ఈ సెంటర్‌లను ఏర్పాటు చేయాలి. అవి పూర్తిగా పంచాయతీరాజ్ వ్యవస్థ మెరుగు కోసమే కృషి చేయాలి. పిఇఎస్ఎ రాష్ట్రాల్లో ఇందుకు ఆర్థిక సహాయం లభిస్తుంది.

☆ శాటిలైట్‌ల ద్వారా కాని, ఇతరత్రా కాని దూరవిద్య సదుపాయాలు ఏర్పాటుచేయాలి. అవసరమైతే అదనపు నిధులు సమకూర్చాలి.

☆ ఎస్‌పిఆర్‌సిలు శిక్షణ ప్రణాళికలను, రిసోర్స్ పర్సన్‌లను, శిక్షణ సామగ్రిని సమకూర్చడమే కాక, రీసెర్చి కార్యకలాపాలు చేపట్టాలి.

☆ ఎస్ఆర్‌పిసిలు ఈ మొత్తం శిక్షణ కార్యక్రమానికి స్ఫూర్తినిచ్చేదిగా ఉండాలి.

### సి. జిల్లా పంచాయత్ రిసోర్స్ పర్సన్‌లు (డిపిఆర్‌సిలు)

☆ సగటున ఒక్కో జిల్లాలో ఎన్నికైన ప్రతినిధుల సంఖ్య దాదాపు 4 వేల నుంచి 5 వేల వరకు ఉంటుంది. వీరందరికీ రాష్ట్ర స్థాయిలో ఒకే చోట శిక్షణ ఇవ్వడం సాధ్యం కాదు. అందువల్ల జిల్లా స్థాయి ఏర్పాట్లు చేయడం చాలా ముఖ్యం.

☆ ఇప్పుడు ఉన్న సంస్థల్లో భాగంగా కాని, కొత్తగా ఏర్పాటు చేయడం ద్వారా కాని జిల్లాలో ఇటువంటి సెంటర్‌లను నెలకొల్పాలి. వీటిలో నిరంతర శిక్షణ, ఇతర మద్దతు కార్యక్రమాలు నిర్వహించాలి. ఈ క్రమంలో ప్రభుత్వ, ప్రభుత్వేతర రిసోర్స్ సంస్థల సహకారం తీసుకోవాలి.

☆ ఎక్కడైనా, ఎక్స్‌టెన్షన్ ట్రైనింగ్ సెంటర్‌లు కాని, పంచాయతీ

రిసోర్స్ శిక్షణ సంస్థలు కాని ఉన్నప్పటికే ఏర్పడి ఉంటే, వాటిని పంచాయతీరాజ్ రీసెర్చ్ సెంటర్లుగా అభివృద్ధి చేయాలి.

☆ జిల్లా స్థాయి సెంటర్లు లేని ప్రాంతాల్లో కొత్తగా డిపిఆర్‌సిలను ఏర్పాటు చేయాలి.

☆ ఫాకల్టీ నిర్వహణ, మౌలిక వసతుల కల్పన, శాటిలైట్ ద్వారా దూరవిద్యా సదుపాయాలకు, ఇతర రికరింగ్ ఖర్చులకు ఆర్‌జిపిఎస్‌ఎ నిధులను అందిస్తుంది.

### డి. బ్లాక్‌స్థాయి రిసెర్చ్ సెంటర్లు

☆ వికేంద్రీకరించి, ఖర్చు భారాన్ని తగ్గించే పద్ధతిలో దూరవిద్యా విధానం ద్వారా ఫలితాలను సాధించవచ్చు.

☆ చాలా శాటిలైట్ ద్వారా శిక్షణకు బ్లాక్ స్థాయి సెంటర్ల నిర్మాణానికి ఆర్‌జిపిఎస్‌ఎ నిధులు సమకూరుస్తుంది.

☆ సాధ్యమైనంతవరకు అలాంటి సెంటర్లను బ్లాక్ స్థాయి పంచాయతీలకు అనుసంధానం చేయడం మంచిది.

## 5. ఇ-సామర్థ్యం

ఎ. పంచాయత్ ఎంటర్‌ప్రైజెస్ స్యూట్ (పిఇఎస్) లు ఈ విషయంలో మూల స్థంభాలుగా వ్యవహరిస్తాయి. పంచాయతీల పని సామర్థ్యం పెంపు, పాలన, సేవల నాణ్యతను మెరుగుపరచడంలో ఇవి కీలక పాత్ర వహిస్తాయి.

బి. అవసరమైన హార్డ్‌వేర్‌ను సాధ్యమైనంతవరకు ఇతర పథకాల ఆధారంగా సమకూర్చుకోవాలి. అది సాధ్యం కాని సమయాల్లో ఒక కంప్యూటర్, యుపిఎస్, ప్రింటర్‌లను అందచేస్తుంది.

సి. సాఫ్ట్‌వేర్ అప్లికేషన్‌ల రూపకల్పన, నిర్వహణ, సర్వర్ ఖర్చులు, డేటా సెంటర్ నిర్వహణ వ్యయం, స్టోరేజి, కనెక్టివిటీ, సెక్యూరిటీ ఆడిట్, డిజిటల్ సంతకాలకు నిధులు లభిస్తాయి.

డి. పంచాయతీల్లో కంప్యూటర్ నిపుణుల కొరత ఉన్న రాష్ట్రాలు సర్వీస్ ప్రొవైడర్‌లను ఏర్పాటు చేయవచ్చు.

ఇ. సొంతంగా సాఫ్ట్‌వేర్‌ను సిద్ధం చేసుకున్న రాష్ట్రాలు తమ విధానం ఉత్తమమైనదిగా భావిస్తే, పిఇఎస్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి సూచించినట్లైతే, ఇంటర్‌ఫేస్ సాఫ్ట్‌వేర్‌ను తయారు చేయడానికి సహాయం అందుతుంది. అదే విధంగా, కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఇతర పథకాలు ఉపాధి హామీ వంటి వాటి ద్వారా కూడా ఇంటర్‌ఫేస్ వ్యవస్థను పంచాయతీల ఆస్తుల్లో భాగంగా చేర్చడానికి తోడ్పాటు లభిస్తుంది.

## 6. పంచాయతీలకు ఆర్థిక పరిపుష్టి

ఎ. చాలా పంచాయతీలు, ముఖ్యంగా షెడ్యూల్ 5లోని ప్రాంతాల్లో కనీస వసతులు కొరతగా ఉన్నాయి. గ్రామ సభల సమావేశాలు సాధ్యం కావడం లేదు. ప్లానింగ్, సామాజిక ఆడిట్, ప్రచార వ్యవస్థ, ఫెడరేషన్‌ల ఏర్పాటు వంటివి అందుబాటులో లేవు. అటువంటి పంచాయతీలు తమ విధులను సక్రమంగా నిర్వహించడానికి అన్ని విధాలా మద్దతు అవసరం.

బి. తగినతంగా ఆదాయం లేని పంచాయతీలకు వారి కార్యనిర్వహణకు అవసరమైన మేరకు అంటే ప్రణాళిక తయారీ, గ్రామ/వార్డు/మహిళ సభల సమావేశాలు, పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ సూచనల మేరకు ప్రత్యేక సమావేశాలు. ప్రతినిధుల ఫెడరేషన్ ఏర్పాటు, అకౌంట్స్ నిర్వహణ, న్యాయపంచాయతీల నిర్వహణలకు నిధులు లభిస్తాయి.

సి. పంచాయతీలకు తగిన రాబడి మార్గాలను రాష్ట్రాలు అందజేయాలి. పంచాయతీల ఆదాయాన్ని లెక్కగట్టే పద్ధతులను సిద్ధం చేసుకోవాలి. అదనపు సాయం అవసరమైన వాటిని గుర్తించాలి.

డి. పంచాయతీల ఆదాయాన్ని మెరుగుపరచడానికి ఉపయోగపడేటట్లైతే, రాష్ట్రాల ఆర్థిక సంఘాలకు పరిమితంగా సహాయం అందించే విషయం పరిశీలిస్తారు. ఈ సంఘాల నిధులు పంచాయతీల సమైక్య గ్రాంట్‌కు లేదా సంబంధిత సంస్థలకు చేరాలి.

## 7. పిఇఎస్ఎ ప్రాంతాల్లో గ్రామ సభలకు ప్రత్యేక సాయం

ఎ. పిఇఎస్ఎ అమలుకు గ్రామ సభలు తమ విధులను, కర్తవ్యాలను సక్రమంగా అవగాహన చేసుకున్నప్పుడే సాధ్యమవుతుంది. గ్రామ సభలు తమను తాము బలోపేతం చేసుకునే విషయంలో అవగాహన పెంపొందించుకోవాలి. అందుకు అవసరమైన సహాయం అందించాలి.

బి. షెడ్యూల్డ్ 5 ప్రాంతాల్లో గ్రామ సభలను పటిష్టం చేసేందుకు దిగువ కార్యక్రమాలకు నిధుల సాయం లభిస్తుంది.

### 1. అదనపు సిబ్బందినిచ్చే అవకాశం

☆ ప్రతి గ్రామ సభకు ఒక మొబిలైజర్

☆ పిఇఎస్ఎ / గ్రామ సభ ఫెసిలిటేటర్ (బ్లాక్ స్థాయిలో)

☆ పిఇఎస్ఎ / గ్రామ సభ కో ఆర్డినేటర్ (జిల్లా స్థాయిలో)

☆ గ్రామ సభ సభ్యులకు పునశ్చరణ తరగతులు

☆ మద్దతు ఇచ్చే స్వచ్ఛంద సంస్థలకు చేయూత

సి. ఈ రకమైన మద్దతును, రాజ్యాంగంలోని పార్టు 9 వర్తించని ఈశాన్య ప్రాంత రాష్ట్రాలకు ఇస్తారు. కాకపోతే, గ్రామస్థాయి వ్యవస్థల్లో ఎన్నికైన ప్రతినిధులే ఉండాలి. వారిలో మూడో వంతు మహిళలకు ప్రాతినిధ్యం ఉండాలి. అవి గ్రామ సభలకు జవాబుదారీగా ఉండాలి.

## 8. ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్

ఎ. ప్రస్తుతం వివిధ రాష్ట్రాల్లో ఉన్న పంచాయతీరాజ్ విభాగాల సామర్థ్యాన్ని మరింత శక్తివంతం చేయవలసి ఉంది. ముఖ్యంగా రాష్ట్ర స్థాయి ప్లాన్‌ల తయారీ, ఆర్‌జిపిఎస్‌ఎ అమలు విషయంలో వాటి పనితీరును మెరుగుపరచవలసి ఉంది. ఇందుకోసం రాష్ట్ర స్థాయిలోను, జిల్లా స్థాయిలోను ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ యూనిట్లను ఏర్పాటు చేయాలి. అందుకుగాను తమకు అందుబాటులో ఉన్న 5 శాతం నిధులను వినియోగించుకోవచ్చు.

బి. రాష్ట్ర / జిల్లా స్థాయి యూనిట్ల విధులు ప్రధానంగా రాష్ట్ర పంచాయతీ విభాగానికి సహకరించడమే. ఆ విధులు.....

1. ముందస్తు / వార్షిక ప్రణాళికల తయారీ

2. ఆర్‌జిపిఎస్‌ఎ మార్గదర్శకాల మేరకు వాటిని అమలు చేయడం

3. సామాజిక సమీకరణలకు, అకౌంటింగా, ఇ-ఆధార్ విధుల నిర్వహణలో పంచాయతీలకు సమీకరించడం.

4. భౌతికంగాను, ఆర్థికంగాను సాధించిన పురోగతిని పర్యవేక్షించడం.

సి. రాష్ట్ర, జిల్లా స్థాయి పిఎంయులు పూర్తికాలపు సలహాదారులను, స్వల్పకాలిక సలహాదారుల సేవలను రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ ఆమోదించిన మేరకు సమకూర్చాలి.

## అనుబంధం - 5

### పంచాయతీల పనితీరు మదింపు, ప్రోత్సాహకాలు

పంచాయతీలకు ప్రోత్సాహకాలను 2011-12 నుంచి అమలు చేస్తూ, 2012-13లో కొనసాగించారు. పని తీరు మెరుగ్గా ఉన్న వాటిని గుర్తించి వాటికి సముచిత ప్రోత్సాహం అందించడం దీని ఉద్దేశం. ఈ విధంగా ఉత్తమ పనితీరు చూపిన పంచాయతీలు ప్రత్యేక గుర్తింపును పొందుతున్నాయి. వాటి అడుగుజాడల్లో ఇతర పంచాయతీలు కూడా సేవల కల్పనలోను, ఆవిష్కరణల దిశగాను ఇతర పంచాయతీలకు స్ఫూర్తిని ఇస్తున్నాయి. ఈ ప్రోత్సాహకాలను 12వ పంచవర్ష ప్రణాళిక కాలంలో కూడా కొనసాగించాలని ఆర్‌జిపిఎస్‌ఎ భావిస్తోంది. వాటిలోని ప్రత్యేక లక్షణాలు....

ఎ. మూడు అంచెల్లోనూ కూడా ఉత్తమ ప్రదర్శన చూపిన ఈశాన్య ప్రాంత పంచాయతీలను గుర్తించడం, వాటికి తగిన ప్రోత్సాహకాలను అందించడం.

బి. అన్ని రాష్ట్రాల్లోను ఇప్పటికే పంచాయతీల పనితీరును మదింపు చేసే కమిటీలను ఏర్పాటు చేయటం జరిగింది. ఈ కమిటీకి పంచాయతీ రాజ్ విభాగపు ప్రిన్సిపల్ సెక్రెటరీ / సెక్రెటరీ ఛైర్మన్‌గా ఉంటారు. ఉత్తమ పంచాయతీల ఎంపిక ప్రక్రియపై ఇవి నిఘా వేసి ఉంచుతాయి. అవసరమైన సిఫార్సులను పంచాయతీ రాజ్ మంత్రిత్వ శాఖకు అందచేస్తాయి.

సి. ప్రతి రాష్ట్రంలోను అందుకు అవసరమైన సూచికలను, ప్రశ్నావళిని, ఒక పథకాన్ని రూపొందించుకోవాలి. వాటికి జాయింట్ సెక్రెటరీ ఆధ్వర్యంలోని కమిటీ అమోదం తెలపాలి. ఈ కమిటీని పంచాయతీరాజ్ శాఖ ఏర్పాటుచేస్తుంది.

డి. ఎన్ని పంచాయతీలకు ఈ ప్రోత్సాహకాలను అందించాలన్న విషయాన్ని రాష్ట్రాలతో సంప్రదించి పంచాయతీ రాజ్ శాఖ ఖరారు చేస్తుంది.

ఇ. ప్రతి రాష్ట్రమూ కూడా తన పరిధిలోని అన్ని పంచాయతీలకు ఆమోదం పొందిన ప్రశ్నావళిని అందజేయాలి.

ఎఫ్. దానికి వచ్చిన స్పందన ఆధారంగా ఎస్‌పిపిఎసి మూడు రెట్లు ఎక్కువ సంఖ్యలో జిల్లా, ఇంటర్మీడియరీ, గ్రామ పంచాయతీలను ఎంపిక చేసి ఒక జాబితాను సిద్ధంచేస్తుంది.

జి. ఇలా సిద్ధమైన జాబితాలోని వాటిని స్వయంగా పరిశీలించి నిర్ధారించడానికి ఎస్‌పిపిఎసి క్షేత్రస్థాయి పర్యటనలు చేపడుతుంది.

హెచ్. ప్రశ్నావళి, పర్యటనల ఫలితాల ఆధారంగా ఎస్‌పిపిఎసి ప్రభుత్వం నిర్దేశించిన విధంగా తుది సంఖ్య జాబితాను ఖరారు చేస్తుంది. ఈ వివరాలన్నీ ప్రతి సంవత్సరం డిసెంబర్ 15 నాటికి పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖకు చేరాలి.

మళ్లీ పంచాయతీరాజ్ శాఖ తన పరిధిలో స్వతంత్ర సంస్థల ద్వారా వివరాలను పరిశీలించి, నిర్ధారించుకుని ఫైనలిస్టులను నిర్ణయిస్తుంది. ఆ తర్వాతా ఎంపిక చేసిన పంచాయతీలకు ప్రోత్సాహకాలు అందచేస్తారు.

## అనుబంధం - 6

### నేషనల్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ నుంచి టెక్నికల్ సహాయం

రాష్ట్రాలకు నేషనల్ ప్రోగ్రామ్ మేనేజ్‌మెంట్ ఆధ్వర్యంలో రాష్ట్రాలకు సమకూరే టెక్నికల్ సహాయం స్వరూపం ఈ కింది విధంగా ఉంటుంది.

ఎ. ప్లాన్ తయారీ, మేనేజ్‌మెంట్ పర్యవేక్షణ.

బి. రాష్ట్రం పని తీరు మదింపు, ప్రత్యేకించి 20 శాతం పనితీరు ఆధారిత గ్రాంట్లు విషయంలో.

సి. గ్రామ పంచాయతీలకు అవసరమైన పాలన, సాంకేతిక మద్దతు - నిపుణుల నుంచి అందవలసిన రిసోర్స్ సహకారం

డి. గ్రామ పంచాయతీలకు ఉపయోగకరమైన భవన నిర్మాణ డిజైన్‌ల రూపకల్పన, పర్యావరణ అనుకూలత, తక్కువ వ్యయం కాగల నిర్మాణాలపై అధ్యయనాలు

ఇ. నిత్య వినియోగంలో అవసరమైన 12 రకాల అప్లికేషన్స్, సమస్యల పరిష్కారం, ఇ-ఆధారిత సేవల రంగాల్లో రిసోర్స్ పర్సన్‌ల శిక్షణ

ఎఫ్. పంచాయతీలను ఉత్తమ, మధ్యస్థ, అధమ వనరులుఉన్న వాటిగా వర్గీకరణ. వాటి అవసరాలను మదింపు చేయడం, రాష్ట్రస్థాయిలో అందుబాటులో ఉన్న వాటిని, సమకూర్చవలసిన వాటిని గుర్తించడం

జి. ఉత్తమ విధానాలను గుర్తించి, వాటిని అందరికీ అందుబాటులోకి తీసుకురావడం

హెచ్. పిఇఎస్‌ఎ నిబంధనల పరిధిలో చట్టాల్లోను, నిబంధనల్లోను చేపట్టవలసిన మార్పులను గుర్తించి సూచించడం.

ఐ. రాష్ట్ర స్థాయి ట్రైనర్లకు శిక్షణ, నాణ్యతా ప్రమాణాల మెరుగుకు సహకరించడం. అవసరాన్ని బట్టి రిసోర్స్ సంస్థల సహాయం తీసుకోవడం.

జె. రాష్ట్రాలు అమలులోకి తీసుకురావడానికి ఉపయుక్తమైన శిక్షణా మెటీరియల్ సిద్ధం చేయడం.

కె. రాష్ట్రాలు మధ్య పరస్పరం అనుభవాలను పంచుకునేందుకు అవకాశాలను కల్పించడం.

ఎల్. పంచాయతీల పనితీరు సూచికలు, వాటి ఉపయోగాలను మదింపువేసి తగిన సూచనలు అందించడం సలహాదారుల వేతనాలు / ప్రొఫెషనల్ ఫీజులు, టిఎ/డిఎ విషయాలపై ఆర్‌జిపిఎస్‌ఎకు చెందిన సిఇసి నిర్ణయిస్తుంది.

◆

**ప్రపంచంలోని అతి పెద్ద ప్రజాస్వామ్య దేశాలలో భారత దేశం ఒకటి. ప్రజాస్వామ్యం. అంటే ప్రజల చేత ప్రజల కొరకు ప్రజలే ఏర్పరచుకున్నదని' అబ్రహాం లింకన్ అభిప్రాయ పడ్డారు. ప్రజాస్వామ్యంలో ప్రజలు ముఖ్యంగా ఓటర్లు ఒకపార్టీని అధికారంలోనికి తేవడంలోను అధికారం నుండి తొలగించడంలోను ప్రముఖ పాత్రను పోషిస్తారు. 1951-52 సం॥ లో సుమారు 17 కోట్ల 30 లక్షలున్న భారత ఓటర్ల సంఖ్య ఇప్పుడు 81 కోట్ల 45 లక్షలు. భారత దేశం స్వతంత్ర్య దేశంగా 15 ఆగస్టు 1947న ఆవిర్భవించినా**

# ఓటు ప్రాముఖ్యం



**గణతంత్ర రాజ్యంగా రూపుదిద్దుకున్నది 26 జనవరి 1950 గణతంత్ర రాజ్యంగా ఆవిర్భవించిన భారతదేశం తన సొంత రాజ్యాంగాన్ని ఎర్పరుచుకొని. భారతీయులను సార్వభౌమాధికారులను చేసింది.**

స్వాతంత్ర్యానంతరం భారత దేశంలో పార్లమెంటరీ ప్రజాస్వామ్య వ్యవస్థను ప్రవేశ పెట్టడం జరిగింది. ప్రజా స్వామ్యం విజయ వంతంగా పనిచేయాలంటే నిర్ణీత గడువులో స్వేచ్ఛగా ఎన్నికలు జరుగాలి. స్వేచ్ఛగా ఎన్నికలు జరిపించడం కోసం రాజ్యాంగం స్వతంత్ర ప్రతి పత్తిగల ఎన్నికల కమీషన్ ఎర్పాటుకు అవకాశం కల్పించింది. భారత ఎన్నికల కమీషన్‌లో ఒక ప్రధాన ఎన్నికల కమీషనర్ ఇద్దరు ఎన్నికల కమీషనర్లు ఉన్నారు. కేంద్ర ఎన్నికల కమీషన్ కొత్త పార్లమెంట్‌కు, రాష్ట్ర శాసన సభలకు ఎన్నికలు జరిపించడంతో పాటు భారత రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి ఎన్నికలను నిర్వహిస్తుంది. రాజకీయ పార్టీలకు గుర్తింపునిస్తుంది, పార్టీలకు ఎన్నికల గుర్తులను కేటాయిస్తుంది. మన దేశంలో ఎన్నికలు నిర్భయంగా స్వేచ్ఛగా జరగడానికి ఎన్నికల కమీషన్ కృషి చేస్తుంది.

భారత రాజ్యంగం 18 సంవత్సరాల వయస్సు నిండిన వారందరికి కుల, మత, లింగ, ప్రాంతీయ భేదం లేకుండా ఓటు హక్కును కల్పించింది. రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించు కోవలసిన గురుతర భాద్యత అర్హులైన భారతీయులందరిది. ఓటర్లుగా అర్హత కలిగిన వారందరూ ఓటర్ల జాభితాలో తమ పేరును నమోదు చేయించుకోవాలి. ఓటర్ల జాభితాను ప్రకటించిన తరువాత ప్రతి ఓటరు తమ వివరాలు సరిగా ఉన్నాయో లేదో చూసుకోవాలి. తప్పులుంటే సరిచేయించుకోవాలి. ఈ రకంగా చేయడం వలన పోలింగ్ బూతులో సమస్యలు రావు. ఎన్నికల కమీషన్ ఓటర్లకు గుర్తింపు కార్డులను జారీ చేసింది. పోలింగుభూతుకు ఓటువేయడానికి వెళ్ళేటపుడు విధిగా ఈ గుర్తింపుకార్డును వెంట తీసుకుని వెళ్ళాలి. ఒక వేళ ఎన్నికల కమీషన్ జారీ చేసిన ఓటరు గుర్తింపు కార్డు లేకపోతే ఉద్యోగ గుర్తింపుకార్డును, డ్రైవింగ్, లైసన్స్, పాసుపోర్టు, ఆధార్ కార్డును ఎన్నికల భూతుకు తీసుకెళ్ళాలి. ఎన్నికల కమీషన్ ఓటర్ల సౌకర్యార్థం పోలింగు భూతులను ఓటర్ల గృహాలకు సమీపంలో ఏర్పాటు చేస్తుంది. ప్రతి ఓటరు తన పోలింగుభూతును గురించి తెలుసుకోవాలి. రాజకీయ పార్టీలు ప్రతి ఇంటింటికి వెళ్ళి ఓటర్లకు వారి పోలింగ్ కేంద్రం, ఓటర్ల జాబితాలో ఓటరు క్రమ సంఖ్య మొదలైన వివరాలు గల స్లిప్‌లను పంచుతారు. ఈ సంవత్సరం ఎన్నికల స్లిప్‌లను ఎన్నికల కమీషన్ పంచాలని నిర్ణయించినట్లు సమాచారం.

ఓటర్లు తాము ఎవరికి ఓటు వేస్తున్నది ఎవరికి తెలుపరాదు. ఎటువంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వేచ్ఛగా, ఓటర్లు తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలి. కొన్ని సందర్భాలలో ఓటరుకు అభ్యర్థికి ఓటు వేయడం ఇష్టం వుండకపోవొచ్చు. ఇటువంటి ఓటర్ల సౌకర్యార్థం నొటాబటనను కూడా ప్రవేశ పెట్టడం జరిగింది. నొటా అంటె పై అభ్యర్థులు ఎవరూ కాదు అని అర్థం. ఓటర్ల మిషిన్లలో నొటా బటన్ ఉండాలని భారత సుప్రీం కోర్టు 27, సెప్టెంబర్ 2013న తీర్పును వెల్లడించింది.

ఓటు వేయడం అందరి ఓటర్ల భాద్యత. బద్దకంతో ఓటు వేయడం మానరాదు. ఓటర్లు పోలింగు ప్రారంభంకాగానే తమ నిర్ణీత ఎన్నికల భూతుకు వెళ్ళి ఓటు వేయాలి. ఈ రకంగా చేయడంవలన మన ఓటును మరొకరు వేయడానికి అవకాశం వుండదు. ఓటు, వేయకుంటే

ఎంత నష్టమో ఓటర్లందరూ గుర్తించాలి. రాజకీయ చైతన్యం పట్టణ నగర వాసులలో కంటే గ్రామీణులలోనే ఎక్కువగా ఉంది. ఓటు వేయడంపట్ల గ్రామీణ ఓటర్లు కనబరుస్తున్న ఆశక్తిని నగర, పట్టణ ప్రాంతాలలోని ఓటర్లు కనపరచడం లేదు.

హైదరాబాద్ సికింద్రాబాద్ జంట నగరాలలో ఓటింగ్ శాతం 50-60 మధ్యలో ఉంటుంది. కొందరికి ఓటు హక్కులేదు. ఓటు హక్కు ఉన్నవారు నిర్లిప్తత కారణంగా ఓటు వేయడం లేదు. ఓటు వినియోగించుకునే విషయంలో విద్యా వంతుల్లోనే చైతన్య తీసుకు రావల్సిన పరిస్థితి రావడం భాదాకరం. నేనొక్కడిని ఓటు వేయకుంటె ఎంకాదులే అనే నిర్లప్తత చాలా మంది ఓటర్లలో ఉంది. ఓటు వేయకపోవడం. వలన మనం వద్దనుకున్న వ్యక్తి కొద్ది ఓట్ల తేడాతో గెలిచే అవకాశం ఉంది. అనేక సందర్భాలలో గంటల తరబడి క్యూలలో నిలబడే మనం ఐదు సంవత్సరాలు ఉండే ఓ మంచి నాయకుడిని ఎన్నుకోవడం కోసం ఓటు వేసేందుకు గంటో అరగంటో వెచ్చించడం, మనం తలచుకుంటె కష్టం కాదు. ఎన్నికల రోజున వేతనంతో కూడిన సెలవును ప్రభుత్వం ప్రకటించేది నిద్రపోవడానికో, సినిమాకి పోవడానికో, క్రికెట్ మ్యాచ్ చూడడానికో కాదు కేవలం ఓటు వేయడానికన్న విషయం విస్మరించరాదు. ఓటు వేయడానికి అభ్యర్థులు సమకూర్చే వాహనాలను ఉపయోగించరాదు. గ్రామీణ ప్రాంతాలలో అభ్యర్థులు ఓటర్లను పోలింగ్ భూతులకు తమ వాహనాలలో తీసుకెళు తుంటారు. ఇది చట్ట విరుద్ధం.

గ్రామీణ ప్రాంతంలోనైన, నగరాలలోనైన ఎక్కువ మంది ఓటర్లు అనేక ప్రలోభాలకు లోనైన ఓటువేస్తున్నారు కొందరు డబ్బులు తీసుకుంటే మరి కొందరు సెల్‌పొన్లు, చీరెలు, సారెలు తీసుకుంటున్నారు. కొంత మంది ఓటర్లు మద్యం, బిర్యానీలకు ఆశపడి ఓటు వేస్తున్నారు. గెలిచిన తర్వాత ఎటూ మనకు ఉపయోగపడరు, సేవాచేయరు, అలాంటప్పుడు ఎందుకు ఎన్నికలలో పోటీ చేసే వారిని ఉచితంగా గెలిపించి అధికారం కట్టబెట్టాలని కొంతమంది ఓటర్లు భావిస్తున్నారు. ఏదో ఒకటి ఇస్తేనే ఓటర్లు తమను గెలిపిస్తారన్న భావన ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులలో ప్రభలంగా వుంది. పోలీసుల సోదాలలో దొరుకుతున్న కోట్ల రూపాయలు ఎన్నికలలో ఓటర్లను ప్రభావితం చేయడంలో డబ్బు పోషిస్తున్న పాత్రను తెలియ చేస్తున్నాయి. ఎన్నికలలో ధన ప్రభావం పెరుగడం వలన సామాన్యులు ఎన్నికలలో పోటీ చేయడానికి జంకుతున్నారు. ఎన్నికల్లో ప్రలొభాలకు గురిచేసేందుకు డబ్బులు పంపిణీ చేస్తే ఏ.పీ.సి 171 సెక్షన్ క్రింద కేసు నమోదు చేయవచ్చు. అది రుజువైతే గెలిచిన అభ్యర్థిని అనర్హుడిగా ప్రకటించవచ్చు 2009 ఎన్నికల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 544 మంది అభ్యర్థులపై పోలీసుల కేసులు నమోదు చేశారు. ఎన్నికల సందర్భంగా పోలీసులు స్వాదీనం చేసుకున్న డబ్బును ఆదాయపుపన్ను శాఖ అధికారులకు అందజేస్తారు. అవినీతి రహిత పాలన కావలంటె ఎన్నికలలో చట్టవ్యతిరేక డబ్బు పంపిణీని అరికట్లాలి. అప్పుడే ప్రభుత్వా పాలనలో అవినీతి తగ్గుతుంది.

ఓటు విలువను తెలియచేయడానికి, 18 సంవత్సారాల వయస్సు నిండినవారి పేరును ఓటర్ల జాభితాలో చేర్చుకునేందుకు 2011వ సంవత్సరం నుండి జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవంగా జరుపుకొవడం జరుగుతుంది. జాతీయ ఓటర్ల దినోత్సవం రోజున ఓటర్లుగా నమోదు చేసుకున్న వారికి అదే రోజు ఓటర్ల గుర్తించే కార్డులను కూడా పంపిణీ చేస్తున్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్నికల కమీషన్, కొన్ని స్వచ్ఛంద సంస్థలు విద్యా సంస్థలలో ప్రత్యేక సమావేశాలను ఏర్పాటు చేసే ఓటు హక్కు ప్రాముఖ్యాన్ని యువతకు తెలియచేస్తున్నాయి.

మొదటి సాదారణ ఎన్నికలనుండి 15వ లోకసభ ఎన్నికలకు వచ్చే సరికి ఓటర్లపై ప్రభుత్వం చేసే ఖర్చు. 20 రెట్లు పెరిగింది. మొదటి సార్వత్రిక ఎన్నికలలో ఓటరుపై కార్డు 60 పైసలు కాగా 15వ లోకసభకు జరిగిన ఎన్నికలలో ఓటర్లు పైఖర్చు 20 రూపాయలు. ఎన్నికల తేదీలు ప్రకటించిన తేదీ నుండి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులోనికి వస్తుంది. ఈ సమయంలో ప్రభుత్వం కొత్త అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రారంభించరాదు, ప్రభుత్వ వనరులను, ఎన్నికల సమావేశాలకు మంత్రులు వాడుకోరాదు. ఎన్నికలకు 48 గంటల ముందు ఎన్నికల ప్రచారాన్ని నిలిపివేయాలి.



మంచి ప్రభుత్వం రావాలన్న, సుపరిపాలన కావాలన్న ఓటర్లు విధిగా ఓటు వేసి మంచి అభ్యర్థులను గెలిపించాలి ఫుల్ బాటిళ్ళకు లొనై ఓటు వేయకూడదు.

ఏది ఏమైన, ఓటు ఎంతో విలువైనది.... విలువను తెలుసుకుని నాయకులను ఎన్నుకోవాలి మనం.

**- డా॥ మోహన్‌రావు,**
**హెడ్, రైల్వే డిగ్రీ కాలేజ్, సికింద్రాబాద్**

# ఆంధ్రప్రదేశ్ గ్రామీణ ప్రాంతాల ఎదుగుదల పథకం (ఏపీఆర్ఐజీపీ) కోసం కర్నూలు జిల్లా ముడుమాల గ్రామంలో కుటుంబముల వాస్తవ పరిస్థితుల విశ్లేషణ

**కర్నూలు జిల్లా, సి. బెళగమ్ మండలంలోని ఒక మారుమూల గ్రామం ముడమాల జిల్లా కేంద్రానికి 50 కిలో మీటర్లు, మండల కేంద్రానికి 15 కిలో మీటర్ల దూరంలో ఈ గ్రామం ఉంది.**

తుంగభద్ర నదీతీరానికి అతి చేరువలో వున్నందున 2009 అక్టోబర్ లో సంభవించిన వరద తాకిడికి భారీ నష్టానికి గురైంది ఈగ్రామం.

గ్రామీణ పేదరిక నిర్మూలనా పథకం (సెర్ప్) అమలులో భాగంగా ప్రపంచబ్యాంకు ప్రతినిధుల సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా మొదటి విడతలో గ్రామీణ ప్రాంతాలలోని వాస్తవ పరిస్థితుల వివరాల సేకరణలో ఎంపిక కాబడిన ఐదు(5) భారత్ నిర్మాణ్ వాలంటీర్ల గ్రామలలో ముడమాల గ్రామం ఒకటి. ఈగ్రామలో 42 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లు గా నమోదు చేసుకొని పలు స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వర్తించుచున్నారు.ప్రపంచబ్యాంక్ ప్రతినిధుల సూచన మేరకు ఈగ్రామంలోని కుటుంబ వాస్తవ పరిస్థితులు అలాగే వివిధ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాల అమలును అంచనా వేయుటకు గ్రామంలోని భారత్ నిర్మాణ్ వాలంటీర్ల సేవలను వినియోగించుకొని వాస్తవాలను తెలుసుకోవాలనుకోవడం నిజంగా అభినందనీయం.

కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని 20 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్లకు నవంబర్ 22, 23వ తారీఖులో రెండు రోజుల పాటు సెర్ప్ అధికారులతో కలిసి అపార్డ్ సంస్థలో కుటుంబాల విషయ సేకరణ గురించి శిక్షణ మరియు అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.తదుపరి 25వ తారీఖు నుండి 20 మంది భారత్ నిర్మాణ్ వాలంటీర్ లు గ్రామంలోని ఆయా కుటుంబాలను కలిసి వాస్తవ విషయ సేకరణ చేయడం జరిగింది.





**సేకరించిన విషయాలను కోడ్రీకరించగా వాస్తవాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.**

**1. గ్రామంలోని మొత్తం కుటుంబాలు 714 ఇందులో.**

| | | |
|---|---|---|
| హరిజన కుటుంబాలు | - | 218 |
| గిరిజనులు | - | 04 |
| వెనుకబడిన కులాలు | - | 465 |
| ఇతరులు | - | 27 |

**2. జనాభా**

| | | |
|---|---|---|
| పురుషులు | - | 1511 |
| స్త్రీలు | - | 1452 |
| మొత్తం | = | 2963 |

**3. గృహస్థితి**

| | | |
|---|---|---|
| గుడిశలు | - | 84 |
| తాత్కాలిక గుడిశలు | - | 55 |
| పక్కా గృహలు | - | 575 |

**4. మరుగుదొడ్లు**

| | | |
|---|---|---|
| మొత్తం మరుగుదొడ్డి వున్న గృహలు | - | 186 (26 శాతం) |
| ఇందులో వాడుకలో వున్నవి | - | 142 (20 శాతం) |
| వాడుకలో లేనివి | - | 44 |
| మరుగుదొడ్లు లేని గృహలు | - | 528 (74 శాతం) |

**5. గత సంవత్సర కాలంగా కాన్పులు జరిగిన ప్రదేశాలు.**

| | | |
|---|---|---|
| ఆరోగ్య ఉపకేంద్రాలు | - | 31 |
| ఆసుపత్రి | - | 21 |
| ఇంటిలో | - | 47 |

**6. పెళ్ళినాటకి మహిళల వయస్సు.**

| | | |
|---|---|---|
| 20 సంవత్సరాలలోపు | - | 1295 |
| 20-30 సంవత్సరాల లోప | - | 243 |
| 30 సంవత్సరాల పైన | - | 1 |

## గ్రామంలోని వాస్తవ పరిస్థితులు

- గ్రామంలోని హరిజన కుటుంబలలో పలువురు నిరుద్యోగయువత ఖాళీగా వున్నారు. ఇందులో బిటెక్ చదినవినవారు నలుగురు(4) ఎమ్.సి.ఎ. చదివినవారు ఇద్దరు(2) పోస్టుగ్రాడ్యుయేషన్స్ ఒకరు(1) డిగ్రి చదివినవారు నలుగురు(4) అలాగే డిగ్రిఫెయిల్ అయినవారు ఐదుగురు(5) ఇలా మొత్తం ఒక్క హరిజన కుటుంబాలలోనే 16 మంది నిరుద్యోగ యువకులు ఉన్నారు. వీరందరికి ఉపాధి చూపవలసిన అవసరం వుంది.

- చౌక ధాన్యం డిపోలు రెండు (2) నిత్యావసర సరకులు పంపిణీ పరవాలేదు అయితే కిరోసిన్ మాత్రం ప్రతినెల రెండు లీటర్లకు బదులుగా ఒకటిన్నర లీటర్లు మాత్రమే అందిస్తున్నారు.

- గ్రామంలో మూడు(3) అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. రెండు కేంద్రాలకు స్వంత భవనాలు వుండగా ఒకటి బాడుగ భవనంలో నడుస్తూ వుంది పైమూడు కేంద్రాలలో 3-6 సం॥ వయస్సు పిల్లలు 109 మంది, 2-3 సం॥ పిల్లలు 190 మందివున్నారు. అలాగే, 67 మంది గర్భవతులు మరియు 71 మంది బాలింతలకు పోషకాహారం ఇతర వైద్య సేవలు అందించబడుతున్నాయి. ఇందులోని 2వ కేంద్రము అంగన్‌వాడి టీచరు శ్రీమతి శాంతమ్మ గ్రామస్తులతోను భారత్ నిర్మాణ్ వాలంటీర్ లతోను సఖ్యతగా ఉండటం లేదని ఆరోపణ.

- గ్రామం మొత్తం 2009 వ సం॥లో తుంగభద్ర నదికి సంభందించిన వరదల వలన నష్టపోయింది. అందులో గ్రామానికి ఉత్తరం వైపున కొత్తగా గ్రామ నిర్మాణానికి ప్రభుత్వం పథకాన్ని రూపొందించి 800 మందికి గృహ నిర్మాణానికి స్థలాలు మంజూరు చేసింది. ఇందులో 340 గృహలు పూర్తి చేయగా ఇందులో 75 శాతం గృహలను స్వంతదారులు వాడుట లేదు.పలు గృహలు 6 సంపూర్తిగా మిగిలి వున్నాయి. ముఖ్యంగా మరుగుదొడ్లు వివిధ స్థాయిలలో అగిపోవడం, పూర్తి అయినవి కూడా వాడక పోవడం వాటిని ఇతరత్రా అవసరాలకు వినియోగించుకోవడం జరుగుతుంది. మరుగుదొడ్లు వాడకపోవడానికి కారణం కొత్త గ్రామంలో **ఓఎస్‌హెచ్‌ఆర్** నిర్మించినా నీటి సరఫరా లేకపోవడం ముఖ్యకారణం అంతర్గత రోడ్ల నిర్మాణం కూడా చేపట్టలేదు.

- వైద్యసేవల విషయానికి వస్తే ఇక్కడ ఆరోగ్య ఉపకేంద్రం పనిచేస్తూ వుంది అయితే ప్రభుత్వభవనం లేదు. ఆరోగ్యకార్యకర్త అంగన్‌వాడీ





కేంద్రాలలోను, ఇతరుల గృహల వద్దనుండి కార్యక్రమాలు నిర్వహిస్తూ ఉంటుంది. గ్రామంలో ప్రధానమైన ఆరోగ్య సమశ్యలు ఎవిలేవు. వ్యవసాయ, పశుపోషణ సేవలు అంతంత మాత్రమే సంబంధిత అధికారులు గ్రామ సందర్శన సంతృప్తికరంగా లేదు.

## గ్రామంలోని ప్రధాన సమస్యలు

- గ్రామంలోని నిరుద్యోగ యువతకు ముఖ్యంగా హరిజనులకు ఉపాధి అవకాశలు కల్పించడం.
- కొత్తగా నిర్మిస్తున్నా గ్రామానికి త్రాగునీరు మరియు అంతర్గత రోడ్లు లాంటి మౌలిక వసతులు త్వరతగతిన పూర్తి చేయడం.
- తుంగభద్ర నీటిని నేరుగా గ్రామస్తులకు అందజేయకుండా నీటిని శుభ్రపరచి అందజేయాల్సిన అవసరంవుంది. ముఖ్యంగా ఎండాకాలంలో నీరు రంగుమారి దుర్వాసన రావడంతో ప్రజలు రోగాల బారిన పడే అవకాశం ఎంతైనా వుంది.
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలోగల రెండు పూర్వపు సేద్యపు బావులను మూసివేయడం.
- కొత్తగా నిర్మిస్తున్న గ్రామంలో పూర్తి అయిన గ్రామ పంచాయితీ భవనాన్ని ఉపయోగంలోకి తీసుకొనిరావడం.
- కొత్త గ్రామంలో రోడ్లకు అడ్డంగా వేసిన విద్యుత్ స్థంబాలను,లైన్లను మార్పు చేయడం.
- గ్రామంలో ఒక సం॥ కాలంలో 113 కాన్పులు జరగగా 47 ఇంటి వద్దనే జరగడం గ్రామీణుల అవగాహనా రాహిత్యానికి నిదర్శనం.
- గ్రామంలో 2009 వ సం॥ సంభవించిన వరదల మూలంగా 48 శాతం మహిళలు పొదుపు సంఘాలకు దూరమైనారు.వారందరిని సంఘాలలో తిరిగి చేర్పించవలసివుంది.
- గ్రామంలో ఇంకను 10 శాతం కుటుంబాలకు ఎటువంటి రేషన్ కార్డులు లేవు.

పై సమస్యలపై దృష్టిసారించి గత సం॥ కాలంగా గ్రామ బారత్ నిర్మాణ్ వాలంటీర్లు సంభంధిత ప్రభుత్వ అధికారులతో కలిసి సమన్వయంతో అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజలను చైతన్యపరచి సమస్యల పరిష్కారానికి కృషి చేయుచున్నారు.

**జి.జయపాల్ రెడ్డి, సలహాదారుడు, అపార్డ్**

ఏదైన లక్ష్యంతో కూడిన యాత్ర మనిషికి కావలసిన విషయాంశాల మీద పూర్తి అవగాహనను అందజేస్తుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ గ్రామీణాభివృద్ధి శాఖలో పని చేస్తున్న మేము కేరళ రాష్ట్ర గ్రామీణాభివృద్ధి సంస్థ కెఐఎల్ఏ (కేరళ ఇనిస్టూట్ ఆఫ్ లోకల్ అడ్మినిస్ట్రేషన్) తో పాటు మాలా, కొండాళి గ్రామ పంచాయతీలు, తిరుశ్శూర్ జిల్లాను సందర్శించినాము. మార్చి 2వ తేదీన మా బృందంతో రంగారెడ్డి, మెదక్, నల్లగొండ, మహబూబ్ నగర్, నిజామాబాద్‌ల నుండి 48 మంది ఎంపికైన సర్పంచులు ఉన్నారు.




# కేరళలోని పంచాయతీల సందర్శన



వికేంద్రీకరణలో భాగంగా అన్ని గ్రామ పంచాయితీలకు 11వ షెడ్యూల్‌లోని 29 అధికారాలు బదలాయించినారు. అక్కడ గ్రామపంచాయతీలో అధికారాలు అంది పుచ్చుకొని సమగ్ర గ్రామాభివృద్ధి సాధిస్తున్నారు. వార్డు మెంబర్లను ప్రజలు ఎన్నుకుంటారు, వార్డు సభ్యులు సర్పంచిని ఎన్నుకుంటారు, అన్ని అభివృద్ధి కార్యక్రమాలను మనదగ్గర ఉన్నట్లు గానే ఉన్నాయి. అధికారాలు బదలాయించటం వలన కలసికట్టుగా నిర్ణయాలు తీసుకొని కచ్చితమైన నియమాలు ఏర్పాటు చేసుకొని, ప్రతిదానికి కొందరు సభ్యులతో స్టాండింగ్ కమిటీలు వేసి తద్వారా పనులను బాగస్వామ్యము, బాధ్యతతో పనులను చేపట్టుచున్నారు.

ఉదా : మౌళిక వసతుల స్టాండింగ్ కమిటీ వారు, ఇంటి నిర్మాణం పాటింప చేస్తున్నారు. ప్రతి ఇంటికి ఇంకుడుగుంత తప్పని సరిగా తీయించి నిర్మిస్తారు. ఇంకా త్రాగు నీరు పారిశుద్ధ్యం పనులుపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారు. కిలా ద్వారా నైపుణ్యాలను పెంచుతున్నారు. మాలా గ్రామ పంచాయతీలో చిన్న పిల్లలలో 5 నుండి 18 లోపు వారిలో బాల గ్రామ పంచాయతీ ప్రత్యేక లక్షణంగా ఉన్నది వృద్ధుల కొరకు సేవా కేంద్రం, వారికి కావలసిన సౌకర్యాల కొరకు స్టాండింగ్ కమిటీ వేసి అన్ని కార్యక్రమాలు అమలు పరుస్తున్నారు. ఆరోగ్యం, సేవలు ముఖ్యంగా అందిస్తున్నారు. మొత్తం మన ఆంధ్రప్రదేశ్‌లో ఉన్న అన్ని కార్యక్రమాల వలె ఉన్నాయి కాని గ్రామ పంచాయతీలకు అధికారాలు పూర్తిగా బదలాయించటం వలన సహకారం, సమన్వయంతో పూర్తి అభివృద్ధిని సాధిస్తున్నారు. ముఖ్యంగా నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి నేరుగా గ్రామపంచాయతీ ఖాతాలోకి రావటం ప్రత్యేకమైనవిగా చెప్పవచ్చును.

**- రామేశ్వరరావు,**
**డి.టి.ఎం., అపార్డ్**

# గ్రామ పంచాయతీల స్థానికపాలనలో కేరళ ప్రత్యేకత



**స్థానిక ప్రభుత్వాలు ఎపుడు ప్రజల భాగస్వామ్యంతోనే విజయవంతం అవుతాయని కేరళ రాష్ట్రం మిగతా రాష్ట్రాల వారికి చేసి చూపించింది. కారణం కేరళలలో అక్షరాశ్యత శాతం అధికం, అవగాహనతో ప్రజలు తమను తాము గ్రామపాలనలో భాగస్వాములుగా ప్రకటించుకొని దేశంలోనే అగ్రగామిగా నిలిచారు అంటే కేరళ ప్రభుత్వం 73వ రాజ్యాంగ సవరణ ద్వారా గ్రామ పంచాయతీలకు 12వ షెడ్యూల్‌లోని 29 అంశాలను 1997 లోనే పూర్తి స్థాయిలో బదిలీ చేసింది. కేరళలో అధికార వికేంద్రీకరణ పూర్తి స్థాయిలో అమలు చేసింది. కేరళ మొత్తం జనాభా 3.23 కోట్లు. కేరళ రాష్ట్రంలో మొత్తం 999 గ్రామ పంచాయతీలు, 152 బ్లాక్ పంచాయతీలు, 14 జిల్లా పంచాయతీలు, 53 మున్సిపాలిటీలు, 5 కార్పోరేషన్‌లు కలిపి మొత్తం 1223 ప్రభుత్వ పరిపాలన సాగిస్తున్నాయి. ఇవి కేరళ రాష్ట్రంలో 1223 ల ప్రభుత్వమే రాష్ట్రం ఒక ప్రభుత్వంగా పాలన సాగుతుంది.**

కేరళ లో సర్పంచులు గ్రామపంచాయతీ పరిపాలన విధానల పట్ల శ్రద్ధ తీసుకొంటారు. వాటిలో

1. త్రాగు నీరు, 2. ఆరోగ్య కార్యక్రమం, 3. విద్యా, 4. అక్షరాస్యత, 5. ప్రణాళిక రచన, ప్రజల భాగస్వామ్యం, 6. సంక్షేమ పథకాలైన కుటుంబశ్రీ, అంగన్‌వాడీ, గృహ నిర్మాణం, పెన్షన్‌ల పంపిణీ మొదలైన కార్యక్రమాల అమలు పై అవగాహన పొందవచ్చు. విధులు ఉద్యోగులు, నిధులు, స్వేచ్ఛ నీయడం ద్వారా గ్రామాలు అభివృద్ధి చెందినాయి. కేరళలో సర్పంచ్ అంటే చీఫ్ ఎక్జిక్యూటివ్‌గా ఆ గ్రామ అభివృద్ధికి కృషి సల్పుతున్నారు. సర్పంచ్‌కు గౌరవ వేతనం నెలకు 4500/- రూపాయలు, వార్డు మెంబర్లకు రూ. 1500/- చెల్లిస్తున్నారు.

గ్రామ పంచాయతీ పాలనలో భాగంగా నిధులు, విధులు నిర్వహణ సమర్ధవంతంగా నడున్నున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నేరుగా పంచాయతీలకు 40% నిధులు బదలాయించడం జరుగుతోంది. ప్రతి పంచాయతీకి సంవత్సరానికి ఒకకోటీ నుండి 5 కోట్ల రూపాయాలు వివిధ వనరుల ద్వారా ఆదాయం సమకూరుతుంది. ఈ ఆదాయం 1. సొంతవనరులు, 2. ప్రణాళిక నిధులు, 3. గ్రాంట్స్ పంచాయతీలకు లభిస్తున్నాయి.

గ్రామాలలో విధులను పర్యవేక్షించెందుకు మూడు స్థాయి సంఘాలు ఉన్నాయి. 1. ఆర్థిక కమిటీ, 2. అభివృద్ధి కమిటీ, 3. సంక్షేమ కమిటీ. ఆర్థిక కమిటీకి ఉపసర్పంచ్ అధ్యక్షుడు గా ఉంటాడు. మిగిలిన వార్డు సభ్యులు సభ్యులుగా ఉన్నారు.

కేరళ పంచాయతీ ప్రత్యేకత ఏమంటే పారిశుద్ధ్య నిర్వహణ. ప్రతి ఇంటికి మరుగు దొడ్డి ఉంది. ప్రతి ఇల్లు శుభ్రతకు శ్రద్ధతీసుకొంటారు. బహిరంగ మల మూత్ర విసర్జనపై స్వచ్ఛందంగా నిషేధం విధించుకొన్నారు. మురుగునీరు చెట్లకు సరఫరా అయ్యే విధంగా ఏర్పాటు చేసుకొన్నారు.

కేరళలో మహిళల చైతన్యం ప్రత్యేకంగా "కుటుంబ శ్రీ" పథకం విజయవంతంగా అమలు జరుగుతుంది. పథకాల అమలులో కేరళ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శనీయం గా ఉంది. కేరళలో అక్షరాస్యుల శాతం అధికంగా ఉండుట వలన గ్రామ పంచాయతీలు విజయవంతంగా నడుతస్తున్నాయనుటలో సందేహం వలదు.

**సి.ఎం.పి.**

# విద్యా హక్కు చట్టం అమలు తీరు!

**విద్యా ప్రమాణాలు పెంచాలనే చిత్తశుద్ధి కొరవడటంతో కేంద్ర ప్రభుత్వం కల్పించిన సదుపాయాలను సక్రమంగా వినియోగించుకోవడం జరగలేదు. విద్యా హక్కు చట్టం పై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు విద్యా వ్యవస్థలో ఒక మైలురాయి. ఈ తీర్పు ప్రైవేటు విద్యారంగంలో సామాజిక న్యాయానికి పునాది వేసింది. ప్రైవేటు విద్యా సంస్థలలో పేదకులాల పిల్లలకు 15 శాతం సీట్లు ఇచ్చి తీరాలనే సుప్రీంకోర్టు నిర్ణయం చారిత్రాత్మకమైనది. ప్రైవేటు కార్పొరేటు విద్యా సామాజిక న్యాయానికి వివక్ష అంతరాలను తొలగించి సమానత్వానికి ఇది దారులు వేస్తుంది. కార్పొరేటు-ప్రైవేటు పాఠశాలలోని విద్యను స్వప్న లోకంలో ఊహించుకునే పేద కులాల పిల్లలకు ఇకపై ఆచరణాత్మకం కాబోతుంది.**



కోట్ల రూపాయలు పెట్టుబడులు పెట్టిన యాజమాన్యాలకు 25 శాతం సీట్లు బలహీనవర్గాలకు ఇవ్వాలనే నిర్ణయం సాధారణంగానే రుచించదు. అయినా తప్పదు. అయినా విద్యను సామాజిక కోణంలో చూడగలిగితే సమాజంలోనే గొప్ప మార్పును తీసుకువచ్చిన వారవుతాము. దేశంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించడానికి విద్యా ప్రమాణాలు పెంచడానికి, సృజనాత్మాక విద్యను ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం విద్యాహక్కు చట్టం 2009 ప్రకారం దేశంలోని 6 నుండి 14 ఏళ్ళువయస్సు గల బాలలందరూ పాఠశాల విద్యను ఉచితంగా పొందే హక్కును కల్పించారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 21 (ఎ)ను చేర్చడం ద్వారా విద్యాహక్కు చట్టానికి రాజ్యాంగబద్ధత ఉంది నిర్భంద ఉచితవిద్య బాల, బాలికలకు ఎలాంటి ఫీజులు లేకుండా ఇవ్వవలసిన బాధ్యత ప్రభుత్వానిదే! అంతే కాదు విద్యార్థులను శారీరకంగాను, మానసింకంగాను హింసించకుండా ప్రభుత్వం చూడవలసిన బాధ్యత ఉంది. ఇది విద్యా హక్కు చట్టములోని మౌలికాంశం. ఐదు సంవత్సరాల అమలు చేయాలని సంకల్పించింది.

అయితే కేంద్ర ప్రభుత్వం విద్యా హక్కు చట్టంలో ప్రైవేటు విద్యా సంస్థలలో పేద కులాలకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించడంలో డొల్లతనం కనిపిస్తోంది. ప్రైవేటు రంగానికి అప్పజెప్పే కుట్ర ఇందులోకన్పడ్తోంది. టీచర్ల బదిలీలు మరింత పారదర్శకంగా ఉండటం, సమాజానికి తగ్గట్లుగా విద్యావ్యవస్థను ఆధునీకరించవలసి ఉంది. బోధన పద్ధతులలో కూడా మార్పులు ప్రవేశపెట్టవలసిన అవసరం ఉంది. గత 10 సంవత్సరాలలో ప్రైవేటు విద్యా సంస్థలకు ప్రభుత్వం పెద్ద ఎత్తున అనుమతులు ఇస్తూ వస్తున్నారు. ప్రస్తుతం ప్రైవేటు విద్యాసంస్థలలో చదివే వారిసంఖ్య 22 శాతం. పెట్టుబడిదారులు, పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు, రియల్ఎస్టేట్ వ్యాపారస్తులు, కాంట్రాక్టర్లు విద్యారంగంలో పెట్టుబడులు పెట్టి విద్యాసంస్థలలో రంగులకలలు సృష్టిస్తున్నారు. కార్పొరేట్, ప్రైవేటు విద్యకు వ్యాపార దృక్పథమేతప్ప సామాజిక దృక్పథం ఉండదు. దేశంలో 8 లక్షలకు పైగా ప్రభుత్వ పాఠశాలలు ఉండగా 1 లక్ష 80 వేల ప్రైవేటు పాఠశాలలు ఉన్నవి. ఈ ప్రైవేటు పాఠశాలలో దాదాపు 60 వేల పాఠశాలలు కార్పొరేటు స్థాయి పాఠశాలలు. 65 శాతం ప్రైవేటు కార్పొరేటు పాఠశాలలో అత్యున్నత విద్యాప్రమాణాలు కలిగి ఉన్నవి.

**- సి.ఎం.పి**

## పాఠకుల స్పందన

ఆర్యా

మీరు పంపుతున్న స్థానిక పాలన పత్రిక వలన ఎన్నో తెలియని విషయాలను తెలుసుకొనగలుగుతున్నాను. మీ గ్రామాభివృద్ధి మీ చేతుల్లోనే అనే నివాదంతో ప్రచురించుతున్నవి మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయి. కనుక సూర్తినందించే అంశాలతో స్థానిక పాలనను తెస్తారని ఆశిస్తూ ! నమస్కారంలతో

**డి. అగస్టీన్ బాబు**, వాసవి నగర్, పెనుగొండ, ప॥ గో॥ జిల్లా

---

**నమస్కారంలు**

మీ స్థానిక పాలనతో ఎన్నో మాకు తెలియని అంశాలు గ్రామీణులను గూర్చి తెలియ చెస్తున్నందుకు ధన్యవాదాలు. మాకు అంటే స్ఫూర్తిని యువతకు కలిగించే అంశాలను ముద్రించిన యెడల మరింత ఉపయుక్తంగా ఉంటుంది.

**అనిల్ కుమార్**, కూకట్ పల్లి, హైదరాబాద్

---

ఆర్యా

స్థానిక పాలన ఎవరికోసం ముద్రించుతున్నారోగాని చాలా తెలియని విషయాలు కూలంకుషంగా ఉంటున్నాయి. మరిన్ని విషయాలు వివరణలతో ఉంటే మరింత ఫలవంతమౌతుంది. కేరళలోని గ్రామ పంచాయతీలను గూర్చి వ్రాస్తే మరింత ఉపయోగంగా ఉంటుందని భావిస్తున్నాను.

**ఎన్. కుమార్**, చౌటుప్పల్, నల్గొండ




నెల్లూరు జిల్లాలో . . .







కావలి మండలం గౌరవరం గ్రామ
పంచాయతీలో అభివృద్ధి కార్యక్రమాలలో
భాగం పంచుకొంటున్న భారత నిర్మాణ వాలంటీర్లు

# భారత్ నిర్మాణ్ వాలంటీర్ల




ఖమ్మం జిల్లాలో . . .





నేలకొండపల్లె మండలంలో రాజేశ్వరపురంలో
పరీక్షలు వ్రాస్తున్న విద్యార్థులకు
పౌష్టికాహారం అందజేస్తున్న
భారత్ నిర్మాణ వాలంటీర్లు

## కర్నూలు జిల్లాలో ...







కర్నూలు జిల్లా ముదుమాల గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలపై విషయసేకరణ చేస్తున్న భారత నిర్మాణ వాలంటీర్లు

# అపూర్వ విజయాలు

## మహబూబ్‌నగర్ జిల్లాలో ...





ఓటర్ల చైతన్య ర్యాలీని నిర్వహిస్తున్న భారత్ నిర్మాణ్ వాలంటీర్లు మరియు మండల స్థాయి శిక్షణలో పాల్గొన్న బిఎన్‌విలు.





# ప్రభుత్వ భూములు - వాటి వినియోగం

**1. పంచాయితీలకు బదలాయించిన ప్రభుత్వ భూములేమిటి?**

ఆంధ్రప్రదేశ్ పంచాయితీ రాజ్ చట్టం 1994లోని సెక్షను 58 ప్రకారం ఈ క్రింద చూపిన ప్రభుత్వ భూములు పంచాయితీలకు బదలాయింపు జరిగింది.

ఎ) పచ్చిక బయళ్లు ( Grazing grounds )

బి) నూర్పుడు కళ్లములు (Threshing floors)

సి) శ్మశానములు (Burning and Burial grounds)

డి) మందబయలు భూములు (Cattle Stands)

ఇ) బండ్లు నిలుపు స్థలాలు (Cart Stands)

ఎఫ్) చెట్ల సమూహమున్న ప్రభుత్వ స్థలాలు ( Topes)

**2. ఈ ప్రభుత్వ భూముల పై పంచాయితీలకు ఎటువంటి అధికారములున్నవి?**

ఈ భూములను పంచాయితీలే నిర్వహించవలసిన ఉన్నది. వీటి వినియోగాన్ని నియంత్రించి అభివృద్ధి చేసుకొని, చెట్లు వగైరా నాటి పంచాయితీ వనరులను పెంచుకొనవచ్చును.

**3. ఈ భూములు ప్రభుత్వమునకు అవసరమైనచో పంచాయితీల నుండి తీసుకోవచ్చా?**

ఏదైనా నిర్దిష్ట ప్రయోజనానికి అవసరమైతే పంచాయితీ పరిధి నుండి తొలగించినట్లు, సంబంధిత రెవెన్యూ డివిజనల్ అధికారి ఉత్తర్వులు జారీ చేసి జిల్లా గెజెట్‌లో ప్రచురణ చేసి ప్రభుత్వ అధీనంలోనికి తీసుకోవచ్చును.

**4. సాధారణంగా పట్టా మంజూరు (Assignment) చేయటానికి లభ్యమయ్యే ప్రభుత్వ భూములేమిటి?**

ఎ) శిస్తు కట్టిన బంజరు భూములు

బి) శిస్తు కట్టని బంజరు భూములు

సి) సమాజానికి ప్రస్తుతం కానీ, లేక భవిష్యత్తులో గాని ఉపయోగంలేని ప్రభుత్వ భూములు

డి) సీలింగు చట్టం క్రింద వచ్చిన మిగులు భూములు

**5. మంజూరు చేయగూడని ప్రభుత్వ భూము లేమిటి?**

ఎ గ్రామ రికార్డులలో నీటి వనరులుగా నమోదైన ప్రభుత్వ భూమి (ప్రస్తుతం ఉపయోగం లేకపోయినా కూడా)

బి) అభ్యంతరం ఉన్నా, సమాజానికి ఉపయోగపడే ప్రభుత్వ భూములు

**6. ప్రభుత్వ భూములకు పట్టా మంజూరు చేయటానికి అర్హత లేమిటి?**

ఎ అసలు భూమి లేని పేద వారు

బి) భూమి లేని పేద వారు 2-50 ఎకరాలు పల్లం (తరి) గాని లేదా 5-00 ఎకరాల మెట్ట (ఖుష్కి) భూమి గాని, అతని కున్న సొంత భూమి కలిపి మించకుండా ఉన్న వారు. ఒక ఎకరా పల్లాన్ని రెండు ఎకరాల మెట్టగా లెక్కించాలి. నీటి పారుదల గల మెట్ట భూమిని కూడా పల్లంగానే పరిగణించాలి.

సి) సంవత్సరాదాయం రూ.11000 (రూ. పదకొండు వేలకు మించరాదు.

డి) రాజకీయ బాధితులు / స్వాతంత్ర సమరయోధులు

వ) మాజీ సైనికులు

**7. మంజూరు చేయు అధికారం ఎవరికున్నది ?**

ఎ) సంబంధిత తహశీల్దారుకు

**8. తహశీల్దారు ఉత్తర్వులపై ఆక్షేపణలున్నచో ఏ అధికారికి అప్పీలు చేయవచ్చు?**

సంబంధిత రెవిన్యూ డివిజనలు అధికారికి తహశీల్దారు ఉత్తర్వులందిన 30 రోజులలోగా అప్పీలు చేసుకొనవచ్చు.

**9. ముఖ్యమైన పట్టా షరతులేమిటి ?**

ఎ) మంజూరు చేయబడిన భూమిని వంశపారంపర్యంగా అనుభవించాలే గానీ, అన్యాక్రాంతం చేయకూడదు.

బి) మంజూరు పొందిన 3 సంవత్సరాలలోగా భూమిని సాగులోనికి తీసుకు రావాలి.

సి) మంజూరు పొందిన వ్యక్తి లేదా అతని కుటుంబ సభ్యులు స్వయంగా గాని లేదా వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో కూలీలతో గానీ, వ్యవసాయం చేయాలి.

**10. మంజూరు చేసిన ప్రభుత్వ భూమిని బదలాయింపు చేయవచ్చునా? చేసినచో పర్యవసానములేమిటి?**

ఆంధ్రప్రదేశ్ ఎసైండు భూముల బదలాయింపు (నిషేధ) చట్టం 1977 ప్రకారం అమ్ముటం, కానుక, మార్పిడి, స్వాధీన, అస్వాధీన, తనఖాలు కౌలు ద్వారా బదలాయించకూడదు. అట్టి భూమిని కొన్న వ్యక్తికి భూమి హక్కురాదు. తిరిగి ఆ భూమిని స్వాధీనం చేసుకుంటారు. అట్టి వ్యక్తికి 6 నెలల జైలు శిక్ష, రెండు వేల రూపాయల వరకు జరిమానా, విడి విడిగా గానీ, కలిపి గాని విధించవచ్చును.


పన్ను వివరాలు పూరించి, ఆక్రమణదారుకి చట్టంలోని సెక్షన్ 7 ప్రకారం ఆక్రమణ భూమి నుండి తొలగి పోవలసినదిగాను లేదా ఎలా తొలగించరాదో తెలియపర్చవలసినదిగా సంజాయిషీ నోటీసు (బి ఎస్ ఓ లోని Appendix - (XXXII) డూప్లికేటులో తయారుచేసి తహశీల్దారు సెక్షన్ 7 నోటీసులు సంతకం చేసి పంపిన వెంటనే నోటీసు ప్రతి ఆక్రమణదారుపై అమలు జరపాలి.

**11. ప్రభుత్వ భూములలో ఆక్రమణల తొలగింపు విధానం**

తీవ్ర అభ్యంతరకరమైన ఆక్రమణల నుండి ఆక్రమణదారులను తొలగించటానికి సెక్షన్ 6 తొలగింపు ఉత్తర్వుల నోటీసులు డూప్లికేటులో తయారు చేసి తహశీల్దారు వారికి ఆమోదం నిమిత్తం పంపాలి. అట్టి తొలగింపు నోటీసు జారీ చేస్తూ "Evict & Confiscation" అని ఉత్తర్వులు ఇస్తారు. ఆ ఉత్తర్వులలో గల నోటీసు ప్రతిని ఆక్రమణదారుపై తప్పనిసరిగా అమలు జరిపి, నిర్ణయించిన కాలము లోపల ఆక్రమణలను ఆక్రమణదారుడు తొలగించనిచో ఆక్రమణ భూమిలో తొలగించని పంటను లేదా కట్టడమును, లేదా వస్తువులను, ప్రభుత్వపరం చేయాలి.

ఐతే ఆక్రమణ భూమిలో వరిసస్యం నిల్చి ఉన్నట్లైతే, ఆ సస్యం తీసుకొని, భూమి నుండి తొలగిపోవుదునని ఆక్రమణదారు లిఖిత పూర్వకంగా విన్నవిస్తే, పంట తీసుకొనిపోయి, ఆక్రమణ విడిచిపెట్టటానికి అనుమతించవచ్చు.

గ్రామ పంచాయితీకి లేదా మున్సిపాలిటీకి వారి చట్టాల ప్రకారం దాఖలు పడిన భూముల విషయంలో సెక్షన్ 7 మరియు సెక్షన్ 6 నోటీసులు జారీ చేయనక్కరలేదు. వారి వారి చట్టాల ప్రకారం ఆక్రమణదారుపై ఆక్రమణ పన్ను విధింపు, ఆక్రమణల తొలగింపు వారే చేసుకోవాలి. వారు కోరితే 'ఆంధ్రప్రదేశ్ భూ ఆక్రమణ చట్టం-1905' ప్రకారం చర్య తీసుకోవచ్చు.




*- ల్యాండ్ సెల్*



# డా॥ బి.ఆర్. అంబేద్కర్ ఇండియా ఐక్యత. ఒక పరిశీలన

**డాక్టర్ భీమ్‌రావు రామ్‌జీ అంబేద్కర్ రాజ్యాంగ రచయితే కాక మేటియైన జాతీయవాది. ఆయన క్రిప్స్ మిషన్ ముందు యిచ్చిన సాక్ష్యం, వాదనలను పరిశీలించిన తదనంతరం దేశ విభజన సమయంలోను ఆయన ప్రత్యేక రాష్ట్రంను కోరకుండా ఇండియాతో కలిసి ఉంటానని పేర్కొన్న జాతీయవాది. డా॥బి.ఆర్. అంబేద్కర్ పూనా ఒడంబడికను అంగీకరించి తన జాతి ప్రయోజనాలను వదలి దేశ ప్రయోజనం ముఖ్యమని నిరూపించిన సాటిలేని మేటి దేశభక్తుడు.**

డా॥ బి.ఆర్. అంబేద్కర్ భారతదేశపు ప్రఖ్యాతిగాంచిన పురుషులలో ఒకరు. సుదీర్ఘ భారత స్వాతంత్ర్యమును గూర్చి చెప్పినప్పుడు అంబేద్కర్ కూడ ఆ ఉద్యమంతో పాటు ఎదిగిన మహాపురుషులలో ఒకరు. అంతేగాక మహాత్మాగాంధీ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ప్రజాస్వామ్యం, నైతిక ఉద్యమంగా మార్చారు. జవహర్‌లాల్ నెహ్రూ ఆ ఉద్యమానికి ఆర్థిక, సామ్యవాదం వైపు త్రిప్పితే, అంబేద్కర్ అదే ఉద్యమంను సామాజిక దృక్పథంతో కూడిన సాంఘిక, సామ్యవాద లక్ష్యం ఆశయంగా తీర్చిదిద్దారు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ జీవితమంతా విరామం లేని సంఘర్షణతో సమాజంలో సమానత్వ లబ్ధికై కొనసాగించారు. ఆయన కొనసాగించిన సంఘర్షణ కేవలం షెడ్యూల్డు కులాల వరకే వర్తించదు. మొత్తం బడుగు జనాభివృద్ధికి అంటరానితనం సంఘం నుండి పారద్రోలి సమసమాజ స్థాపన ఉద్దేశ్యం. అంబేద్కర్‌ను ముందు తరాలవారు తప్పక గుర్తుంచుతారు. డాక్టర్ అంబేద్కర్ దేశ ఐక్యతకు తోడ్పడ్డాడు. అనే అంశం గూర్చి విశదంగా పరిశీలించుదాము.

### ఇండియా - స్వాతంత్ర్యోద్యోమం

డా॥ బి.ఆర్. అంబేద్కర్ స్వాతంత్ర్యోద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొనలేదు. ఆయన కేవలం స్వాతంత్ర్యోద్యమ కాలంలో షెడ్యూల్డు కులాల హక్కుల కోసం కృషి చేసాడే తప్ప స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనలేదు అని కొందరు పిడి వాదులు, కులం పేరుతో వాదించే మేధావులు చెపుతుంటారు. అది చాల విరుద్ధమైనది. ఎందుకంటే కేవలం కొందరు పని గట్టుకొని అంబేద్కర్ న్యాయకత్వాన్ని, ఆయన పేరు ప్రఖ్యాతులను ప్రబలకుండా చేయడానికి అగ్రవర్ణ మేధావులు చేసిన కుట్ర అని చెప్పకతప్పదు.

డా॥ బి.ఆర్. అంబేద్కర్ మహాత్మాజ్యోతిభా పూలే, బాబా గోవింద రానడే మొదలు పెట్టి విడచి పెట్టిన సాంఘిక సంస్కరణలు విద్య, సమానత్వం అందరిసొత్తు అనే భావన, చాటిన అభిప్రాయాలను తీసుకొని అంబేద్కర్ కొనసాగించారు. మహాత్మాజ్యోతిభా పూలే తక్కువ. కులాలక్కూడ విద్య అవసరం అన్నారు. శుద్ధీకరణ, నిమ్న జాతులకు, బలహీన వర్గాల కొరకు విద్యాలయాలు స్థాపించి ప్రభోదించారు. అదే రీతిలో అసంఖ్యాకులైన తన జాతీయులు, కార్మికులు, మహిళల కోసం పాఠశాలలు, ఉన్నత విద్యావకాశాలకు కృషి చేసిన మహానుభావుడు అంబేద్కర్. రాజారామమోహనరాయ్ ప్రారంభించిన సతీ సహగమనం, వితంతు వివాహ ఉద్యమాలు కేవలం ఉన్నత వర్గాల వారిని ఉద్ధరించాడానికే. అవి ముఖ్యంగా బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులలో ఉన్న సతీ సహగమనం, ముండమోపు తనం లేకుండా ఉండటానికి ఉద్యమం నడిపితే, అంబేద్కర్ ఆనాటి సమాజంలోని సాంఘిక దురాచారాలైన దేవాలయ ప్రవేశం, చెరువులు, బావులు అందరు వాడుకోవచ్చు. అంటరానితనం మొదలైన పీడిత ప్రజల హక్కుల కోసం పోరాడాడే తప్ప ఎన్నడూ తను దేశ స్వాతంత్ర్యానికి జరుగుతున్న ఉద్యమానికి గాను కృషిని కించిత్తు వ్యతిరేకించలేదు.

### ఐక్యత

బ్రిటీషు ప్రతినిధియైన జాన్‌స్ట్రాచే 1888 లో "ఇండియా అనేది నేడు కాదు ఎప్పటికీ ఏర్పడదు..... ఐరోపా ఆలోచనలు, అధర్మాలకు తగిన విధంగా మత, సాంఘిక, రాజకీయ, భౌతిక ఐక్యతలు ఏర్పడవు" అంటారు.

దీనికి జవహర్‌లాల్ నెహ్రూ మన చరిత్ర అంతా చూసిన మనం ఐక్యతతో కొనసాగాము. అది వెంటాడి కొనసాగించే కల వంటిది. ఆ కల ఐక్యత ఎల్లకాలం కొనసాగుతుందంటారు. అది నిజమైన కల. దానినే డాక్టర్ అంబేద్కర్ తను రాజ్యాగ సభలో చేసిన ప్రసంగాలలో ఇంకా ప్రత్యక్షంగా చెప్పారు. ఇండియా ఒకటే, ఇదంతా ఐక్యతతో కూడిన మొత్తం ఇండియాయే. ఆ ప్రసంగంలో ఇట్లా హెచ్చరించారు కూడాను "నేను నమ్మేది. భావించేది నా అభిప్రాయం మనమందరం ఒకజాతి. అది నిజమవడానికే మనమందరం గొప్ప కృషి సల్పుతున్నాము. ఎన్నో వందల కులాలతో కూడిన ఇండియా ఒక జాతి ఎట్లా అవుతుందనేది ప్రశ్న? వెంటనే మనకు స్ఫురణ కొచ్చేది ఇంకా మనమందరం ఒక జాతిగా ఏర్పడలేద" ని అంటారు సాంఘిక, మనోతత్వంగా జాతిగా ఏర్పడలేదు అది క్లిష్టమైనది అంటారు.

సాంఘిక, మనోతత్వంగా జాతిగా ఏర్పడాలి. దానికి కావలసిన ఇంటా, బయట విషయాలను బైటికి రాకుండా జాతి మొత్తం కూడా తీవ్రంగా ఆలోచించి ఆ 'జాతీయత' అనే లక్ష్యాన్ని సాధించడాని కృషి సల్పవలయును. అందుకే నెహ్రూ, డాక్టర్ అంబేద్కర్ ఇంకా ఆలోచన చేయగలిగిన ప్రతి ఇండియన్ కూడా ఇండియా ఒకటే, అది ముందు ముందు ఒకటిగానే ఉంటుంది. ఏకత్వంను సాధించుటకు ప్రతి భారతీయుడు కష్టించి, పనిచేసి, ఆ ఏకతను కాపాడుకొవలసిన బాధ్యత ప్రతి భారతీయ పౌరునిపై ఉందంటారు.

నేడు మనం గమనించవలసిన అంశం ఏమంటే ఏడు పంచవర్ష ప్రణాళికలు గడిచాయి, ఏడు సాధారణ ఎన్నికలు జరిగాయి. 42 సంవత్సరాలుగా భారతదేశం మనుగడను కొనసాగిస్తుంది. ఇంకా జాతీయ ఐక్యతనేది ప్రాథమిక సమస్యగానే మిగిలింది. క్లిష్ట సమయాలలో జాతీయ ఐక్యత, రక్షణకు భంగం కలిగినట్లే ఉంటుంది. 40 సంవత్సరాల చరిత్రలో భారత ఉపఖండం రెండుసార్లు విభజించబడింది. అయినా ఇండియా తన ఉనికి, ఉన్నత స్థితిని కొనసాగించుతుందంటే మనజాతి ఐక్యత పునాదులు ఎంతగట్టియో విదితమవుతుంది.

### డాక్టర్ అంబేద్కర్ - రాజ్యాంగం - ఐక్యత

డాక్టర్ అంబేద్కర్ రాజ్యాంగ సభలో చేసిన ప్రసంగాలను గనుక పరిశోధించినట్లయితే ఆయన దేశభక్తి, ముందుచూపు ద్యోతకమవుతుంది. అంబేద్కర్ ఇండియాలో గల భిన్న కుల, మత, సంస్కృతులను కొనసాగిస్తూ దేశ ఐక్యతను కొనసాగించాలంటే బలమైన కేంద్రం ఉండాలంటారు. బలమైన కేంద్రం ఉంటేనే అన్ని వర్గాల, కులాల ప్రయోజనాలు కాపాడబడతాయి. లేనియెడల విచ్ఛిన్నకర శక్తులు తమ అవకాశవాదను వినియోగించుకొని బయటపడే అవకాశం ఉందంటారు. అంబేద్కర్ రచించిన స్టేట్స్ అండ్ మైనారిటీస్ అనే పుస్తకంలో తను ఎందుకు బలమైన కేంద్రం కావాలో క్షుణ్ణంగా వివరించారు. వాటిలో ముఖ్యంగా సుప్రీమ్‌కోర్టు, ఎలక్షన్ కమీషన్, పబ్లిక్ సర్వీసు కమీషన్, న్యాయ కమీషన్, ప్రెస్‌కౌన్సిల్, రక్షణ దళాలు, రాష్ట్రాలలో ఉండే గవర్నర్ పదవులు పేర్కొనవచ్చును. అట్లానే నెహ్రూ నియమించిన కార్యనిర్వాహక విభాగం అయిన "ప్రణాళికా సంఘం" వలన దేశ ఐక్యత చెక్కు చెదరకుండా కొనసాగుతుందని చెప్పవచ్చును.

1971 యుద్ధంలో ఢాకా సైన్యం ఇండియన్ లిబరేషన్ ఫోర్సెస్ చేతిలో లొంగిపోయినప్పుడు ప్రధానమంత్రి చౌ-ఎన్-లై ఒక ప్రకటన గావించాడు. ఇండియా సైన్యాల చేతుల్లో ఢాకా లొంగిపోవడం, ఇండియా విజయం సాధించడమనేది జయం కాదు. ఉపఖండం ముక్క ముక్కలుగా అవ్వడానికి ఆరంభమైనదని హెచ్చరించాడు. అట్లాంటి హెచ్చరికలను అన్నింటిని అధిగమించి ప్రపంచ దేశాలలో అగ్రరాజ్యాల మధ్య గొప్పదేశంగా కొనసాగుతోందంటే ఇండియా ఐక్యతకు మచ్చుతునకని చెప్పవచ్చును. నేటివరకు దేశంలో జరిగిన వివిధ రంగాలలో సాధించిన ప్రగతే దీనికి తార్కాణం.

1974 లో మిలోవన్ డిజిలస్, భవిష్యత్తు గూర్చి అధ్యయనం "క్రీ.శ. 2024 లలో ప్రపంచం" లో ఇలా రాసారు. నాకు ఇండియా అంటే ఎంతో సానుభూతి ఉంది, కాని ముందు ముందు ఇండియా ఒకటిగా ఉంటుంది. అనేది నాకు నమ్మకం లేదంటాడు. నేటి ప్రాంతీయ భాషా విభాగాలు క్రమంగా స్వాతంత్ర్యం ప్రకటించుకొంటాయి. దక్షిణ - పశ్చిమ, తూర్పు ప్రాంతాలు తమను స్వాతంత్ర్యంగా ప్రకటించుకుంటాయి అంటాడు. డిజిలాస్ చానా భవిష్యత్తును కూడ చెప్పాడు. చైనా అవుటర్ మంగోలియాను కలుపుకొని, సైబరియా, బైకల్, సోవియట్ రష్యాలు విచ్ఛిన్నమవుతాయి అంటాడు. కాని జవహర్‌లాల్ నెహ్రూ విశాల భవిష్య దృక్పథం చూచినట్లయితే ఇండియా ఐక్యత, బలం అనేవి జాతీయ కాంగ్రెస్ వ్యవస్థ యొక్క ఐక్యతపై ఆధారపడి ఉంటుందంటారు. కాంగ్రెస్ బలహీనపడినట్లయితే లేదా విభజించబడితే దాని శక్తి సామర్థ్యాలన్నియు విభజించడానికి దోహదపడగలవంటాడు. అదే డాక్టర్ అంబేద్కర్ పార్లమెంటరీ ప్రభుత్వ పద్ధతిలో, ప్రాంతీయ, ఉపప్రాంతీయ పార్టీలతో కొనసాగుతూనే ఉంటుందంటారు. అంటే నెహ్రూ, అంబేద్కర్‌లు ఇండియా భవిష్యత్తును ముందే ఊహించారని చెప్పవచ్చును. ఎవరు ఏమన్నా ఇండియా ఐక్యతగా కొనసాగుతుంది. ఎంతో మంది విదేశీయులు వచ్చి వెళ్లిన చెక్కుచెదరనిది మన జాతీయ సంస్కృతి.

ఇట్లా చూస్తూపోతే మన చరిత్రలో ఎన్నో ఘట్టాలను, అంశాలను తీసుకొనవచ్చును. అంబేద్కర్ జాతీయ వాది అని గుర్తించడానికి ఈ సమాజానికి 40 సంవత్సరాలు పట్టిందంటే ఆశ్చర్యం కాదా ! ఏది ఏమైన భారత ప్రభుత్వం అంబేద్కర్ సేవలను, ఆయన చేసిన పద్ధతులను గుర్తించి 'భారతరత్న' యివ్వడం మనం మందరం హర్షించదగ్గ విషయం. ఆయన సాగించిన కృషిని మనమందరం ముందుకు తీసుకొని పోతాము అని ఆయన ప్రేరణలను పొందుచు ముందుకు నడుద్దాం.

**- సి.ఎం.పి**

**ప్రపంచ వ్యాప్తంగా మానవాళికి కాలుష్యం తీరని సమస్యగా పరిణమించింది. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా కాలుష్యాన్ని నియంత్రించేందుకు ఆయా ప్రభుత్వాలు, కార్పోరేటు సంస్థలు, ప్రభుత్వేతర సంస్థలు, ఎన్.జి.ఓ లు పలు విధాలుగా కృషి చేస్తున్నాయి. ముఖ్యంగా కాలుష్య నగరాలులో, పట్టణాలలో నివారించడానికి పలు చర్యలు తీసుకుంటున్నారు. కాని అవి కేవలం కొద్ది ప్రాంతాలకే పరిమితంగా ఉన్నాయి. నేడు కాలుష్యం పారిశ్రామిక వాడల్లోను, సెజ్‌ల చుట్టు పక్కల విపరీతంగా ఉంది.**

ఈ కాలుష్యం వలన గాలి, నీరు, కలుషితమై సామాన్య ప్రజలను నానా ఇబ్బందులకు గురిచేస్తుంది. ఆ ఇబ్బందులను తొలగించేందుకు చెట్లు నాటడం, పచ్చదనాన్ని పెంపొందించేందుకు స్థానిక సంస్థలు, మున్సిపాలిటీలు, నగర పాలక సంస్థలు తగు చర్యలు తీసుకొంటున్నాయి. వాటిని మరింతగా పెంచి ప్రజలను కాలుష్యం బారిన పడకుండా చూడవలసిన బాధ్యత ఎంతో ఉంది.



# కాలుష్య నియంత్రణ - పాటించవలసిన అంశాలు

ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్‌లోని తెలంగాణ జిల్లాలోని నల్గొండ, మహబూబ్‌నగర్, రంగారెడ్డి జిల్లాల్లోని కొంత భాగంలో భూగర్భజలాలు కలుషితమై ప్రజలను అనారోగ్యానికి గురి చేస్తున్నాయి.

కాలుష్యం వలన శ్వాసకోశ వ్యాధులు, ఎముకలు డిపార్మేషన్ కావడం, ఉబ్బసం, రక్తలేమితనం లాంటి ఎన్నో వ్యాధుల బారిన పడి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. వీటిని నివారించేందుకు ఆసుపత్రులలో ఐరన్ బిళ్ళలు పంపిణి, ఎంటీ బయోటిక్స్ గోలీలను పంచి పెట్టినా అవి కేవలం తాత్కాలిక ఉపశమనానికే తప్ప శాశ్వత పరిష్కారాని సరిపోవడం లేదు.

ఈ నేపథ్యంలో ప్రభుత్వాలు శాశ్వత కాలుష్య నియంత్రణకు చర్యలు తీసుకొనవలసి ఉంది. అదే విధంగా గ్యాస్ ఉత్పత్తి కేంద్రాలు కె.జి. బేసిన్ చుట్టు పక్కల ప్రాంతాలలో ఎంతో కాలుష్యానికి గురిచేస్తుంది. బంగాళాఖాతం తీరప్రాంతాలలో కూడా కాలుష్యం ఎక్కువగా ఉంది. దీని నివారించేందుకు ఓ.ఎన్.జి.సి.తో పాటు రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు సహాయ సహకారాలతో ఎన్నో నివారణ కార్యక్రమాల ను చేస్తున్నారు.

ఏమి చేసిన సామాన్యునికి ఉపశమనం కలిగే విధంగా చర్యలు చేపట్టి ఆయా పారిశ్రామిక వాడల శివారు గ్రామాలను కాలుష్య కోరల నుండి తప్పించాలి. అందుకు చిత్తశుద్ధితో పని చేసే యంత్రాంగంతో పాటు, పట్టుదల, కృషితో చేసి కాలుష్యాన్ని నివారించవలసిన అవసరం ఎంతో ఉంది.

*- సి.ఎం.వి.*

## ఓటు

దేశం యిచ్చిన హక్కు
పౌరుల చేతుల్లో
బలమైన ఆయుధం
అవిద్య ఓటుకు
అడ్డురాదు
స్త్రీ పురుష బేధం
లేదు

ధనిక పేద తేడాలేదు
పద్దెనిమిది సంవత్సరాలు
నిండిన ప్రతివారికి
ఇవ్వబడింది.
ఓటును అమ్ముకోకు
సారాకు తాకట్టు పెట్టకు

డబ్బుకు దాసోహాం అనకు
నిజాయితీగా
ఓటు వెయ్యి
నీ దేశ భవిష్యత్తును
నీవే నిర్ణయించు
అదే ప్రజాస్వామ్య
విజయరహస్యం
ఓటు హక్కు !

*- కె.వి.*

# భారత దేశంలో ఎన్నికల సంస్కరణలు

## - ఎన్నికల కమీషన్




**భారత దేశ ఎన్నికల చరిత్రలో ఎన్నో నూతన సంస్కరణలను ప్రవేశ పెట్టింది. ఎందుకంటే 15వ సార్వత్రిక ఎన్నికల వరకు ఏ ఎన్నికలలో కూడ మొత్తం ఓటింగు నందు 50% మంది పాల్గొన లేదు ఆ ఓటింగ్‌లో పాల్గొనే ఓటర్ల శాతం పెంచేందుకు ఎన్నికల కమీషన్ పలుచర్యలు తీసుకొంది. వాటిలో ముఖ్యంగా ఓట్లు నమోదు చేసుకొనే అవకాశంను ఎక్కువ చేసింది. క్రొత్త ఓటర్లు నమోదుకు అవకాశంను పెంచింది. ఎన్నికల తేది మొదలయ్యే వరకు కూడ క్రొత్త ఓటర్లు నమోదుకు అవకాశం కల్పించింది. అదే రీతిలో ఓటర్ల సౌకర్యం కొరకు 2 కి. లో.మీ. పరిధిలో ఓటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. అదే విధంగా ఓటర్ల సంఖ్యను పెంచడమేగాక, సదుపాయాలను పెంచారు.**

ఎన్నికలలో ఎక్కువ మంది ఓటర్లు అధికంగా పాల్గొనేందుకు రోజువారి కాల పరిమితిని పెంచారు. ఉదయం 7 గంటల నుండి సాయంకాలం 5.00 గంటలకు ఉండేది. ఆ సమయంను 6/7 గంటల వరకు పెంచారు. ఇందువలన మరి కొంతమంది ఓటర్లు ఓటు వేసేందుకు అవకాశం కల్పించారు. ఎన్నికల కమీషన్. అదేరీతిలో ఓటర్లకు కార్డు ఆఖరి వరకు అంటే నెలరోజుల ముందు వరకు ఇచ్చేందుకు అవకాశం కల్పించారు. అంటే ఈ నూతన తీరులు దేశంలో 81.4 మిలియన్ల) 81 కోట్ల 40 లక్షల మంది ఓటర్లలో అధిక శాతం పాల్గొనేందుకు వెసులుబాటు కల్పించడం అంటే నూతన పంథాను అనుసరించడం అని చెప్పవచ్చు.

సాధారణ ఎన్నికల ఖర్చుల పరిమితిన కూడ పెంచారు. ఎం.పి. ఎన్నికల ఖర్చు 70 లక్షలు రూపాయలు, ఎం.ఎల్.ఎ. ఎన్నికలకు రూ.50 లక్షల రూపాయల పరిమితిగా చేశారు.

ఎన్నికల కమీషన్ పలు ఎన్నికల కేంద్రాలను ఏర్పాటు చేశారు. మహిళా ఓటర్లకు ఎన్నికల కేంద్రాల వద్ద మంచి నీరు, బాత్‌రూమ్ సదుపాయాలను కూడ ఏర్పాటు చేశారు. ప్రతిరోజు, అభ్యర్థులు కర్చు చేసే లెక్కలను అంచనా వేసేందుకు ఆర్థిక పర్యవేక్షకులను నియమించారు.

గతంలో ఎవరి ఓటు ఏ కేంద్రమందు రిజస్టరయింది అనేది పార్టీల ప్రతినిధులు చిన్న స్లిప్‌ల మీద వ్రాసి ఇంటింటా పంచి యిచ్చేవారు. ఇప్పుడు ఎలక్షన్ కమీషన్ ప్రతినిధులే అధికారికంగా ఇంటింటా పంచడం జరుగుతుందని రాష్ట్ర ఎన్నికల కమీషన్ ఒక పత్రికా ప్రకటనలో తెలిపింది. ఇది ఓటు వేయని వారికి మరింత వ్యక్తి గత ప్రోత్సహంను కల్పించెందుకు ఉపయోగపడుతుందని చెప్ప వచ్చును.

దేశమంతట ఇ.వి.ఎం. ల వాడకంను ఉపయోగించుతున్నారు. ఈ సాధరణ ఎన్నికల ప్రత్యేకత ఏమంటే ఓటరుకు పోటీ చేసే ఏ అభ్యర్థి నచ్చనియెడల ఆ అభ్యర్థినాకు పోటీ చేసే అభ్యుర్థులలో ఎవరు నచ్చలేదు అని తెలుపుతు ఇ.వి.ఎం.లోని ప్రత్యేక బటన్ నోటాను నొక్క వచ్చును. ఈ ఎన్ఓటిఎ ను మొదటి సారిగా రాజ్య సభసభ్యుల ఎంపికలో వాడడం జరిగింది. ఇపుడు సాధరణ ఎన్నికలలో వాడడం జరుగుతుంది. కనుక అభ్యర్థులు పోటీకి నిలబడిన వారు నచ్చకపోయిన ఓటింగ్‌లో పాల్గొనవచ్చును. ఇది చాల ప్రత్యేకతను సంతరించుకొంది. ఈ సంస్కరణల వల్ల మొత్తం ఓటింగ్‌లో పాల్గొనే వారి శాతం పెరుగుతుందని ఆశించవచ్చును.

**- సి.ఎం.పి.**

# గ్రామపంచాయతీల ప్రణాళికలు

**అభివృద్ధి అంటే కేవలం రోడ్డు, భవనాలు వంటి మౌలిక సదుపాయాలు, ప్రజలందరికి కనీస అవసరాలు, సామాజిక అవసరాలు తీర్చడమే కాకుండా ప్రజల జీవన ప్రమాణాలు నిరంతరం పెరిగేలా చేయడమే నిజమైన అభివృద్ధి అవుతుంది.**

**అభివృద్ధి :**

- ఆహారం, ఆరోగ్యం, విద్య అందరికి లభించాలి.
- జీవన ప్రమాణం పెరగాలంటే వారి ఆదాయం పెరగాలి.
- జీవన ప్రమాణాల పెరుగుదలకు, అభివృద్ధికి కీలకమైన సంబంధం ఉంది.
- ఉపాధి అవకాశాలు అందరికీ అందుబాటులో ఉండాలి.
- వనరులన్నీ అందరికీ అందుబాటులో ఉండాలి.
- నిర్ణయాధికారం ప్రజల చేతుల్లో ఉండాలి.
- లింగ, వర్గ, కుల మత వివక్ష ఉండకూడదు.
- బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలి.
- బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన.

"మిలీనియమ్ డెవలప్‌మెంట్ గోల్స్" అయిన ఆకలి మరియు దారిద్ర్య నిర్మూలన, సార్వత్రిక ప్రాథమిక విద్య సాధికారికతను సాధించి, లింగ వివక్షతను, శిశు మరణాలను తగ్గించుట, తల్లుల ఆరోగ్యము, ప్రజారోగ్యము, పర్యావరణ పరిరక్షణ లాంటివి సాధించినపుడు మరియు వలస కూలీలు లేకుండా బాల కార్మికులు లేకుండా అందరికి మంచి పోషక విలువతో కూడిన ఆహారము లభించినపుడే మనం అభివృద్ధి సాధించినట్టు. ఈ అభివృద్ధి సాధించడానికి ఒక చక్కటి కార్యాచరణ ప్రణాళిక అవసరం.

### ప్రణాళిక అంటే ఏమిటి ?

ప్రణాళిక ఒక నిరంతర ప్రక్రియ, ప్రాధాన్య ప్రాతిపదికగా ప్రజల అవసరాలను తీర్చడానికి అవసరమైన కాలాన్ని, వనరులను నిర్ణయించుకోవడాన్నే ప్రణాళికగా చెప్పవచ్చును. అలాగే ఆశించిన లక్ష్యం సాధనలో అవలంబించబోయే మార్గాల స్పష్టీకరణను కూడా ప్రణాళిక అనవచ్చును. అయితే ప్రజల అవసరాలు, గ్రామ సమస్యలు అన్నీ సమ్మిళితం అయినప్పుడే మంచి ప్రణాళిక రూపుదిద్దుకుంటుంది. అందువల్ల అట్టడుగు స్థాయిలో ప్రణాళిక రచన చేసేటప్పుడు ప్రజలను ఖచ్ఛితంగా భాగస్వాములను చెయ్యాలి. దేశంలోని సుమారు 6 లక్షల గ్రామ పంచాయతీలలో ప్రణాళికలు మరియు ఆర్థిక విధానాలు ప్రజల యొక్క పూర్తి భాగస్వామ్యంతో తయారు కాబడి వారి యొక్క నిర్ణయాలను గ్రామ, మండల, జిల్లా ప్రణాళికలో అంతర్భాగం చేసినప్పుడే, దేశ, రాష్ట్ర ఆర్థిక విధానాలు ప్రజల నిర్ణయాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ విధంగా చేయనట్లైతే సమాజంలో ఏదో ఒక వర్గానికి మాత్రమే లబ్ధి చేకూరుతుంది. కాబట్టి ప్రణాళిక రూపకల్పనలో ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి.

### ప్రణాళికల తయారీ - ప్రజల భాగస్వామ్యం

పరిపాలనలో, అభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం యొక్క ఆవశ్యకతను గుర్తించిన ప్రభుత్వాలు 1993వ సంవత్సరంలో 73 మరియు 74 రాజ్యాంగ సవరణలకు శ్రీకారం చుట్టాయి. ఈ సవరణల ద్వారా నిధులు, విధులు, అధికారాలను బదలాయించడంతో పాటు ప్రజలు అధికంగా పాల్గొనే విధంగా గ్రామసభకు మరిన్ని అధికారాలను ఇవ్వడంతో పాటు గ్రామ అవసరాలు, ప్రజల సమస్యలు, గ్రామాభివృద్ధికి అవసరమైన భాగస్వామ్య సమీకృత ప్రణాళికలు అన్ని నిర్ణయాలు గ్రామసభలోనే తీసుకోవాలని నొక్కి చెప్పటం జరిగింది. ఈ చట్టాల ద్వారా ప్రతి స్థాయిలోని పంచాయతీరాజ్ సంస్థలతో పాటు, పట్టణ స్థానిక సంస్థలు కూడా తమ స్థాయిలో ప్రణాళికలు తయారు చేసి జిల్లా స్థాయిలో వీటన్నింటినీ సమీకృతం చేసి అమలు చేయవలసిన బాధ్యతను జిల్లా ప్రణాళికా కమిటీలకు అప్పగిస్తూ వాటిని నియమించటం జరిగింది.

ఇందులో భాగంగా మన రాష్ట్రంలో అన్ని జిల్లాలలో పటిష్టమైన జిల్లా ప్రణాళిక కమిటీలను ఏర్పరచి అభివృద్ధి ప్రణాళికా రచనకు పునాదులు వేయడం జరిగింది. ఇందుకు సంబంధించిన అధికారాలను కూడా బదలాయించడం జరిగింది.

### జిల్లా ప్రణాళికా కమిటీ చట్టం, 2005

73వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 243 జి(ఎ.బి) ద్వారా దేశంలో పంచాయతీరాజ్ సంస్థలు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి, సామాజిక న్యాయం సాధించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేసి అమలు చేసే బాధ్యతను అప్పగిస్తూ రాజ్యాంగ బద్ధతను కల్పించింది.

74వ రాజ్యాంగ సవరణ ప్రకారం ఆర్టికల్ 243 జెడ్(డి) ద్వారా ప్రతి జిల్లాలో ప్రణాళికా కమిటీలను ఏర్పాటు చేసి ప్రణాళికా రచనను చేపట్టవలసినదిగా తెలియజేయడం జరిగింది. ఈ సవరణ ప్రకారం 2003 సం॥లో రాష్ట్ర ప్రభుత్వం చేసిన ఆర్డినెన్స్‌కు కొన్ని మార్పులు, చేర్పులతో ఆంధ్రప్రదేశ్ జిల్లా ప్రణాళికా కమిటీల చట్టం 2005 ను ప్రవేశ పెట్టింది.

### జిల్లా ప్రణాళిక కమిటి స్వరూపం

ఎక్స్ అఫీషియో ఛైర్ పర్సన్ - జిల్లా పరిషత్ ఛైర్మన్

↓

మెంబర్ సెక్రటరీ - జిల్లా కలెక్టర్

| నామినేట్ చేయబడేవారు | ఎన్నుకోబడే వారు | శాశ్వత ఆహ్వానితులు జిల్లా |
|---|---|---|
| 4 సభ్యులు | 24 సభ్యులు | చెందిన యం.పి.లు |
| | | యం.ఎల్.ఏ.లు |
| (ఏ) అల్ప సంఖ్యాక వర్గాల నుండి -1 | | మున్సిపాలిటీ ఛైర్మన్లు |
| (బి) సంబంధిత అంశాల నిపుణులు - 3 | | మరియు కార్పోరేషన్ల |
| | | మేయర్లు |

శాశ్వత ఆహ్వానితులు మినహా మొత్తం సభ్యుల సంఖ్య = 30

### జిల్లా ప్రణాళికా కమిటీ విధులు

ఈ చట్టం ద్వారా ఏర్పాటు కాబడిన జిల్లా ప్రణాళికా కమిటీలు ఈ దిగువ విధులను నిర్వహించాలి.

- జిల్లాలోని ప్రతి గ్రామ పంచాయితీ / మండల పరిషత్ / జిల్లా పరిషత్ / నగర పంచాయితీ / మున్సిపాలిటీ మున్సిపల్ కార్పొరేషన్ ప్రతి ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన అభివృద్ధి ప్రణాళికలను తయారు చేసే విధంగా చేయడమే కాకుండా వాటన్నింటినీ జిల్లా అభివృద్ధి ప్రణాళికలో పొందుపరిచి, తదుపరి రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించాలి.
- తయారు చేయబడిన అభివృద్ధి ప్రణాళికల అమలులో, సాధించిన లక్ష్యాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ వుండాలి.
- సామాజిక, ఆర్థిక మరియు ఇతర రంగాలకు సంబంధించిన ముసాయిదా పంచవర్ష ప్రణాళికలను రూపొందించాలి.
- సమయానుసారంగా ప్రభుత్వం జారీ చేసిన నియమ, నిబంధనలపై తగిన సిఫారసులను చేయాలి.
- జిల్లా ప్రణాళికా కమిటి ఛైర్‌పర్సన్ అధ్యక్షతన కనీసం ప్రతి మూడు నెలల కొకసారైనా సమావేశాలన్ని ఏర్పాటు చేసి అన్ని స్థాయిలలో ప్రణాళిక అమలు తీరును సమీక్షించాలి.

**సబ్ కమిటీలు :**

జిల్లా ప్రణాళిక తయారు చేయడంలో వివిధ రంగాలు, వర్గాలు, స్థాయిలకు సంబంధించిన అన్ని అంశాలను, అవసరాలను క్రోడీకరించడానికి, జిల్లా ప్రణాళికా కమిటీ 5 నుండి 6 గురు డి.పి.సి. సభ్యులతో వివిధ క్షేత్ర విభాగాల నుండి నిపుణులైన వారితో దిగువ సబ్ కమిటీలను ఏర్పాటు చేయాలి.

- మానవ వనరుల అభివృద్ధి కమిటీ - ప్రాథమిక మరియు ఉన్నత విద్య, ప్రాథమిక ఆరోగ్యం.
- సహజ వనరుల సంరక్షణ కమిటీ - చిన్న నీటి పారుదల, వాటర్ షెడ్, పోరంబోకు స్థలాల వినియోగం, భూసార సంరక్షణ, నిరుపేదలకిచ్చిన భూమి అభివృద్ధి, వ్యవసాయం, పశుపోషణ, మత్స్య, కోళ్ళ పరిశ్రమ, సామాజిక వనసంరక్షణ.
- మౌలిక సదుపాయాల అభివృద్ధి - రోడ్లు, భవనాలు, వీధి దీపాలు, విద్యుదీకరణ, మార్కెట్లు, మంచినీటి సరఫరా, పారిశుద్ధ్యం, కంప్యూటరీకరణ, మురికివాడల, ఇళ్ళ సమీకృత అభివృద్ధి, పార్కులు, ఆటస్థలాలు.
- పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పనా కార్యక్రమాలు - పేదరిక నిర్మూలన మరియు ఉపాధి కల్పనా కార్యక్రమాలు, స్వయం ఉపాధి, వేతన ఉపాధి జీవనోపాధుల హామీ, యస్.హెచ్.జి. మరియు బ్యాంకు రుణాల బలోపేతం.
- సామాజిక, కుటుంబ సంక్షేమం - పౌరసరఫరా వ్యవస్థ, పింఛన్లు, వసతి గృహాలు, యస్.టి., యస్.సి. సంక్షేమం, మహిళా, శిశు సంక్షేమం, శారీరక, మానసిక వికలాంగుల సంక్షేమం
- ఘన వ్యర్థాల నిర్వహణ - చెత్తను వేరు పరుచుట, చెత్త సేకరణ విధానం, నిల్వ మరియు తరలింపు, ఘన వ్యర్థాల తయారీ, చెత్తను సురక్షితంగా పారవేయుట, ఘన వ్యర్థాల నిర్వహణ ఇతరులకు అప్పగించుట.

ఈ సబ్ కమిటీలు క్షేత్ర, వర్గ స్థాయి విభాగాలకు సంబంధించిన విజన్ డాక్యుమెంట్ మరియు వివిధ అంశాల విశ్లేషణా నివేదిక తయారు చేసి జిల్లా ప్రణాళిక కమిటీకి నిర్దేశించిన సమయం లోపల సమర్పించాలి. అంతేకాకుండా జిల్లా ప్రణాళిక లక్ష్యాలను, ప్రాధాన్యతా రంగాలను నిర్ణయించడంలో తమ వంతు సహకారాన్ని అందించటమే కాకుండా ప్రజల ఆశయాలకు, ఆకాంక్షలకు, నిర్ణయాలకు అనుగుణంగా పనిచేయాలి.

### జిల్లా ప్రణాళిక స్థాయిలు

| | | |
|---|---|---|
| జిల్లా ప్రణాళిక కమిటి | - | తుది ఆమోదం |
| జిల్లా స్థాయి ప్రణాళిక | - | జిల్లా ప్రణాళిక |
| | - | మున్సిపాలిటీలు, కార్పోరేషన్ల ప్రణాళికల క్రోడీకరణ |
| | - | మండల ప్రజా పరిషత్ ప్రణాళికల క్రోడీకరణ |
| మండల స్థాయి ప్రణాళిక | - | మండల ప్రణాళిక |
| | | గ్రామ ప్రణాళికల క్రోడీకరణ |
| గ్రామ స్థాయి ప్రణాళిక | - | సూక్ష్మ ప్రణాళిక |

## గ్రామస్థాయి ప్రణాళిక రచనలోని దశలు

మొదటి గ్రామసభ నిర్వహణ - లక్ష్యాలను ప్రజలకు వివరించుట

↓

వార్డుల వారిగా సమావేశాలు:

↓

సమస్యలు గుర్తించుట

↓

వనరుల గుర్తింపు - పరిష్కారములు కనుగొనుట

↓

రెండవ గ్రామసభ

↓

సమస్యల విశ్లేషణ

↓

పనుల ప్రాధాన్యత నిర్ణయం - వనరులు సమకూర్చుకొనుట

↓

సాంకేతిక నిపుణులతో సమావేశాలు

↓

గ్రామ పంచాయితీ సమావేశము - గ్రామసభ ఆమోదం

↓

మం:ప్ర:పరిషత్‌కు సమర్పించుట

↓

ఆమోదం


↓

అమలు, పర్యవేక్షణ మూల్యాంకనం

## గ్రామ పంచాయితీలో ప్రణాళిక ప్రక్రియ

గ్రామపంచాయితీ ప్రణాళిక ప్రకియ ఈ క్రింది చర్యలతో కూడి వుంది.

- గ్రామ పంచాయితీలు అప్పటికే తయారు చేసిన లేదా అదే సమయంలో గ్రామ సభలలో చర్చించిన విజన్ (దార్శనికపత్రం) ఆధారంగా గ్రామ, వార్డు సభల ద్వారా సమస్యలను గుర్తించడం.
- గ్రామ పంచాయితీల స్థాయీ కమిటీలు, కార్యనిర్వాహక బృందాల ద్వారా సమస్యలకు పరిష్కారాలను నిర్ధారించడం.
- గ్రామపంచాయితీల స్థాయీ కమిటీల ద్వారా పరిష్కారాలలో ప్రాధాన్యతలను, నిధుల కేటాయింపులను నిర్ధారించడం. వాటి ఆదారంగా మొదట ముసాయిదా గ్రామప్రణాళిక తయారీ
- రెండో గ్రామసభ సమావేశంలో ముసాయిదా ప్రణాళిక పున:పరిశీలన
- స్థాయీ కమిటీలు / కార్యనిర్వాహక సమితి ద్వారా వివిధ రంగాల ప్రణాళికల తయారీ.
- గ్రామ పంచాయితీ సర్వసభ్య సమావేశంలో గ్రామ పంచాయతీ ప్రణాళికను ఖరారు చేయడం




## గ్రామ సభ ద్వారా సమస్యల గుర్తింపు

ప్రణాళిక వికేంద్రీకరణ ప్రక్రియ గ్రామ, వార్డు సభలతో మొదలవుతుంది. ఇక్కడ ప్రజల సమస్యలను, అభిప్రాయాలను, ప్రాధాన్యతల గురించి వివరంగా తెలుసుకోవడం పై శ్రద్ధ వహించాలి. ఈ దశలో నీటి లభ్యత, ఆరోగ్యం, విద్య మరియు జీవనోపాధుల వంటి విషయాలలో చేపట్టవలసిన కార్యక్రమాల గురించి. వాటి ప్రాధాన్యత క్రమాల గురించి, ఇతర చోట్ల అమలు చేసిన పద్ధతుల గురించి బయటి నుంచి పరిశీలించిన అనుభవాల గురించి ప్రజలకు తగు సూచనలు చేయవచ్చు. ఈ విధంగా 'విజన్' గురించి ప్రజలకు తగిన అవగాహన కల్పించవచ్చును. అ సందర్భంలోనే ప్రణాళికల అమలుకు అందుబాటులో వున్న నిధుల లభ్యత గురించి కూడా గ్రామ పంచాయతీలకు తెలియజేయాలి.

ప్రజల సూచించిన సమస్యలను, ప్రాధాన్యతలను సమగ్రంగా గుర్తించడమే గ్రామ సభలో సంప్రదింపుల మొదటి లక్ష్యం. ప్రజలు ఎంత అధికంగా హాజరై విలువైన అభిప్రాయాలు వెల్లడించారనే అంశంపైనే దీని సఫలత ఆధారపడి వుంది. గ్రామసభలకు అధికారికంగా ప్రజలు హాజరయ్యేందుకు పలు చర్యలు తీసుకోవాలి.

**గ్రామసభ విజయవంతం అవ్వాలంటే ? :**

- సమావేశ తేదీలను తగినంత ముందుగా నిర్ణయించడం.
- నోటిసులను ముద్రించి విస్తృత పంపిణీ చేయడం.
- సమావేశాలకు ప్రజలను ఎక్కువగా సమీకరించేలా / పాల్గొనేలా ప్రోత్సహించడం.
- స్వయం సహాయక (ఎస్‌హెచ్‌జి) బృంద సభ్యులను సమావేశాలను విజయవంతం చేయడానికి వినియోగించుకోవడం.
- జాతీయ సేవ పథకం (ఎన్‌ఎస్‌ఎస్), నెహ్రూ యువకేంద్రాలు (ఎన్‌వైకె), (ఎన్‌సిసి) నేషనల్ కాడెట్ కార్ప్స్, కళాశాల విద్యార్థుల ద్వారా ప్రచారం.
- చర్చల కోసం గ్రామ సభలను చిన్న బృందాలుగా ఏర్పరచడం.

**గ్రామ, వార్డు సభల ద్వారా సమస్యలను గుర్తించడానికి చేపట్టే కార్యక్రమాన్ని ఈ దిగువ బాక్స్‌లో ఇవ్వడమైనది.**

| | | |
|---|---|---|
| గ్రామసభ ప్రతినిధులు, పౌరులు | జిల్లా స్థాయి సమస్యల పరిశీలనలో విశేషాంశాలు దార్శనిక పత్రంలోని ముఖ్యాంశాలు వివరణ | |
| పౌరులు వాలంటీర్లు | ↓ వ్యక్తిగత సంబంధ పనులు / ముఖ్యంగా గ్రామపంచాయితీ / గ్రామం / వార్డులకు సంబంధించిన సమస్యలను పౌరస్పందన ఫారాలలో జనాభిప్రాయాన్ని నమోదు చేయడం | ← 1. లబ్ధిదారు, దారిద్ర్యరేఖకు దిగువన గల పేదల జాబితా పరిశీలన 2. దుర్భర జీవితం గడుపుతన్న వారి వివరాల సేకరణ |
| | ↓ గ్రామసభలో వ్యక్తమైన ప్రాధాన్యతలను అవగాహన చేసుకునేందుకు సమస్యలను ఒకే జాబితాలో క్రోడీకరించడం | |
| | ↓ స్థానిక సమస్యలను వార్డు పటాలలో గుర్తించడం ద్వారా సమస్యలకు స్థానిక ప్రాతినిధ్యం | ← జిల్లా ప్రణాళిక మండలిలో వున్న మొత్తం జిల్లా సమాచార, దత్తాంశ మనరులో వివరాలు చేర్చడం |
| | ↓ సమాచార, దత్తాంశాల నిర్వహణ : జిఐఎన్ అందుబాటులో ఉన్న చోట్లతో సహా గ్రామీణ సమాచార వనరుకు మళ్ళింపు | |
| గ్రామసభ ప్రతినిధులు, పౌరులు | ↓ 1. జిఐఎస్, డాటా గ్రిడ్‌లలో గ్రామసభ సమస్య 2. ప్రాధాన్యతలు వెల్లడైనందున దీనిని మైక్రోవిజన్ లేదా సూక్ష్మ దార్శనిక పత్రంగా పేర్కొనవచ్చు. దీని ద్వారా సమస్యల కీలక జాబితా తెలుస్తుంది. | |

## గామపంచాయితీ స్థాయి కమీటీలు / కార్యనిర్వహక బృందాల ద్వారా పరిష్కారాల నిర్ధారణ

గ్రామసభ సమస్యలను పొందుపరచిన ఏకృకృత పత్రాన్ని విడుదల చేస్తుంది. గ్రామపంచాయతీల ప్రణాళిక ప్రక్రియ తదుపరి చర్యలోల పౌరుల సమస్యలకు పరిష్కారం కనుగొనడానికి ఈ పత్రమే ప్రాతిపదికగా వుంటుంది. పెద్ద పంచాయతీలు గల రాష్ట్రాలలో గ్రామపంచాయితీ స్థాయీ కమిటీలు వివిధ రంగాల వారీగా పరిష్కారాలను నిర్ధారించడం ద్వారా ఇది మరింత నిర్మాణాత్మక కసరత్తు లేదా కార్యాచరణ కాగలదు. పెక్కు రాష్ట్రాల పంచాయతీరాజ్ చట్టాలలో గ్రామపంచాయతీల స్థాయిలో స్థాయి కమిటీల ఏర్పాటుకు నిబంధనలు వీలు కల్పిస్తున్నాయి. అయితే ఆ స్థాయిలో కమిటీలతో మరింత చురుగ్గా పని చేయించాలి.

స్థాయీ కమిటీలలోకి గ్రామసభ సభ్యులను కోఆప్ట్ చేసుకోవడానికి ప్రత్యేక ఆదేశాలు జారీ చేయవచ్చు. కనీసం సమస్యలపై అవగాహన గల 'పౌర సభ్యుడిని', ఆయా నిర్దిష్ట రంగాల్లో సేవలందించే యూనిట్ 'ప్రభుత్వాధికారిని' ఆ స్థానిక స్థాయీ కమిటీలలో సభ్యులుగా చేర్చుకోవాలి. సాంకేతిక నిపుణులు ఈ స్థాయీ కమిటీలకు తోడ్పడవచ్చు. గ్రామపంచాయతీలు చిన్నవిగాను, వాటిలో సభ్యులు బహుకొద్దిమంది వున్న రాష్ట్రాలలో గ్రామసభ సభ్యులు, ప్రజా ప్రతినిధులతో కూడిన తాత్కాలిక కార్యనిర్వాహక బృందాలను ఏర్పాటు చేసుకోవచ్చు.

**స్థాయి కమిటీలు / ఆయా రంగాల కార్యనిర్వాహక బృందాల ద్వారా పరిష్కారాల ప్రాధాన్య క్రమ నిర్ణయం, నిధుల కేటాయింపు :**

రంగాల వారీ పరిష్కారాల జాబితాను పై పేరాలో పేర్కొనడం జరిగింది. ప్రాధాన్యతల నిర్ణయంలో అవి ఉత్పాదకాలుగా పనికొస్తాయి. ఈ కసరత్తులో ఈ క్రింది అంశాలను పరిశీలించవచ్చును.

- పౌరులు సూచించిన సమస్యను ప్రాధాన్యాంశంగా గుర్తిస్తారు.
- పేదలు, అణగారిన వర్గాలు, వికలాంగుల ప్రత్యేకావసరాలను పరిశీలనలోకి తీసుకుంటారు.
- సమస్య పరిష్కరించడానికి అయ్యే ఖర్చు ఎంతో సుమారుగా అంచనా వేస్తారు.
- లభ్యమయ్యే నిధులతో సమస్య పరిష్కారం సాధ్యమా కాదా అనేది నిర్ణయిస్తారు.
- జిల్లా (దార్శనిక ప్రణాళిక) విజన్ ఈ పరిష్కారాన్ని జతచేయడం.
- ఆదాయం (రెవెన్యూ) వచ్చే సామర్థ్యం ఏదైనా వుందా ? ■

# ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

## సంక్షిప్తి

*రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తీకరణ అభియాన్ (ఆర్.జి.పి.ఎస్.ఎ) - గ్రామసభల నిర్వహణ -రాజ్యాంగ (73వ సవరణ) చట్టం క్రింద - పంచాయతీ రాజ్ సంస్థలకు అప్పగించిన 29 అంశాలకు చెందిన కర్తవ్యాల నిర్వహణ / కార్యకలాపాల అమలుకు సంబంధించి క్షేత్రస్థాయి సిబ్బంది అందరూ పాల్గొనడం - ఉత్తర్వులు జారీచేయడమయింది.*

**సాధారణ పరిపాలన (సాధారణ / శాసన మండలి సమన్వయం) శాఖ**

జి.ఓ.ఎం.ఎస్.నెం. 791 తేది : 07-11-2013

ఈ క్రింది వాటిని చదవండి :

1. 4-04-1997 తేదీ గల పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి (పంచాయతీలు.1) శాఖ జి.ఓ.ఎం.ఎస్.నెం. 162
2. హైదరాబాదులోని పి.ఆర్ & ఆర్.ఇ. కమీషనరు నుండి
   20-09-2013, 30-09-2013 తేదీలు గల లేఖ నం. 3806/డి3/2009.

**ఉత్తర్వులు :**

భారత రాజ్యాంగంలోని 243 (ఎ) పరిచ్ఛేదం గ్రామసభకు కొన్ని శాసనబద్ధ అధికారాలను అప్పగించడం ద్వారా గ్రామ సభ సాధికారతకు రాష్ట్ర విధాన మండళ్లకు వీలు కల్పించింది. 1994 ఎ.పి.పి.ఆర్ చట్టంలోని 45.161.192 విభాగం అనుబంధం - 1లో పేర్కొన్నట్లుగా పంచాయతీరాజ్ సంస్థలకు నిర్దిష్ట అధికారాలను అప్పగించాయి.

గ్రామసభ ఒక రాజ్యాంగబద్ధ సంస్థ. స్థానిక పరిపాలన వ్యవస్థలో ప్రజాస్వామిక అధికారానికి కేంద్రబిందువుగా ఉంది. గ్రామీణ అభివృద్ధి, వికేంద్రీకృత ప్రణాళికకు ప్రాతిపదిక యూనిట్‌గా ఉంది. గ్రామంలోని వివిధ అభివృద్ధి కార్యకలాపాలలో ప్రజలు పాల్గొనడానికి, పర్యవేక్షించడానికి, సంబంధిత గ్రామం(లు)కు చెందిన ఏదేని అంశాన్ని ప్రస్తావించడానికి, క్రిందిస్థాయిలో పంచాయితీరాజ్ సంస్థలు. సంబంధిత శాఖల పనితీరులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేటట్లు చూడడానికి గ్రామ సభ ఒక వేదికగా వ్యవహరిస్తుంది.

ప్రభుత్వ శాఖలు / సంస్థలు, పంచాయతీరాజ్ సంస్థలు చేపట్టిన కార్యకలాపాలపై సామాజిక ఆడిటును నిర్వహించడం కోసం గ్రామీణ స్థాయిలో గ్రామసభ అత్యంత సముచిత, పటిష్టవంతమైన సంస్థగా కూడా ఉంది. సాధికారత కల్పించినప్పుడు, సామాజిక ఆర్థికాభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలప్రణాళిక అమలు కోసం పారదర్శకత, జవాబుదారీతనం, సహకారానికి గ్రామీణ స్థాయి వేదికగా వ్యవహరిస్తూ గ్రామసభ స్థానిక స్థాయిలో ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం సంస్కృతిని ప్రవేశపెట్టే సమర్ధతను కలిగి ఉంది.

2. పై 2వ నిర్దేశంలో, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి గ్రామ పంచాయితీ సంవత్సరంలో కనీసం రెండు సార్లు గ్రామసభను శాసనబద్ధంగా సమావేశ పరచాలని పేర్కొంటూ హైదరాబాద్‌లోని ఆంధ్రప్రదేశ్ పి.ఆర్.ఇ కమీషనరు తగు విధంగా ప్రతిపాదనలు సమర్పించారు.

1994, ఎ.పి.పి.ఆర్ చట్టం ప్రకారం గ్రామసభ సమావేశాన్ని నిర్వహించడం కోసం సంవత్సరంలో రెండు సాధారణ తేదీలను అంటే ఏప్రిల్ 14, అక్టోబర్ 3వ తేదీలను నిర్ణయించడమైంది. అందులో గ్రామ పంచాయతీ సర్పంచి గ్రామసభ సమావేశాన్ని నిర్వహిస్తారు. అయితే, కేంద్రప్రభుత్వం ఆదేశాలను అనుసరించి సంవత్సరంలో 4 సార్లు అంటే (1) జనవరి, (2) ఎప్రిల్ 14వ తేదీ. (3) జూలై 1వ తేదీ, (4) అక్టోబర్ 3వ తేదీలలో గ్రామసభలను నిర్వహించడానికి 06.06.2011 తేదీ గల పి.ఆర్ ఆర్.ఇ కార్యాలయ మెమో.నెం. 3806/సి.పి.ఆర్ ఆర్.ఇ./డి2 / 2009 ద్వారా పంచాయతీరాజ్ కమీషనరు జిల్లా పంచాయతీ అధికారు లందరికీ సర్క్యులరు ఆదేశాలు జారీ చేయడమైంది.

3. భారత రాజ్యాంగంలోని 243 (ఏ) పరిచ్ఛేదాన్ని పురస్కరించుకుని, గ్రామసభను 1994, ఏ.పి.పి.ఆర్ చట్టంలోని 6వ విభాగం క్రింద చేర్చడమైంది సదరు విభాగం ప్రకారం గ్రామసభలో చర్చించడానికి సంబంధించిన అంశాలు ఈ క్రింద చేర్చడమైంది. సదరు విభాగం ప్రకారం గ్రామసభలో చర్చించడానికి సంబంధించిన అంశాలు ఈ క్రింది విధంగా ఉన్నాయి.

1. వార్షిక లెక్కలు వివరణ పట్టిక, ఆడిటు నివేదిక
2. గత సంవత్సర పరిపాలనా నివేదిక
3. ఆ సంవత్సరం కోసం పనులు కార్యక్రమం లేదా బడ్జెటు లేదా వార్షిక కార్యక్రమం వర్తించని ఏదైని కొత్త కార్యక్రమం.
4. తాజా పన్ను విధింపు కోసం లేదా ప్రస్తుతమున్న పన్నుల పెంపుదల కోసం ప్రతిపాదనలు.
5. పథకాలు, లబ్ధిదారులు, స్థలాల ఎంపిక
6. నిర్ణయించదగునట్టి ఇతర అంశాలు

పై జాబితాలోని అంశాలకు అదనంగా, పైన పేర్కొన్న 1వ నిర్దేశంలోని

జి.ఓ.లో జారీ చేసిన ఉత్తర్వులను అనుసరించి ఈ క్రింది అంశాలను కూడా గ్రామసభ సమక్షంలో ఉంచడమవుతుంది.

1. గ్రామీణ వ్యవసాయ ఉత్పత్తి ప్రణాళికలు

2. గ్రామీణ స్వచ్ఛంద సేవా దళం పనితీరు

3. భూమి అభివృద్ధి నిధుల వినియోగం

4. సహకార సంఘాల పనితీరు

5. గ్రామాలలోని సాధారణ భూములు అంటే పంచాయతీలకు సంక్రమించిన పోరంబోకుల స్థల వివరాలు. ఇతర సంబధిత వివరాలు.

6. గృహాలు, ఇతర స్థిరాస్తుల యాజమాన్య హక్కు బదలాయింపుల వివరాలు.

7. గ్రామ పంచాయతీ ఆమోదిత బడ్జెట్ అంచనాల ప్రతి

8. గ్రామ పంచాయతీ అకౌంట్లపై ఆడిట్ నివేదిక ప్రతి

9. పంచాయతీకి బకాయిబడిన పన్నుదారులు ఫీజులు చెల్లించవలసిన వారి వివరాలు

10. పన్నులు, ఫీజుల బకాయిల చెల్లింపులో గ్రామపంచాయతీకి బాకీపడిన బకాయిదారుల వివరాలు

4. తదుపరి, భారత రాజ్యాంగానికి చేసిన 73 సవరణను అనుసరించి 1994లోని ఆంధ్రప్రదేశ్ పంచాయితీరాజ్ చట్టంలో 45,161,192, విభాగాల క్రింద 29 సాధారణ అధికారాలను, కర్తవ్యాలను పంచాయతీరాజ్ సంస్థలకు అప్పగించడమైందని పంచాయతీరాజ్, గ్రామీణ ఉపాధి కల్పన శాఖ కమీషనరు తెలియజేస్తారు. పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాలు అప్పగించడమైంది. ఆ మేరకు అనుబంధం-2లో ఇచ్చినట్లుగా ఉత్తర్వులు జారీచేయడం అయింది.

5. పంచాయతీలకు అధికారాలు అప్పగింతపై రాజ్యాంగబద్ధ ఆదేశాలు నిర్దిష్ట ఉత్తర్వులు ఉన్నప్పటికీ. గ్రామీణ స్థాయిలో బదలాయించిన కర్తవ్యాలు / అంశాలు / కార్యకలపాల నిర్వహణను శాఖాధిపతులు సమర్థవంతంగా పర్యవేక్షించడం లేదు లేదా సమీక్షించడం లేదు.

ప్రభుత్వ కార్యక్రమాలు, పథకాలు ప్రజలకు చేరేలా చూడాలనే ఉద్దేశంతో గ్రామసభ సాధికారితకు సంపూర్ణ కృషి చేయాల్సిన అవసరం ఉన్నదని ప్రభుత్వం భావించింది. గ్రామ పంచాయతీ స్థాయిలో ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ కార్యకలపాలలో పటిష్టవంతమైన సామాజిక భాగస్వామ్యం ఉండేటట్లు చూడడానికి మొదటి చర్యగా, సంబంధిత శాఖలు / సంస్థలన్నింటిలోని క్షేత్రస్థాయి అధికారులు గ్రామసభలో పాల్గొని జవాబుదారీతనం వహించాలి.

రాష్ట్ర, స్థానిక ప్రభుత్వాల సామాజిక-ఆర్థిక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలన్నింటి కోసం పారదర్శకత, జవాబుదారితనం, సహకారానికి గ్రామీణ స్థాయి వేదికగా ఉంటూ గ్రామసభ లక్ష్యాన్ని సాధించడంలో ఈ చర్చ దీర్ఘకాలం కొనసాగుతుంది.

6. 1994లోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని 6,45,161,192 విభాగాలతో పాటు 268వ విభాగం క్రింద లభ్యమైన అధికారులను పురస్కరించుకుని, పంచాయతీరాజ్ సంస్థలకు అధికారాల సంక్షిప్తులపై జారీచేసిన ఉత్తర్వులను అనుసరించి, అనుబంధం-11లో పేర్కొన్న అన్ని శాఖలలోని క్రిందిస్థాయి ఉద్యోగులు అనుబంధం-3లో పేర్కొన్న వివిధ కార్యకలాపాలు కోసం సంబంధిత శాఖలు రుపొందించిన విధంగా స్థితి వివరాలు. కార్యాచరణ ప్రణాళికలు, భౌతిక, ఆర్థిక, ప్రగతి నివేదికతోపాటు వారి అధికార పరిధిలోని సంబంధిత గ్రామ పంచాయతీలు నిర్వహించే గ్రామసభలలో పాల్గొనవలసిందిగా ప్రభుత్వం ఇందుమూలంగా ఆదేశిస్తున్నది. ప్రజలు పటిష్టవంతంగా పాలుపంచుకునేటట్లు, పనుల పరిమాణం, నాణ్యతపై పర్యవేక్షణ కలిగి ఉండేటట్లు, సంబంధిత గ్రామం(లు) కి చెందిన అంశాలను ప్రస్తావించడానికి, భారత రాజ్యాంగంలోని నిబంధనలు 1994లోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టం క్రింద వివిధ ప్రభుత్వశాఖలు జారీచేసిన నియమావళిని అనుసరించి సాంఘిక-ఆర్థిక అభివృద్ధి కార్యక్రమాల అమలులో పారదర్శకత, జవాబుదారీతనం ఉండేటట్లు చూడడానికి ఇది వీలు కల్పిస్తుంది.

రాష్ట్ర పథకాల క్రింద ఏవైనా మార్గదర్శకాలను జారీ చేసినట్లైతే 1994లోని ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టంలోని 6వ విభాగం నిబంధనల ప్రకారం మాత్రమే గ్రామ సభను నిర్వహించాలి సంబంధిత శాఖాధిపతులు, జిల్లా కలెక్టర్లందరూ పైన ఆదేశించినట్లుగా గ్రామ సభలో క్షేత్రస్థాయి ఉద్యోగులు పాల్గొనేటట్లు చూడాలి. పంచాయతీలను పటిష్టపరచడానికి ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యతను ఇస్తున్నదనే సందేశాన్ని వ్యాప్తి చేయడానికి జిల్లా కలెక్టర్లు, సంయుక్త కలెక్టర్లు, అదనపు సంయుక్త కలెక్టర్లు, ప్రధాన కార్యనిర్వాహక అధికారి, జిల్లా పరిషత్తు, ఇతర జిల్లా అధికారులు, డివిజనలు అధికారులు, మండల స్థాయి అధికారులు కొన్ని గ్రామసభ సమావేశాలకు హాజరు అవడానికి ప్రయత్నం చేయాలి.

7. ఒక్కొక్క గ్రామపంచాయతీలో నాలుగు గ్రామసభలను నిర్వహించవలసి ఉన్నందున సంబంధిత శాఖలలోని గ్రామస్థాయి / క్షేత్రస్థాయి ఉద్యోగులు గ్రామసభ సభ్యులు కోరిన సమాచారానికి అదనంగా ఈ క్రింది విధంగా పంచాయతీ కార్యదర్శులకు పనితీరు సంబంధించిన వివిధ అంశాలపై సమాచారాన్ని సమకూర్చాలి.

**1. 1వ గ్రామసభ (14 ఏప్రిల్)**: గత ఆర్థిక సంవత్సరంలో అమలు చేసిన కార్యక్రమాలు / కార్యకలాపాల స్థితి (భౌతిక, ఆర్థిక ప్రగతి): మద్దింపు / సామాజిక ఆడిట్ ఏదైనా నిర్వహించిచట్లైతే దానిపై నివేదిక ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కార్యాచరణ ప్రణాళిక, బడ్జట్.

**2. 2వ గ్రామ సభ (1 జులై):** వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రింద గుర్తించిన లబ్ధిదారులు, చేపట్టిన / చేపడుతున్న ప్రజా పనులు, భౌతిక, ఆర్థిక ప్రగతి నివేదికలు.

**3. 3వ గ్రామ సభ (3 అక్టోబర్):** లబ్ధిదారు-ప్రాధాన్యత కార్యక్రమాలు / కార్యకలపాల అమలులో ప్రగతి, గ్రామం (గ్రామాలు)లో చేపట్టిన ప్రజా పనులు- భౌతిక, ఆర్థిక, ప్రగతి నివేదికలు, నీరు ప్రయోజన బదిలీ (డి.బి.టి) ద్వారా అందించిన సర్వీసుల సమీక్ష -అమలులోనికి తెచ్చిన ఏవేని మిడ్ కోర్సు మార్పులు.

**4.4వ గ్రామ సభ (జనవరి 2):** చేపట్టిన కార్యక్రమాలు / కార్యకలాపాల సమగ్ర పనితీరు, ప్రభావాలు- నిర్వహించిన ఏదైనా మదింపు.

8. సంబంధిత శాఖలు, సంబంధిత క్షేత్రస్థాయి విధి నిర్వాహకులు అవసరమైన సమాచారాన్ని కనీసం వారం ముందుగా సంబంధిత పంచాయతీ కార్యదర్శికి సమర్పించాలి. సంబంధిత శాఖల మండల స్థాయి అధికారులు అవసరమైన సమాచారాన్ని గ్రామ సభకు సకాలంలో సమర్పించేటట్లు చూడడానికి బాధ్యత వహించాలి.

పంచాయతీ కార్యదర్శి మొత్తం సమాచారాన్ని సంచితపరచి, గ్రామసభ సభ్యులకు పంపాలి. పంచాయతీ కార్యదర్శి డాక్యుమెంటేషన్‌లో భాగంగా గ్రామసభ ప్రొసీడింగుల వీడియోగ్రాఫ్ కోసం కూడా ఏర్పాటు చేయాలి. గ్రామసభ ఫొటోగ్రాఫ్‌ను శాఖ వెబ్‌సైట్‌లో కూడా అప్‌లోడు చేయాలి.

9. కొంతమంది గ్రామస్థాయి విధి నిర్వాహకులకు ఒక గ్రామ పంచాయతీ కంటే ఎక్కువగా అధికార పరిధి ఉండవచ్చు. కనుక క్షేత్రస్థాయి విధి నిర్వాహకులు పైన పేర్కొనే విధంగా ఒక్కరోజులో అనేక గ్రామసభలకు హాజరు కావాలసిన అవసరం ఉన్నది. గ్రామసభలను అర్థవంతంగా నిర్వహించడానికి గాను సంబంధిత క్షేత్ర విధి నిర్వాహకులు అతని/ఆమె అధికార పరిధిలోని అన్ని గ్రామసభలకు హాజరు అయ్యేటట్లు చేయడానికి వీలుగా గ్రామసభలను నిర్వహించడం కోసం ఏదని, సమయాలను సర్దుబాటు చేస్తూ పై 7వ పేరాలో సూచించిన విధంగా ఆ రోజు నుండి వారంలోపల గ్రామసభలను నిర్వహించేటట్లు విస్తరణాధికారి (పిఆర్ & ఆర్‌డి) సంబంధిత డివిజనల్ పంచాయతీ అధికారి చూడాలి.

10. ఎవరేని సంబంధిత క్షేత్రస్థాయి విధి నిర్వాహకుడు గ్రామసభకు హాజరుకానట్లైతే. ఆ మేరకు గ్రామసభ తీర్మానాన్ని సంబంధిత శాఖ సంబంధిత విభాగాధికారికి పంపాలి. సంబంధిత శాఖ గ్రామసభ తీర్మానంపై తీసుకున్న చర్య నివేదికను జిల్లా కలెక్టరుకు తెలుపుతూ గ్రామ పంచాయతీకి సమర్పించాలి. అభివృద్ధి, సంక్షేమ శాఖల కార్యకలపాల ప్రణాళిక, సమీక్ష, పర్యవేక్షణ కోసం గ్రామసభకు నిరంతరంగా అధికారం ఇవ్వడమైనది.

ఆ విధంగా గ్రామసభ ఎప్పుడైన అంశాలను ప్రస్తావించి మెరుగుదలను సూచించినప్పుడు సంబంధిత శాఖల అధికారులు తక్షణమే అవసరమైన చర్యను చేపట్టాలి. తీసుకున్న చర్య నివేదికను వారు సంబంధిత గ్రామపంచాయతీ ద్వారా గ్రామసభ సమక్షంలో ఉండాలి.

11. నిర్మాణాత్మక విధానంలో గ్రామసభకు వీలుకల్పించడానికి గాను జిల్లా, మండల స్థాయిలో రిసోర్సు బృందాలను ఏర్పాటు చేయాలి. రిసోర్సు బృందంలోని సభ్యులను మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి కల్పన పథకంలోని సామాజిక ఆడిట్ బృందాలలో మాదిరిగానే పౌర సమాజ సంస్థలు (ఎస్.జి.ఓ)లుగా, గ్రామ స్వచ్ఛంద సేవకులు, క్రియాశీలక సంఘసేవకులు మున్నగువారి నుండి ఎంపిక చేయవచ్చు.

ఈ రిసోర్సు బృందాలు ప్రజలను సమీకరించి, గ్రామసభలను నిర్వహించడంలో గ్రామపంచాయతీలకు సహాయం చేయాలి. రిసోర్సు బృందాలు ఎంపిక, సిబ్బంది స్వరూపం, గౌరవ వేతనం, ఇతర వ్యూహాత్మక మద్దతును పంచాయతీ రాజ్, గ్రామీణా ఉపాధి కల్పన శాఖ కమీషనరుకు కల్పించాలి. రిసోర్సు బృందాలకు అవసరమైన శిక్షణను ఎంఆర్ గ్రామీణాభివృద్ధి, ఏ.పి, అకాడమి కల్పించాలి. వ్యయాన్ని వారి వద్ద లభ్యంగా ఉన్న రాజీవ్‌గాంధీ పంచాయతీ స్వశక్తికరణ అభియాన్, వెనుకబడిన ప్రాంతాల నిధులు వంటి శిక్షణ నిధుల నుండి, సంబంధిత శాఖల అమలు చేసిన ఇతర పథకాల గ్రాంటు మున్నగు వాటి నుండి భరించాలి.

12. పై ఉత్తర్వులను సమర్థవంతంగా అమలు చేయడం కోసం రాష్ట్రంలోని అన్ని శాఖాధిపతులందరూ అవసరమైన చర్య తీసుకోవాలి. వారి అన్ని కార్యక్రమాలు, పనులు హేబిటేషన్ స్కోర్ కార్డ్ ఫ్రేమ్ వర్కు ద్వారా ఆన్‌లైన్‌లో పర్యవేక్షించేటట్లు చూడాలి. తద్వారా అత్యంత జవాబుదారితనం ఉండేటట్లు చూడడానికి సంబంధిత భౌతిక, ఆర్థిక ప్రగతి నివేదికలు శాఖ వెబ్‌సైట్‌లో లభ్యంగా ఉంటాయి.

సమాచార సాంకేతిక, కమ్యూనికేషన్ల శాఖతో కలిసి పంచాయతీరాజ్ శాఖ అన్ని జిల్లాల్లో ఇ-పంచాయతీ కార్యక్రమం అమలు జరిగేటట్లు చూడాలి. ఇ-పంచాయతీ హేబిటేషన్ స్కోర్ కార్డ్ అప్లికేషన్స్ మధ్య తగిన అనుసంధానం ఉండేటట్లు చూడాలి. ఈ ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేయడానికి, దానికి విస్తృత ప్రచారం కల్పించడానికి పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖకు సమర్పించాలి. పంచాయతీ రాజ్, గ్రామీణ ఉపాధికల్పన శాఖ, ముఖ్య కార్యదర్శి ప్రతి త్రైమాసికానికి జిల్లా వారి వివరాలను తెలిపి సంక్షేమ వివేదికను ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించాలి.

## 1వ అనుబంధం

**ఎ) ఆంధ్రప్రదేశ్ పంచాయతీ రాజ్ చట్టంలోని 45వ విభాగం క్రింద గ్రామ పంచాయతీల అధికారాలు, విధులు, ఆస్తులు**

కొన్ని అంశాలకు సంబంధించి గ్రామ పంచాయతీలు వారి బాధ్యతగా సమకూర్చాల్సినవి.

1. ఈ చట్టంలోని నిబంధనలు ఆ ప్రకారం నిర్దిష్టపరిచిన నియమాలకు లోబడి, దిగువ పేర్కొన్న అంశాలకు సంబంధించి గ్రామపు అవసరతలను తీర్చడానికి నిధుల, పరిమితులలో సహేతుకమైన ఏర్పాట్లను చేయడం గ్రామ పంచాయతీ బాధ్యత.

   i. గ్రామ పంచాయతీ పరిధిలోని అన్ని భవనాల నిర్మాణం, మరమ్మతులు నిర్వహణ. (మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు పరిధిలోని రోడ్లను. జాతీయ, రాష్ట్ర రహదారులుగా ప్రభుత్వం వర్గీకరించిన రోడ్లను మినహాయించి) గ్రామాలలోని అన్ని బహిరంగ ప్రాంతాల విద్యుద్దీకరణ.

   ii. ప్రభుత్వ రోడ్లు, బహిరంగ ప్రాంతాల విద్యుద్దీకరణ.

   iii. మురుగు కాలువల నిర్మాణం, వాటి నిర్వహణ, మురుగునీటి విసర్జన.

   iv. వీధులను శుభ్రపరచడం, చెత్తకుప్పలు, పిచ్చిచెట్లు, ముళ్లకంపల తొలగింపు. వినియోగించని బావులు. అపరిశుభ్ర చెరువులు, గుంతలు, లోయలు లేదా గోతులను పూడ్చడం, గ్రామంలోని పారిశుద్ధ్య పరిస్థితికి ఇతర మెరుగులు.

   v. పబ్లిక్ మరుగుదొడ్ల ఏర్పాట్లు, పబ్లిక్ లేదా ప్రయివేటు అయినా మరుగుదొడ్లను శుభ్రపరచుటకు ఏర్పాటు.

   vi. దహన సంస్కారం, స్మశాన వాటికలను ప్రారంభించి

నిర్వహించడం, దిక్కులేని మానవ లేదా జంతువుల శవాల విసర్జన.

vii. ఏదైన అంటువ్యాదులు లేదా మలేరియాకు సంబంధించిన వాటి నివారణ, ప్రత్యుపాయ చర్యలు.

viii. బావుల త్రవ్వకం, మరమ్మతులు, నీటి గుంటలు లేదా చెరువుల త్రవ్వకం, మరమ్మతు, నిర్వహణ, కడగడం, స్నానాల కోసం నీటి సరపరాకు త్రాగునీటి ప్రయోజనాల కోసం సంరక్షిత నీటి విభాగాల నిర్మాణాలు, నిర్వహణ.

ix. ఎరువు సంబంధిత వనరుల సంరక్షణ, పశువుల ఎరువుల తయారీ, ఎరువుల విక్రయం.

x. జనన మరణాల నమోదు.

xi. పశువుల తోట్ల ఏర్పాటు నిర్వహణ.

xii. ఈ చట్టం క్రింద లేదా ఏదైనా ఇతర చట్టం ద్వారా తప్పనిసరి అని స్పష్టంగా ప్రకటించిన అన్ని ఇతర అంశాలు.

2. ఉప విభాగం (1) లో నిర్ధిష్టపరిచిన అంశాలు కాకుండా, ఇందుకు సంబంధించి చేసిన నియమాలకు లోబడి 1వ షెడ్యూల్డ్‌లో నిర్ధిష్టపరిచిన అంశాలకు సంబంధించి ఏదైనా విధులను గ్రామ పంచాయతీలకు ప్రభుత్వం అప్పగించవచ్చు.

3. గ్రామస్థాయిలో గ్రామ పంచాయతీలు వనరుల ప్రణాళికను చేపట్టాలి.

4. 1వ ఉప విభాగంలో నిర్ధిష్టపరచిన ఏదైనా అంశాలకు సంబంధించిన వైఫల్యం లేదా విధుల అమలులో ఎటువంటి నష్టపరిహారపు అభియోగాన్ని ఏదైనా గ్రామ పంచాయతీ, కార్యనిర్వాహక అధారిటీ, అధికారాలు లేదా గ్రామ పంచాయతీ ఉద్యోగులపై మోపకూడదు.

బి. ఎపిపిఆర్ చట్టంలోని 161 విభాగపు 2వ షెడ్యూలలోని మండల పరిషత్తు అధికారాలు, విధులు

**1. సామాజిక అభివృద్ధి :** పంచాయతీలు, సహకార సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజల సహకారంతో సామాజిక అభివృద్ధి క్రింద అన్ని కార్యక్రమాల అమలు.

**2. వ్యవసాయం :** వ్యవసాయ ఉత్పత్తిని మెరుగుపర్చడానికి అవసరమైన అన్నిటిని చేయడం ప్రత్యకించి -

1. మెరుగైన విత్తనాల అభివృద్ధి పంపిణి

2. ఎరువుల సరఫరా

3. మెరుగైన సాంకేతికతలను, పద్ధతులను, ఆచరణలను మెరుగైన పనిముట్లను వ్యాప్తిలో తేవడం.

4. పచ్చి ఎరువులో స్వయం సమృద్ధిని పొలంలో పశువుల ఎరువును రూపొందించడం.

5. పండ్లు, కూరగాయల సాగును ప్రోత్సహించడం.

6. భూమి పునస్పందన, భూసారసంరక్షణ.

7. వ్యవసాయం నిమిత్తం పరపతిని సమకూర్చడం.

8. మొక్కల సంరక్షణ పద్ధతులను ప్రచారం చేసి సహాయపడటం.

9. ప్రదర్శన ప్లాట్లను రూపొందించి, పంట నిర్వహణలో మెరుగైన పద్ధతులను ఆవిష్కరించడం.

10. బావుల, పునరుద్దరణ, త్రవ్వకం ద్వారా సాగునీటి క్రింద మరింత విస్తీర్ణాన్ని తీసుకొనిరావడం, ప్రయివేటు చెరువుల మరమ్మత్తులు, త్రవ్వకం, ప్రభుత్వ చిన్న తరహా సాగు వనరులు, నీటికాలువల నిర్వహణ.

11. వ్యవసాయం నిమిత్తం అధిక విద్యుత్తు వినియోగం.

12. బావుల త్రవ్వకం, ఫిల్టర్ పాయింట్‌లు బోరుబావుల ద్వారా భూగర్భ నీటి వనరుల పూర్తి వినియోగం.

13. చెట్ల పెంపకం.

14. గ్రామీణ అడవులను పెంచడం.

**3. పశు సంవర్ధన, మత్స్య పరిశ్రమలు :**

1. ఉత్తమ జాతి ఆబోతులను ప్రవేశపెట్టడం, సాధారణ ఎద్దుల విత్తుకొట్టడం ద్వారా స్థానిక పశువులను అభివృద్ధిపరచడం.

2. పశువులు, గొర్రెలు, పందులు, పౌల్ట్రీల మెరుగైన జాతులను ప్రవేశపెట్టడం.

3. వ్యవస్థీకృత సంరక్షణ ద్వారా అంటువ్యాధులను నియంత్రించడం.

4. మెరుగైన పశుగ్రాసం, మేతను ప్రవేశపెట్టడం.

5. కృత్రిమ గర్భధారణ కేంద్రాలు, ప్రథమ చికిత్సా కేంద్రాలు, చిన్నతరహా వెటర్నరీ డిస్పెన్సరీలను ఏర్పాటు చేసి, నిర్వహించడం.

6. పాలు, బండిలాగడం రెంటి కోసం మెరుగైన పశువుల ప్రాధాన్యత గురించి ప్రజలకు అవగాహనను కల్పించడం.

**4. ఆరోగ్య, గ్రామీణ పారిశుద్ధ్యం:**

1. ప్రస్తుతమున్న వైద్య, ఆరోగ్య సర్వీసులను విస్తరించి, వాటిని ప్రజలకు అందుబాటులో తీసుకొనిరావడం.

2. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, ప్రసూతి కేంద్రాలను ఏర్పాటు చేసి, నిర్వహించడం.

3. సురక్షిత త్రాగునీటి సౌకర్యాలను సమకూర్చడం.

4. వ్యవస్థీకృత టీకాలను వేసేలా చూడటం.

5. అంటువ్యాధులను నియంత్రించడం.

6. గ్రామీణ, గృహ సంబంధిత మురుగు కాలువల కోసం కాలువలను, ఇంకుడు గుంతలను సమకూర్చడం.

7. పారిశుద్ధ్య, మరుగుదొడ్ల వినియోగాన్ని ప్రోత్సహించి మానవ విసర్జనను వినియోగించడం.

8. పొగలేని కుంపట్లను ప్రాచుర్యంలోకి తేవడం.

9. ప్రభుత్వ ఆసుపత్రులలో పనిని పర్యవేక్షించడం.

10. అట్టి ఆసుపత్రుల అభివృద్ధి కోసం ప్రజల భాగస్వామ్యాన్ని కోరడం.

11. అంటువ్యాధులు ప్రబలినప్పుడు ప్రజలు, పంచాయితీల సహకారాన్ని పొందడం.

12. పర్యావరణ పారిశుద్ధ్యం శిబిరాలను నిర్వహించి (ఎ) పౌష్టికాహారం. (బి) ప్రసూతి, శిశు ఆరోగ్యం (సి) అంటువ్యాధులు. (డి) కుటుంబ సంక్షేమం మొదలైన వాటిపై ప్రజలకు అవగాహన కల్పించడం.

13. సంబంధిత జిల్లా అధికారుల సాంకేతిక నియంత్రణకు లోబడి ఆరోగ్య కార్యక్రమాన్ని అమలు చేయడం.

**5. విద్యా** : ఎలిమెంటరీ, ప్రాథమిక పాఠశాలల నిర్వహణ, విస్తరణ, ముఖ్యంగా,

1. ప్రభుత్వ నిర్వహణలో వున్న, ఆధీనంలో తీసుకున్న ఎయిడెడ్ ఎలిమెంటరీ, ఉన్నత ఎలిమెంటరీ పాఠశాలలు.

2. వయోజన విద్యా కేంద్రాలు, వయోజన అక్షరాస్యత కేంద్రాల ఏర్పాటు.

3. ప్రజా భాగస్వామ్యంతో పాఠశాలలకు వసతులకు, కల్పించడం, మెరుగుపర్చడం.

4. ప్రస్తుతమున్న ఎలివెంటరీ పాఠశాలలను ప్రాథమిక పాఠశాలలుగా మార్చడం.

5. 14వ సంవత్సరాల వయస్సు పూర్తి అయ్యేంత వరకు పిల్లలందరికీ విద్యను పెంపొందించడం కోసం అవసరమైనట్టి చర్యలను చేపట్టడం.

**6. సామాజిక విద్య** : ప్రజలలో నూతన దృక్పథాల కల్పన. వారిని స్వయం పోషకులుగా, కష్టపడి పని చేసే వారిగా సామాజిక చర్యలు బాధ్యులుగా చేయడం ముఖ్యంగా -

1. సామాజిక సమాజం రిక్రియేషన్ కేంద్రాల ఏర్పాటు.

2. యువజన సంస్థ, మహిళా మండళ్లు, రైతుల క్లబ్‌లు, అదే విధమైన వాటిని ఏర్పాటు చేయడం.

3. గ్రంథాలయాల ఏర్పాటు, వాటిని పెంపొందించడం.

4. నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయడం.

5. భౌతిక మరియు సాంస్కృతిక కార్యకలాపాలను ప్రోత్సహించడం.

6. స్వచ్ఛంద పారిశుద్ధ్య దళాల ఏర్పాటు.

7. గ్రామ సహాయక సేవల శిక్షణ, వినియోగం

**7. కమ్యూనికేషన్లు:**

1. అంతర్గత గ్రామీణ రోడ్ల, ఏర్పాటు, నిర్వహణ.

2. ఫీడర్లగా ఉపయోగపడే గ్రామీణ రోడ్ల ఏర్పాటు, నిర్వహణ కోసం అవసరమైనట్టి సహాయాన్ని అందించడం.

**8. సహకారం:**

అనేక పద్ధతులలో ఉన్న నమూనాలతో సహకారాన్ని వర్తింప చేయడం ద్వారా ప్రజాస్వామ్య విధానాలతో సామాజిక అభివృద్ధిని కల్పించడం. ముఖ్యంగా -

1. గరిష్ఠ సంఖ్యలో కుటుంబాలకు సహాయం చేయాలనే ఉద్దేశంతో సహకార పరపతి. పారిశ్రామిక, వ్యవసాయ క్షేత్ర బహుళ ఉపయోగ సొసైటీల ఏర్పాటు.

2. క్రాప్పు, చిన్న పొదుపులను ప్రోత్సహించడం.

**9. కుటీర పరిశ్రమలు** : ఉన్నత ఉపాధి అవకాశాలను కల్పించడం తద్వారా జీవన ప్రమాణాలను పెంపొందించడం కోసం కుటీర, గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమలను అభివృద్ధి పర్చడం ముఖ్యంగా-

1. ఉత్పత్తి, శిక్షణ కేంద్రాల ఏర్పాటు వాటి నిర్వహణ

2. చేతి పని వారుల, క్రాఫ్ట్‌మెన్‌ల నైపుణ్యాలను మెరుగుపర్చడం

3. మెరుగైన పరికరాలను పెంపొందించడం

4. ఖాదీ, గ్రామీణ పరిశ్రమల సంఘం, అఖిల భారత మండళ్ళ ద్వారా ఆర్థిక సహాయం పొందిన కుటీర, గ్రామీణ, చిన్న తరహా పరిశ్రమల అభివృద్ధి కోసం పథకాలను అమలు పర్చడం.

**10. మహిళా సంక్షేమం** : మహిళా, శిశు సంక్షేమం కోసం ఉద్దేశించిన ప్రత్యేక పథకాలను అమలు పర్చడమైంది. ముఖ్యంగా మహిళా, శిశుసంక్షేమ కేంద్రాలు, అక్షరాస్యత కేంద్రాలు, క్రాఫ్టులు, దుస్తుల తయారీ కేంద్రాలు, అదే విధమైన వాటిని ఏర్పాటు చేయడం.

**11. సామాజిక సంక్షేమం.**

1. షెడ్యూల్డు తెగలు, షెడ్యూల్డు కులాలు, వెనుకబడిన తరగతుల వారి ప్రయోజనం కోసం ప్రభుత్వం ఆర్థిక సహాయంతో హాస్టళ్లను నిర్వహించడం.

2. గ్రామీణ గృహ నిర్మాణ పథకాలను అమలు పర్చడం.

3. వ్యాధిగ్రస్తులైన బిక్షగాళ్ల, నిర్వహణ దేశ దిమ్మరితనాన్ని నివారించడం.

4. స్వచ్ఛంద సామాజిక సంక్షేమ సంస్థలు, పటిష్ట పర్చడం, వారి కార్యకలాపాలకు సహకరించడం.

5. నిగ్రహ శక్తి, మద్య నిషేధంపై ప్రచారం

6. అంటరానితనాన్ని నిర్మూలించడం.

**12. అత్యవసర సహాయం**

అగ్ని ప్రమాదాలు, వరదలు, అంటు వ్యాధులు, ఇతర విస్తృతి ప్రదేశాలలో వ్యాపించిన ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించిన ఆపదల విషయంలో స్వచ్ఛంద సేవల ద్వారా అత్యవసర సహాయం ఏర్పాటు.

**13. గణాంకాల సేకరణ**

మండల పరిషత్తు, జిల్లా పరిషత్తు లేదా ప్రభుత్వాల ద్వారా అవసరమని భావించిన విధంగా అట్టి గణాంకాల సేకరణ, సంకలనం.

**14. స్వయం సహాయక కార్యక్రమం**

పారిశుద్ధ్య మెరుగుదల కోసం ప్రజలకు సౌకర్యాల ఏర్పాటు కోసం ఉత్పత్తిని పెంచడానికి, ఆదాయాలను జీవన ప్రమాణాలను పెంచడానికి

సముచితమైన కార్యక్రమాలను రూపొందించి అమలు చేయడం.

**15. ట్రస్టులు**: మండల పరిషత్తు నిధులు వర్తింపు అయ్యే ఏదైన కార్యక్రమ కొనసాగింపునకు ట్రస్టుల నియంత్రణ.

సి) జిల్లా పరిషత్తు అధికారాలు, విధులు (ఆంధ్రప్రదేశ్ ప్రజా ప్రాతినిధ్యం చట్టం 1994లో 192వ విభాగం)

1. మొదటి అనుసూచిలో పొందు పర్చిన విషయాలకు సంబంధించి వాటి తరుపున చేసిన నియమావళి ద్వారా అధికారాలను అట్టి విధుల ను నిర్వహించడానికి ప్రతి జిల్లా పరిషత్తుకు అప్పగించవచ్చును. జిల్లా పరిషత్తు ఈ క్రింది అధికారాలను కూడా కలిగి వుంటుంది.

1. జిల్లాలోని మండల పరిషత్తుల బడ్జెటును పరిశీలించి ఆమోదించడం.

2. మండల పరిషత్తులు, మండల పరిషత్తులు ఏర్పాటు కాని జిల్లాలోని మండలాలకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులను పంపిణి చేయడం.

3. జిల్లాలోని మండలాలకు సంబంధించి తయారు చేసి ప్రణాళికల ను సమన్వయికరించడం. సమగ్ర పరచడం.

4. ఒక్కొక్క మండలానికి లేదా జిల్లాలోని రెండు లేక అనేక మండలాలకు కలిపి సంబంధించిన ప్రణాళికలు, ప్రాజెక్టులు, పథకాలు ఇతర పనుల నిర్వహణ పనులను చేపట్టడం.

5. సాధారణంగా జిల్లాలో మండల పరిషత్తుల కార్యకలాపాలను పర్యవేక్షించడం.

6. ఈ చట్టం క్రింద దానికి బదిలీ చేసే ఏదైన పన్ను లేదా ఫీజుల ను విధించే అధికారాలతో పాటు జిల్లా బోర్డు అధికారులు, విధులను వినియోగించడం, నిర్వహించడం.

7. ప్రభుత్వం నోటిఫికేషను ద్వారా దానికి ధృవీకరించదగు లేదా అప్పగించదగు ఏదైనా అభివృద్ధి కార్యక్రమానికి సంబంధించిన అధికారాలను, విధులను వినియోగించడం, నిర్వహించడం.

8. స్థానిక సంస్థలు లేదా ప్రభుత్వం చేపట్టినప్పటికీ జిల్లాలో అభివృద్ధి కార్యకలాపాలు సేవల నిర్వహణకు సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

9. గ్రామ పంచాయతీలు, మండల పరిషత్తుల మధ్య పని కేటాయింపు, ఆ సంస్థల మధ్య మరియు వివిధ గ్రామ పంచాయతీలలో పని సమన్వయంపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

10. జిల్లా పరిషత్తుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్దేశించిన ఏవేని శాసనాత్మక లేదా కార్యనిర్వాహక ఉత్తరువు అమలు పర్చడానికి సంబంధించిన అన్ని విషయాలపై ప్రభుత్వానికి సలహా ఇవ్వడం.

11. అత్యవసరమని భావించిన డేటాను సేకరించడం.

12. స్థానిక సంస్థల కార్యకలాపాలకు సంబంధించిన గణాంకాలు లేదా ఇతర సమాచారాన్ని ప్రచురించడం.

13. ఏదైనా స్థానిక అధారిటీని దాని కార్యకలాపాలకు సంబంధించి సమాచారాన్ని సమర్పించమని కోరడం.

14. ప్రత్యేకించి దాని విధులు వర్తించే ఏదైనా ప్రయోజనానికి తోడ్పాటుకు సంబంధించిన ట్రస్టులను అంగీకరించడం.

15. సెకండరీ, వృత్తి సంబంధ, పారిశ్రామిక పాఠశాలలను నెల కొల్పడం, నిర్వహించడం లేదా విస్తరించడం.

16. నిర్దిష్టపరచదగు నియమ నిబంధనలకు లోబడి ప్రభుత్వం ముందస్తు ఆమోదంతో ఈ చట్టం ప్రయోజనం కోసం పైకాన్ని అప్పు తీసుకోవడం.

(2) జిల్లా పరిషత్తు, జిల్లాలో మండల పరిషత్తులు నిధుల నుండి ప్రభుత్వ ఆమోదంతో విరాళాలను విధించవచ్చును.

## అనుబంధము -2

| వ.సం. | విషయం | సంబంధిత శాఖ | జి.వో. నెం.తేది |
|---|---|---|---|
| 1. | వ్యవసాయ విస్తరణతో పాటుగా వ్యవసాయం | వ్యవసాయం | జి.ఓ.ఎం.ఎస్.నం.ఎ & సి., (ఎఫ్.ఫి.), తేది : 3.2.2008 |
| 2. | భూమి అభివృద్ధి, భూ సంస్కరణలు, భూఏకీకరణ, భూసార సంరక్షణ అమలు | రెవెన్యూ | జ.ఓ.ఎం.ఎస్.నెం. 206, రెవెన్యూ (అసైన్) తేది: 30.3.1996 |
| 3. | చిన్న తరహా సాగు నీరు, నీర్వహణ, నీటి షెడ్‌ల అభివృద్ధి | పి.ఆర్. అండ్ ఆర్.డి (ఆర్.ది) శాఖ | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 571, పి.ఆర్(ఆర్.డి. 3) శాఖ, తేదీ : 26.12.2007. |
| 4. | పశు సంవర్ధన, పాడి పరిశ్రమ, కోళ్ల పరిశ్రమ | ఎ.హెచ్.డి.డి.అండ్ | జి.ఓ.ఎం.ఎస్.నెం. 106, హెచ్.డి.డి ఆండ్ ఎఫ్ (మత్స్య, 2) తేది : 31.12.2007 |
| 5. | మత్స్య పరిశ్రమ | మత్స్య పరిశ్రమ | జి.ఓ.ఎం.ఎస్‌నెం. 105, హెచ్.డి.డి అండ్ ఫ్ (మత్స్య, 2) తేదీ : 31.12.2007 |

| | | | |
|---|---|---|---|
| 6. | సామాజిక అటవీకరణ, క్షేత్ర | ఇ.ఎఫ్, ఎస్.టి | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 60, ఇఫ్, స్.టి (అటవీ. 3) తేదీ: 23.2.2004 |
| 7. | ఖాదీ, గ్రామీణ, కుటీర పరిశ్రమలు | పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 97, ఐ అండ్ సి (టెక్స్ టైల్) శాఖ తేదీ: 31.3.1999. |
| 8. | త్రాగు నీరు | పి.ఆర్ అండ్ ఆర్.డి | జీ.ఓ.ఎం. ఎస్.నెం. ఎస్.నెం. 569, పి.ఆర్.(ఆర్.డబ్ల్యు.యస్.1) తేదీ: 22.12.2007. |
| 9. | ఇంధనం, పశుగ్రాసం | ఇ.ఎఫ్,ఎస్.టి.శాఖ | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 51, ఇ.ఎఫ్, ఎస్.టి (అటవీ.3) తేదీ: 30.3.1999. |
| 10. | రోడ్లు, కలవర్టులు, వంతెనలు, దోనెలు, నీటి మార్గాలు, ఇతర రవాణా సాధనాలు | టి.ఆర్ అండ్ బి శాఖ | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 174, టి.ఆర్ అండ్ బి శాఖ (ఆర్.7) తేదీ : 21.10.1998,<br>2. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 236 టి.ఆర్ అండ్ బి శాఖ (ఆర్.వి) తేదీ : 9.12.2003. |
| 11. | సాంప్రదాయేతర ఇంధన వనరులు | ఇంధన శాఖ | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 80, ఇంధనం (ఆర్.ఇ.యస్), తేదీ 4.9.1998,<br>2. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 81, ఇంధనం, తేదీ. 9.04.1999.<br>3. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 112,ఇంధనం, తేదీ. 11.9.2003. |
| 12. | పేదరిక నిర్మూలన కార్యక్రమం | పి.ఆర్ అండ్ ఆర్.డి | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం.571, పి.ఆర్(ఆర్.డి. 3)శాఖ, తేదీ :26.12.2007 |
| 13. | ప్రాథమిక, మాధ్యమిక పాఠశాలలతో పాటు విద్యా | పాఠశాల విద్యా | జీ.ఓ.ఎం.ఎస్.నెం.2 స్.ఇ. (ప్రోగ్రాం.1), తేదీ : 3.1.2008. |
| 14. | సాంకేతిక శిక్షణ, వృత్తిపరమైన విద్యా | ఉపాధి శిక్షణ మరియు | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 120, విద్యా (ప్రోగ్రాం.2) శాఖ, తేదీ. 31.3.1999. |
| 15. | వయోజన అనియత విద్యా | విద్యా శాఖ | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 120, విద్యా (ప్రోగ్రాం.2) శాఖ, తేదీ : 31.3 1999. |
| 16. | గ్రంథాలయాలు | విద్యా శాఖ | జీ.ఓ.ఎం.ఎస్.నెం.. 120, విద్యా (ప్రోగ్రాం. 2) శాఖ, తేదీ : 31.3.1999. |
| 17. | సాంస్కృతిక కార్యక్రమాలు | వై.ఎ.టి. అండ్ సి | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 26, వై.ఎ.టి అండ్ సి (సి.వి.2), తేదీ : 30.3.1999.<br>2. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 161, వై.ఎ.టి. అండ్ సి (సి.ఎ.2), తేదీ. 1.12.2003<br>3. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 1593, వై.ఎ.టి. అండ్ సి (ఆటలు), తేదీ. 1.12.2003 |
| 18. | ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలుతో పాటు ఆరోగ్యం, పారిశుద్ధ్యం | హెచ్.ఎం.అండ్ ఎఫ్ డబ్ల్యు | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 324, హెచ్.ఎం. అండ్ ఎఫ్ డబ్ల్యు (ఎఫ్.1) తేదీ : 27.9.2007 |
| 19. | మహిళ, శిశు అభివృద్ధి | డబ్ల్యు.డి.సి.డబ్ల్యు | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 41, డబ్ల్యు.డి.సి.డబ్ల్యు అండ్ డి.డబ్ల్యు (జె.జె) శాఖ, తేదీ : 19.11.2008. |
| 20. | వికలాంగులు, బుద్ధి మాంద్యం గల వారి సంక్షేమంతో పాటు సాంఘిక సంక్షేమం | డబ్ల్యు.డి.సి.డబ్ల్యు | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 26, డబ్ల్యు.డి.సి.డబ్ల్యు అండ్ డి.డబ్ల్యు (డి.బ్ల్యు), తేదీ : 1999.<br>2. జీ.ఓ.ఎం.ఎస్.నెం. 2, డబ్ల్యు.సి.డబ్ల్యు అండ్ డి.డబ్ల్యు (డి.డి.బ్ల్యు), తేదీ : 20.1.2004. |

| | | | |
|---|---|---|---|
| 21. | బలహీన వర్గాల సంక్షేమం, ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తరగతులు | సాంఘిక సంక్షేమ శాఖ | 1. జీ.ఓ.ఎం.ఎస్.నెం.138, ఎస్.డబ్ల్యు, (సర్వీసు-1) శాఖ, తేదీ : 24.12.2007. |
| 22. | ప్రజా పంపిణీ వ్యవస్థ | ఆహార, పౌరసరఫరాలు సి.ఎ.శాఖ | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 77, ఎఫ్.పి.ఎస్ అండ్ సి.ఎ (సి.ఎస్-1) శాఖ, తేదీ : 6.3.1998. |
| 23. | సామాజిక ఆస్తుల నిర్వహణ | రెవెన్యూ | జీ.ఓ.ఎం.ఎస్.నెం. 261, రెవెన్యూ, (అసైన్-1), తేదీ : 30.3.1999. |

## అనుబంధము -3

### గ్రామ సభలో పున: సమీక్షించవలసి ఉన్నట్టే కార్యకలాపాలు

| వ.సం. | భారత రాజ్యాంగం 11వ అనుసూచి మరియు 1994 ఏపిపిఆర్ చట్టంలో పేర్కొన్నట్టి విషయం | గ్రామస్థాయిలో బాధ్యత వహించే ఉద్యోగి | గ్రామస్థాయి ఉద్యోగిచే గ్రామసభకు నివేదించదగినట్లే కార్యకలాపాలు |
|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 |
| | | | తీసుకున్నట్టే, పంపిణీ చేసినట్టి విత్తన పరిమాణం, ఏపిఎస్ ఈడి ఎస్లోనూ, ప్రైవేటు వ్యాపారుల వద్ద లభ్యంగా ఉన్న విత్తనాలు. గ్రామీణ వ్యవసాయ కార్యాచరణ ప్రణాళిక, రకం, పంటల విస్తీర్ణం, ఖరీఫ్, రబీ గ్రామం లేదా దగ్గరలోని గ్రామాలలో నిర్వహించిన రైతుల పొలం బడుల వివరాలు |
| 1. | వ్యవసాయ విస్తరణను కలుపుకొని వ్యవసాయం | వ్యవసాయ విస్తరణా అధికారీ / ఆదర్శ రైతులు | హెచ్‌వైవి, వినూత్న సాంకేతిక పరిజ్ఞానాలు మొదలలైన వాటి గురించిన సమాచారం, వ్యాధి / తెగులు / ఎలుకలకు సంబంధించి సంభావ్య సంఘటనల గురించిన సమాచారం |
| | | | సబ్సిడీ పథకాల పూరోగతి వ్యవసాయ యాంత్రికరణ, వ్యవసాయ పనిముట్లు |
| | | | ఏదైన భారీ వరద సంభవించిన సమయంలో సర్వే వెంబరు వారీగా పంట నష్టం వివరాలు |
| | | | ఎరువుల దుకాణాలలో ఎరువుల లభ్యత గురించి సమాచారం, ఎరువులు, చీడమందులు, పురుగుల మందుల డిమాండు సరఫరాపై నివేదిక కల్తీ విత్తనాల గురించిన సమాచారం. |
| | | | మట్టి నమూన సేకరణా స్థాయి, చీడ పురుగు / ఎలుకల నియంత్రణకు తీసుకున్న చర్యలు, సలహాలు మంజూరు చేసిన, మొదలు పెట్టిన, కొనసాగుతున్న, పూర్తి చేసిన పని, చెల్లించిన వేతనాలు మొదలైన వాటి గురించిన పురోగతి పెండింగులో ఉన్న చెల్లింపులు కొత్త పనుల గుర్తింపు |
| | | ఎం.జి.ఎస్.ఆర్.ఇ.జి ఎస్., క్షేత్ర సహాయకులు | జాబ్ కార్డ హోల్డర్ల స్థాయి, పెండింగ్‌లో ఉన్న కొత్త దరఖాస్తులు, కార్మికుల బడ్జెట్, వేతన అభ్యర్థుల వారిగా చెల్లించిన వేతనాలు, ఉపాధి కల్పించిన రోజుల సంఖ్య |
| | | | ఎం.జి.ఎస్.ఆర్.ఇ.జి.ఎస్ తో ఒప్పందం కుదుర్చుకున్న నిర్మల్ |

| | | | |
|---|---|---|---|
| | | | భారత్ అభియాన్ క్రింద వ్యక్తిగత కుటుంబ మరుగుదొడ్ల పురోగతి. |
| 2. | భూమి అభివృద్ధి, భూ సంస్కరణల అమలు, భూముల ఏకీకరణ, భూసార పరిరక్షణ | | పథకానికి సంబంధించి ఇటీవల జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు<br>పట్టాదారులు  అజమాయిషి, జమా బందీల స్థాయి. |
| | | విఆర్ఓ | భూమి లేని పేదవారికి పంపిణీ చేసిన భూవిస్తీర్ణ సంఖ్య, అర్హత కలిగి ఉన్న లబ్ధిదారుల జాబితా. |
| | | విఆర్ఓ | పంపిణీ చేసిన ఇంటి స్థల పట్టాల సంఖ్య, అర్హత కలిగి ఉన్న లబ్ధిదారుల సంఖ్య. |
| | | విఆర్ఓ | భూమి రెవెన్యూ రికార్డులు, మార్పిడులు మొదలు వాటి కోసం చేసిన దరఖాస్తుల స్థితిని కోరడం. |
| | | విఆర్ఓ | లైసెన్స్ పొందిన రైతులకు సమీకరించిన బ్యాంకు రుణాల సంఖ్య పంట నష్టం పంపిణీ వివరాలు. |
| | | విఆర్ఓ | మంజూరు చేసిన మొదలు పెట్టిన పని పురోగతి పూర్తి చేసిన పని, చెల్లించిన వేతనాలు. కొత్త పనుల గుర్తింపు. |
| 3. | చిన్న తరహా సాగు నీరు నీటి నిర్వహణ పరీవాహక ప్రాంతాల అభివృద్ధి | ఐడబ్ల్యు ఎంపి యొక్క క్షేత్ర సహాయకుడు / సాంకేతిక సహాయకుడు | జాబ్ కార్డ హోల్డర్ల స్థాయి, వేతన అభ్యర్ధి వారీగా చెల్లించిన వేతనాలు<br>పథకానికి సంబంధించి ఇటీవల జారీ చేసిన మార్గదర్శక సూత్రాలు చిన్న తరహా సాగునీటి చెరువుల స్థితి ఆయకట్టు క్రింద విస్తీర్ణం, ఆక్రమణలు, మిగులు నీరు, గట్ల పరిస్థితి. |
| | | లష్కర్లు / కాపలాదార్లు | హామినిచ్చిన సాగునీటి క్రింద ఉన్న ప్రాంతాల్లోని కాలువల ద్వారా నీటి విడుదల |
| 4. | పశుసంవర్ధన, పాడి, కోళ్ళ పరిశ్రమలు | పశుగణ సహాయకుడు / గోమిత్ర | గ్రామంలోని పశుగణా సాధారణ స్థాయి మండల లభ్యత<br>వివిధ వ్యాధులకు చికిత్స చేయబడిన పశువులు / పక్షుల సంఖ్య / గొర్రెలు / మేకలు / కోళ్ళకు వేసిన టీకాలు అందించిన ఏహెచ్ సేవలు వివరాలు, జన్మించిన క్రాస్ బ్రీడ్ దూడలు<br>పశుగ్రాస విత్తన పంపిణీ వివరాలు, పశుగ్రాస లభ్యతా స్థాయి |
| 5. | మత్స్య పరిశ్రమలు | మత్స్య పరిశ్రమల ఇన్స్పెక్టర్ | మత్స్యకారులకు ఇచ్చిన లైసెన్సుల సంఖ్య<br>మత్స్యకార్మికుల అభివృద్ధి, పథకాల క్రింద లబ్ధిదారుల ఎంపిక - లక్ష్యాలు - సాధించిన విజయాలు - పనుల పురోగతి<br>మత్స్యకారుల సహకార సంఘాలకు సరఫరా చేసిన చేప పిల్లల వివరాలు పంచాయతీ నియంత్రణ క్రింద ఉన్న చెరువులు<br>పిడబ్ల్యుడి శాఖ క్రింద ఉన్న చెరువులకు నిర్ణయించిన వేలం పాట కనీస ధర వివరాలు<br>మత్స్యకారుల సహకార సంఘాల పనితీరు |

| | | | |
|---|---|---|---|
| 6. | సామాజిక అటవీ పెంపకం / వ్యవసాయ అటవీ పెంపకం | అటవీ కాపలా అధికారి / విఆర్వో | సాధారణ ఆస్తి వనరుల లభ్యత విస్తీర్ణం సాధారణ భూములు, వాటి వినియోగం<br>విఎస్ఎస్ సనితీరు స్థాయి, విఎస్ఎస్ చేపట్టిన పనులు, వాటి ప్రస్తుత స్థాయి<br>రెవెన్యూ చెట్ల పెంపకం కోసం తగిన స్థలాల వివరాలు, అప్పటికే వాటిని మొక్కల విస్తీర్ణానికి చెందిన మనుగడ స్థాయి గ్రామీణ నర్సరీలలో మొక్కల లభ్యత<br>అటవీ హక్కుల గుర్తింపు (ఆర్ఓఎఫ్ఆర్) పంపిణీ చేసిన భూముల స్థాయి |
| 7. | చిన్న తరహా అటవీ ఉత్పత్తులు | విటిడిఎ / జిసిసి సేల్స్‌మెన్ | గిరిజన సహకార సంఘం (జిసిసి) సేకరణ రేట్లు గిరిజనులకు చెల్లింపు వివరాలు |
| 8. | ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమలతో సహా చిన్న తరహా పరిశ్రమలు | పంచాయితీ కారదర్శి | పంచాయితీ ప్రాంతాలలో చిన్న తరహా పరిశ్రమలను స్థాపించడం కోసం జిపి జారీ చేసిన లైసెన్సులు, వాటి నిర్వహణ |
| 9. | ఖాదీ, గ్రామీణ, కుటీర పరిశ్రమలు | పంచాయితీ కార్యదర్శి | మంజూరైన యూనిట్లు సంఖ్య, ప్రారంభించినవి, నిర్వహణలో వున్నవి పనిచేయని పరిశ్రమల జాబితా<br>కెవిఐబి/కెవిఐసి అమలుచేస్తున్న వివిధ కార్యక్రమాల సమాచారం |
| 10. | గ్రామీణ గృహనిర్మాణం | వర్క్ ఇన్‌స్పెక్టర్ | వివిధ పథకాల క్రింద మంజూరైన గృహాల సంఖ్య, ప్రారంభించినవి, పురోగతిలో వున్నవి.<br>గృహ స్థలాల పంపిణీ కోసం అర్హులైన కుటుంబాల సంఖ్య |
| 11. | త్రాగు నీరు | ఆర్ డబ్ల్యుఎస్ వర్క్ ఇన్ స్పెక్టర్ / నిర్మల్ భారత్ అభియాన్ సమన్వయకర్త / పంప్ ఆపరేటర్ | త్రాగునీటి వనరుల స్థితి, త్రాగునీటి నాణ్యత సేకరించిన, పరీక్షించి నీటి నమూనాల సంఖ్య, నివేదికను సమర్పించడం<br>మంజూరైన ఐఎస్ఎల్‌ల సంఖ్య, ప్రారంభించినవి, నడుస్తున్నవి, పూర్తయినవి<br>అర్హులైన లబ్ధిదారుల జాబిత<br>జిహెచ్ ఎస్ ఆర్ జివిల్ ఎస్ఆర్‌ల నిర్వహణ - జీహెచ్ విప్ ఆర్ ను శుభ్రపరచిన తేదీలు |
| 12. | ఇంధనం, పశుగ్రాసం | విఆర్ఓ/ఐకెపి సిబ్బంది / విఓ | దీపం పథకం సమీక్ష |
| 13. | రహదారులు, కల్వర్టులు, వంతెనలు, బల్లకట్లు, నీటి మార్గాలు, ఇతర రవాణా సాధనాలు | పిఆర్‌వర్క్ ఇన్ స్పెక్టర్స్ ఆర్ అండ్ బి శాఖ వర్క్ చార్జ్‌డ్ ఉద్యోగులు | గ్రామీణ రహదారుల స్థితి - అంతర్గత రహదారులు, అనుసంధాన రహదారులు, పనులు మంజూరైనవి, ప్రారంభించినవి, నడుస్తున్నవి పూర్తయినవి. |
| 14. | విద్యుత్ పంపిణీతో పాటు గ్రామీణ విద్యుద్దీకరణ | విద్యుత్ లెన్ మాన్ సంఖ్య, వాటి నిర్వహణ, పెండింగ్ దరఖాస్తుల స్థితి, స్థంభాలు, కండక్ట్ వైర్లు | విద్యుద్దీకరించిన గృహాల ంఖ్య, ప్రస్తుత వ్యవసాయ కనెక్షన్లు వ్యవాసాయ బోరుబావుల కోసం విద్యుత్ సరఫరా సమయాలు, కరెంట్ ట్రాన్స్‌ఫారంలు మొదలైన వాటి లభ్యత వివరాలు, సివిల్ పనుల పురోగతి. |

| | | | |
|---|---|---|---|
| 15. | సాంప్రదాయేతర ఇంధన వనరులు | పంచాయతీ కార్యదర్శి | మంజూరైన బయోగ్యాస్ ప్లాంట్ల సంఖ్య, ప్రారంభించినవి, నడుస్తున్నవి, లక్ష్యాలు మొదలైనవి.<br>మంజూరు చేసిన పొగరాని, పొయ్యిలు సంఖ్య - ప్రారంభించినవి, నడుస్తున్నవి, లక్ష్యాలు మొదలైనవి<br>మంజూరైన సోలార్ లాంతర్ల సంఖ్య ప్రారంభించినవి - పూర్తైనవి నిర్వహణలో వున్నవి, లక్ష్యాలు మొదలైనవి. |
| 16. | పేదరిక ఉపశమన కార్యక్రమం | పంచాయితీ కార్యదర్శి ఎస్.సి/ఎస్.టి./బిసి మైనారిటీ కార్పొరేషన్ రుణాలు | లక్ష్యం - మంజూరు చేసిన యూనిట్లు సంఖ్య ప్రారంభించినవి, నిర్వహణలో వున్నవి. |
| | | ఐకెపి - విఓ అధ్యక్షుడు గ్రామ బుక్ కీపర్ / కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్ | ఎస్.ల నిర్వహణ, విఓలు చేపట్టిన కార్యకలాపాలు, ఎస్.హె.జి. బ్యాంకు లింకేజి మైక్రో క్రెడిట్<br>బంగారు తల్లి కార్యక్రమ పురోగతి<br>ఆమ్ ఆద్మీ యోజన పురోగతి, ఇందిరా జీవిత బీమా యోజన<br>పౌష్టికాహార కమ్ - డేకే సెంటర్ల నిర్వహణ |
| 17. | ప్రాథమిక మరియు సెకండరీ పాఠశాలలతో పాటు విద్య | ఆయా పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయులు | పాఠశాలలో పిల్లలు చేరిన వివరాలు, పాఠశాలలను విడిచిపెట్టిన పిల్లల వివరాలు, పిల్లల గ్రాహక ప్రమాణాలపై నివేదిక<br>పదవ తరగతి ఫలితాల సమీక్ష<br>మధ్యాహ్న భోజన పథకం అమలు స్థితి - చేరిన పిల్లల సంఖ్య భోజనాన్ని అందించిన పిల్లల సంఖ్య - ఆహారనాణ్యత మొదలైనవి. |
| 18. | సాంకేతిక శిక్ష, వృత్తి సంబంధిత విద్య | ఐకెపి-విఓ అధ్యక్షుడు/ గ్రామ బుక్ కీపర్/ కమ్యూనిటీ రీసోర్స్ పర్సన్స్ | టైలరింగ్ కేంద్రాలు వంటి వృత్తి సంబంధిత శిక్షణా కేంద్రాల నిర్వహణ, ఇజిఎంఎం / ఆర్‌వైకె శిక్షణ వివరాలు |
| | | వర్క్ ఇన్‌స్పెక్టర్ గృహ నిర్మాణం | తాపీ పని శిక్షణ కార్యక్రమాలు |
| 19. | వయోజన, అనియత విద్య | సాకారీ భారత్ సమన్వయకర్త | పనిచేస్తున్న కేంద్రాల సంఖ్య, కేంద్రాలో నమోదు చేసుకున్న చదువురాని ప్రజల సంఖ్య, కొత్తగా చదువురాని వారి సంఖ్య పంపిణీ చేసిన అభ్యాసన సామాగ్రి |
| 20. | గ్రంథాలయాలు | పంచాయితీ కార్యదర్శి | గ్రామస్థాయి అద్దె గ్రంథాలయాల నిర్వహణ, పుస్తకాలు, మ్యాగ్జనుల లభ్యత, వార్తాపత్రికల చందా వివరాలు |
| 21. | సాంస్కృతిక కార్యకలాపాలు | పంచాయితీ కార్యదర్శి | పెన్షన్ పొందుతున్న కళాకారుల సంఖ్య, పెన్షనర్ల కోసం ఇతర సంక్షేమ చర్యలు<br>వివిధ ప్రభుత్వ కార్యక్రమాలపై జాగృతిని కల్పించడం కోసం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాల సంఖ్య. |
| 22. | మార్కెట్లు, జాతరలు | పంచాయితీ కార్యదర్శి | పంచాయితీ నియంత్రణ క్రింది మార్కెట్లలో సౌకర్యాల స్థితి |
| 23. | ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలతో పాటు ఆరోగ్యం పారిశుద్ధ్యం | ఎఎన్ఎం/ఎంపిహెచ్‌ఎ | సబ్ సెంటర్ల నిర్వహణ ఎస్.ఆర్. హెచ్.ఎం.<br>సడలింపు నిధుల వినియోగం<br>గ్రామాన్ని ఎన్నిసార్లు సందర్శించారు. నిర్వహించిన ఆరోగ్యశిబిరాల సంఖ్య నివేదించిన అతిసార కేసుల సంఖ్య. |

| | | | |
|---|---|---|---|
| 24. | కుటుంబ సంక్షేమం | ఎఎన్ఎం / ఆశా కార్యకర్త | అర్హులైన జంటల (ఇసి) సంఖ్య, తాత్కాలిక కుటుంబ ప్రణాళికను పాటిస్తున్న ఇసిల సంఖ్య<br>సంస్థాగత ప్రసవాల సంఖ్య, టీకాలు వేసే స్థితి<br>ఐఎంఆర్, ఎం.ఎం.ఆర్. స్థితి<br>గర్భిణులు, పాలిచ్చే తల్లుల సంఖ్య, వారి సంక్షేమం కోసం తీసుకున్న చర్యలు<br>జనని సురక్ష యోజన అమలు స్థితి<br>హెచ్ఐవి / ఎయిడ్స్ వ్యాప్తి ఏదేని ఉన్నట్లయితే<br>దీర్ఘకాలిక వ్యాధులపై సమాచారం |
| 25. | మహిళ, శిశు అభివృద్ధి | అంగన్‌వాడీ వర్కర్ | అంగన్‌వాడీ కేంద్రం పనితీరును సమీక్షించడం<br>అంగన్‌వాడీ కేంద్రంలో 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు, గర్భిణీ మహిళల నమోదు వివరాలు<br>అందిన, పంపిణీ చేసిన- ఆహార నిల్వలు, మిగిలినవి<br>బంగారు తల్లి మరియు అమృతహస్తం పథకాల పురోగతి<br>పోషకాహార లోపం గల గ్రేడ్ III మరియు IV వివరాలు |
| 26. | వికలాంగులు, బుద్ధిమాంద్యం గల వారి సంక్షేమంతో పాటు సాంఘిక సంక్షేమం | పంచాయితీ కార్యదర్శి | ప్రస్తుతమున్న పింఛన్ల సంఖ్య (ఎన్ఓఎపి, వికలాంగులు, వితంతువులు, నేతకారులు, గీతకారులు మొదలగువారు)<br>పంపిణీ చేసిన పింఛన్ల సంఖ్య, పింఛన్ల కోసం అర్హులైన వ్యక్తుల సంఖ్య |
| 27 | బలహీన వర్గాలు మరియు ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, షెడ్యూల్డు తెగల సంక్షేమం | పంచాయితీ కార్యదర్శి | లక్ష్యాలు, ఎంపిక చేసిన లబ్ధిదారుల సంఖ్య, మంజూరు చేసిన ప్రారంభించిన విభాగాల సంఖ్య<br>ఎస్.సి./ఎస్.టిలపై అత్యాచార సంఘటనలు, అట్టి సంఘటనల నియంత్రణ కోసం తీసుకున్న చర్యలు |
| 28 | ప్రజా పంపిణీ వ్యవస్థ | చౌకధరల దుకాణాల డీలరు/విఆర్ఓ | ఎఫ్‌పి దుకాణం పనితీరు సమీక్ష / పింకురేషను కార్డు, ప్రస్తుతమున్న తెల్ల రేషను కార్డుల సంఖ్య, కీలక రిజిస్టరును చదవడం.<br>బియ్యం, చక్కెర, కిరోసిన్ మొదలగు వాటి పంపిణీ వివరాలు - అందిన, పంపిణీ చేసిన, మిగులు నిల్వలు - అమ్మహస్తం ప్రగతిస్థాయి నివేదిక |
| 29 | కమ్యూనిటీ వ్యవస్థ నిర్వహణ | పంచాయితీ కార్యదర్శి | కమ్యూనిటీ హాళ్ళు, కమ్యూనిటీ స్థలాల స్థితి ఫలబోగ హక్కు వివరాలు (చెరువు గర్భంలో మొక్కల పెంపకం, వేలం పాటలు రెవెన్యూ మొక్కల పెంపకం నుండి ఆదాయం |
| | | విఆర్ఓ<br>లష్కర్/పిడబ్ల్యుసి వాచర్/సాగునీటి పని తనిఖీ అధికారులు | ఉమ్మడి భూములుగా ఉన్నట్టే ఉమ్మడి ఆస్తి వనరుల స్థితి<br>కాలువ గట్టుపై మొక్కల పెంపకం |
| | | ఎఎస్ఎస్/విటిడిఎ | ప్రమేయంతో సంరక్షించిన ప్రాంతం మొత్తం లబ్ధిపొందిన కుటుంబాల సంఖ్య |

*- డా. పి.కె. మహంతి*
*ప్రభుత్వ ముఖ్య కారదర్శి*

# కారుణ్య నియామకాల పరిధిలో రేషన్ షాపుల డీలర్‌షిప్పులు

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజనను పురస్కరించుకుని ఇరు ప్రాంతాలలోని చౌక ధరల దుకాణదారుల కుటుంబాలకు కారుణ్య నియామకాల ప్రక్రియ వర్తింపచేయాలని ఉమ్మడి రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయిస్తూ తాజాగా ఉత్తర్వు జారీ చేసింది.**

ఈ మేరకు రాష్ట్ర పౌర సరఫరాల శాఖ నుంచి ఫిబ్రవరి 28 వ తేదీన ఉత్తర్వులు (జీవో. ఎం.ఎస్. నం.4) జారీ చేస్తూ చౌక ధరల షాపు యజమాని ఎవరైనా మరణిస్తే ఆ స్థానాన్ని అతని కుటుంబంలోని ఒకరికి కేటాయించాలని నిర్ణయించినట్లు స్పష్టం చేసింది.

కొత్త విధానం 2009 తర్వాత అంటే గత అయిదేళ్లుగా మరణించిన చౌక ధరల షాపుల డీలర్ల కుటుంబ సభ్యులకు మాత్రమే కారుణ్య నియామకాలు వర్తిస్తాయని జీవోలో తెలిపింది.

పొరుగు రాష్ట్రాల్లో కారుణ్య నియామకాలు ఇంకా కొనసాగుతున్నాయనీ, ఆ విధానాన్ని పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ చౌక డిపోల డీలర్ల సంక్షేమ సంఘాలు పలు మార్లు నిరసన ప్రదర్శనలు నిర్వహించిన దృష్ట్యా పై విధంగా నిర్ణయించినట్లు జీవోలో వివరించింది.

చనిపోయిన డీలర్ కుటుంబంలోని సభ్యులకు వేరే ఉపాధి ఏదీ లేకుంటే కారుణ్య నియామకాలు అమలు చేయాలనీ, అవివాహిత కుమార్తె ఒక్కరే ఉంటే ఆమెకు ఆ షాపు డీలర్ షిప్పు కేటాయించాలనీ, నిర్ణీత వయోపరిమితిగల వారికే లైసెన్సు ఇవ్వాలనీ జీవో సూచించింది.

ఒకవేళ ఎవరికైనా కనీస విద్యార్హత లేకుంటే డీలర్‌షిప్పును కేటాయించిన మూడేళ్ళలో ఆ విద్యార్హత పొందేలా వెసులుబాటు కల్పిస్తున్నట్లు జీవోలో తెలిపింది.

అయితే చౌక ధరల షాపుపై ఎలాంటి కేసులూ నమోదై ఉండకూడదనీ, నిత్యావసర సరుకుల చట్టం కింద కేసులు పెండింగులో ఉండకూడదనీ జీవోలో పేర్కొంది.

(సమగ్ర పాఠానికై http://goir.ap.gov.in లో చూడండి)

◆

# ప్రభుత్వోద్యోగులకు నూతన పెన్షన్ విధానం

**రాష్ట్ర ప్రభుత్వోద్యోగుల కోసం నూతన పెన్షన్ విధానం (ఎన్.పి.ఎస్.) అమలుకు సంబంధించిన మార్గదర్శకాలతో రాష్ట్ర ప్రభుత్వం తాజాగా ఉత్తర్వులు విడుదల చేసింది.**

**ఈ మేరకు రాష్ట్ర ఆర్థిక శాఖ నుంచి మార్చి 7 వ తేదీన ఉత్తర్వు (జీ.వో. ఎం.ఎస్. నం.62) జారీ చేసింది.**

ఈ కొత్త పెన్షన్ విధానం 2004 సెప్టెంబర్ ఒకటో తేదీ తర్వాత నియమితులైన ప్రభుత్వోద్యోగులకు మాత్రమే వర్తిస్తుందని జీవోలో స్పష్టం చేసింది.

ఈ విధానంలో ఉద్యోగులు విధిగా ప్రతీ నెలా పొందే తమ జీతంలోని బేసిక్‌పే, డి.ఎ.ల నుంచి పదిశాతం మొత్తాన్ని పెన్షన్ స్కీమ్‌కు జమ చేయాల్సి ఉంటుంది. అలాగే ప్రభుత్వం నుంచి కూడా అంతే మొత్తం పెన్షన్ స్కీమ్‌కు జమ అవుతుందని జీవోలో వివరించింది.

సాధారణ పదవీ విరమణ పొందే సమయంలో ఉద్యోగి తనకు వచ్చే పెన్షను మొత్తంలో నలభైశాతం 'యాన్యుటీ' కొనుగోలుకు వినియోగించాలనీ, మిగిలిన మొత్తాన్ని నగదుగా పొందవచ్చనీ జీవోలో వివరించింది.

పదవీ విరమణకు ముందే అంటే డ్యూటీలో ఉంటూ ఎవరైనా చనిపోతే పెన్షన్ మొత్తాన్ని నామినీ లేదా చట్ట బద్ధమైన వారసులకు చెల్లించాలని జీవోలో సూచించింది.

(సమగ్ర పాఠానికై http://goir.ap.gov.in లో చూడండి)

◆

# ఈ – కామర్స్ పరిస్థితి



**దేశంలో ఈ-కామర్స్ మూడు పువ్వులు ఆరుకాయలుగా వర్ధిల్లుతోంది. 2008-09 ఆర్థిక సంవత్సరం నుంచి ఏటా 30 శాతం చొప్పున ఈ వ్యాపారం వృద్ధిచెందుతోంది. 2014-15 నాటికి ఇది 1,800 కోట్ల డాలర్లకు (సుమారు రూ. 1,11,600 కోట్లు) చేరుకునే అవకాశముంది. ఇండియాలో ఈ-కామర్స్ భవిష్యత్తుపై మెక్కైర్ ఈక్విటీస్ రీసెర్స్ రూపొందించిన నివేదికలో ఈ వివరాలు తెలిపారు.**

'పాశ్చాత్య దేశాలతో పోలిస్తే భారత్‌లో ఈ-కామర్స్ ఇంకా శైశవ దశలోనే ఉంది. ఇతర దేశాల స్థూల జాతీయోత్పత్తి (జీడీపీ) లో ఈ-కామర్స్ వాటా 1-3 శాతం ఉండగా, భారత్‌లో ఇది 0.6 శాతమే. అమెరికాలో 64 శాతం. చైనాలో 50 శాతం మంది ఇంటర్నెట్ ద్వారా వ్యాపార లావాదేవీలు నిర్వహిస్తుండగా ఇండియాలో కేవలం 12 శాతం మందే ఆన్‌లైన్ వినియోగిస్తున్నారు. ఈ నేపథ్యంలో దేశంలో ఈ-కామర్స్ విస్తరణకు అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి..... అని నివేదిక రూపకర్తలు అతుల్ సోనీ, నితిన్ మెహతాలు తెలిపారు.

### నివేదికలోని ముఖ్యాంశాలు

- ఇండియాలో మధ్య తరగతి జనాభా 30 కోట్లకు పైనే. ప్రస్తుతం ఈ-కామర్స్ కర్యాకలాపాలు తక్కువ స్థాయిలో ఉండడం, ఇంటర్నెట్ సేవలు మరింతగా అందుబాటులోకి వస్తుండడంతో ఈ-కామర్స్ భవిష్యత్తు అత్యంత ఆశాజనకంగా ఉంది.
- ప్రస్తుతం దేశంలో ఇంటర్నెట్ ఆధారిత కంపెనీలు రెండు (ఇన్ఫోఎడ్జ్, జస్ట్‌డయల్) మాత్రమే లిస్టయ్యాయి. లిస్టెడ్ కంపెనీల సంఖ్య పెరిగేకొద్దీ ఈ-కామర్స్ వృద్ధిచెందుతుంది.
- ఆదాయం, లాభాలపరంగా ఒకటి రెండేళ్లలో కొత్త మైలురాళ్లు అందుకుంటామని పలు ఈ-కామర్స్ కంపెనీలు ధీమాగా చెబుతున్నాయి.
- దేశంలో ఈ-కామర్స్ తీరు విభిన్నంగా ఉంటుంది. ఈ వ్యాపారంలో 71 శాతం వాటా ట్రావెల్స్‌దే. వృద్ధి రేటు పరంగా ఈ-టెయిలింగ్ (ఇంటర్నెట్ ద్వారా చేసే రిటైల్ వ్యాపారం) అగ్ర స్థానంలో ఉంది. 2009-13 మధ్యకాలంలో ఈ-టెయిలింగ్ ఏకంగా 59 శాతం వార్షిక వృద్ధిని సాధించింది. తద్వారా త్వరలోనే ఈ-కామర్స్ మార్కెట్లో 16 శాతం వాటాను చేజిక్కించుకోనుంది.
- దేశీయ యువత షాపింగ్ కోసం మొదటగా ఆన్‌లైన్‌నే ఎంచుకుంటుందని విశ్వసిస్తున్నట్లు నివేదిక తెలిపింది.

**- సి.ఎం.పి**




# స్థానిక పాలన – సుస్థిర అభివృద్ధి

**పల్లె సీమల సర్వతోముఖాభివృద్ధికి అధికార వికేంద్రీకరణకు, గ్రామ స్వపరిపాలనతో పంచాయితీలను బలోపేతం చేయడానికి, భారత రాజ్యాంగంలోని 73వ సవరణ ఆధారంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ......... 1994 ను అమలులోనికి తెచ్చింది.**

ఈ కొత్త శాసనం ద్వారా మూడు అంచెల పంచాయితీ రాజ్ వ్యవస్థ ఏర్పడింది.

73వ రాజ్యాంగ సవరణలో పేర్కొన్న విధంగా 243 జి. అధికారణం యొుక్క 11వ షెడ్యూలులో పేర్కొన్న 29 అంశాలను గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వాలు బదిలీ చేయాల్సి ఉంటుంది.

**29 అంశాలు**

1) వ్యవసాయం, 2) భూఅభివృద్ధి, భూ సంస్కరణల అమలు, భూసార పరిరక్షణ, 3) సాగునీరు, నీటి నిర్వహణ, వాటర్ షెడ్ అభివృద్ధి, 4) పశు సంవర్థక, పాడిపరిశ్రమ, కోళ్ళ పరిశ్రమ, 5) మత్స్య పరిశ్రమ, 6) సామాజిక అటవీ, తోటల పెంపకం, 7) చిన్నతరహా అటవీ ఉత్పత్తి, 8) ఆహార ప్రాసెసింగ్ పరిశ్రమ, 9) ఖాదీ, గ్రామీణ కుటీర పరిశ్రమలు, 10) గ్రామీణ గృహ నిర్మాణం, 11) మంచినీరు, 12) ఇంధనం, పశుగ్రాసం, 13) రోడ్లు, కల్వర్టులు, వంతెనలు కాలువలు, జలమార్గాలు, ఇరత కమ్యూనికేషన్ విధానాలు, 14) గ్రామీణ విద్యుదీకరణ, విద్యుచ్ఛక్తి పంపిణీ, 15) సాంప్రదాయేతర ఇంధన వనరులు, 16) దారిద్ర్య నిర్మూలన, 17) విద్య - ప్రాథమిక సెకండరీ పాఠశాలలు, 18) సాంకేతిక శిక్షణ - వృత్తి విద్య, 19) వయోజన విద్య - అనియత విద్య 20) గ్రంథాలయాలు, 21) సాంస్కృతిక కార్యక్రమాలు, 22) మార్కెట్లు, సేవలు, 23) ఆసుపత్రులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, డిస్పెన్సరీలు, ఆరోగ్యం, పారిశుధ్యం, 24) కుటుంబ

సంక్షేమం, 25) మహిళా, శిశు అభ్యుదయం, 26) సాంఘిక సంక్షేమం, 27) బలహీన వర్గాల సంక్షమం ముఖ్యంగా షెడ్యూల్డు కులాలు, తెగల సంక్షేమం, 28) ప్రజాపంపిణీ వ్యవస్థ, 29) సామాజిక ఆస్తుల నిర్వహణ.

పైన పేర్కొన్న 29 అంశాల బదిలీ పూర్తిగా, నిధుల, విధులు, సిబ్బందితో జరగాలి. అప్పుడే స్థానిక ప్రభుత్వాలకు పూజ్యబాపుజీ కలలుగన్న గ్రామస్వరాజ్యం సిద్ధిస్తుందనడంలో సందేహం లేదు.

సుస్థిరాభివృద్ధి అనేది ఒక సుదీర్ఘ ప్రణాళికవ్యూహం. ఒక సామాజిక, ఆర్థిక పర్యావరణ దృక్కోణాలమధ్య సుస్పష్టమైన సమతౌల్యాన్ని సాధించటమే. ప్రస్తుత ప్రజల అవసరాలు సమకూర్చటంలో, భవిష్యత్తు తరాల ప్రజల అవసరాలు తీర్చుకొనే విషయంలో రాజీపడని అభివృద్ధిని సాధించటమే సుస్థిరాభివృద్ధి. సుస్థిరాభివృద్ధి అనేది ఒక విస్తృత భావన. దీనిలో వివిధ రకాల అంశాలు ముడిపడి ఉన్నాయి. అనగా సామాజిక మూల ధన అభివృద్ధిలోను, ఉత్పాదక మరియు ప్రకృతి అభివృద్ధిలోను, వాటి నిర్వహణలోను వ్యవస్థా దృక్పథాన్ని అనుసరిస్తూ వర్తమాన మరియు భవిష్యత్ తరాల సంక్షేమాలన్నీ పెంపొందించడమే సుస్థిరాభివృద్ధిగా అర్థం చేసుకోవాలి. అభివృద్ధిని అంచనా వేస్తూ, వివిధ ప్రణాళికల కథకాల అమలు సుస్థిరతకు కొలమానంగా మరియు సూచికలుగా పరిగణించడం జరిగింది.

స్థానిక వనరుల సక్రమ నిర్వహణకు ప్రజలందరి భాగస్తామ్యం తప్పనిసరి. స్థానికస్థాయిలో ప్రజాస్వామ్యం తప్పనిసరి. స్థానిక స్థాయిలో ప్రజాస్వామ్య సంస్థలను బలోపేతం చేయటం ద్వారా స్థానిక వనరుల సుస్థిర నిర్వహణ మరియు మంచి వినియోగానికి అవకాశ కలుగుతుంది. స్థానిక పరిపాలనలో ప్రజల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా ప్రజా ప్రతినిధులతో అనేక కమిటీలు, సంఘాలు ఏర్పాటు చేయటం జరుగుతోంది. సరియైన సామర్థ్య నిర్మాణం చేపట్టడం ద్వారా స్థానిక అభివృద్ధి కార్యక్రమాలతో ప్రజల ప్రతిపాదనలకు, ప్రాజెక్టుల అమలు పర్యావేక్షణకు మ రియు స్థానిక ఆస్తుల నిర్వహణకు అవకాశం కలుగుతుంది. సమాజంలోని పౌరులందరూ సుస్థిరాభివృద్ధిలో భాగస్వాములు కావటం జరుగుతుంది.

సుస్థిరాభివృద్ధి సాధించేందుకు సమన్వయ ప్రణాళికలతో, పారదర్శకతతో మరియు వివిధ ప్రభుత్వ విభాగాల సమన్వయంతో విధానాలు అమలుచేయాల్సిన అవసరం వున్నది. సమాజంలోని పౌర సమాజం, స్వచ్ఛంద సేవా సంస్థలు, ప్రయివేటు సంఘాలు, విద్యా వైజ్ఞానిక సంఘాలు, కార్మిక సంఘాలు మొదలైన ప్రజాసంసథలు ప్రణాళికీకరణలోను మరియు వాటి అమలులోను భాగస్వామ్యులుగా చేయటం ద్వారా సుస్థిరాభివృద్ధి దిశవూపు నయనించవచ్చును.

స్థానిక పాలనలో ప్రజా సంస్థలను బలోపేతం చెయ్యటం ద్వారా ప్రజల భాగస్వామ్యాన్ని పెంచటం ద్వారా స్థానిక స్థాయిలో సామర్థ్యం, నిర్మాణాన్ని పెంపొందిచుటం ద్వారా సుస్థిరాభివృద్ధి వైపు అడుగులు వెయ్యవచ్చును. ప్రజల మరియు వివిధ ప్రజా సంఘాల భాగస్వామ్యాన్ని స్థానిక పాలనలో పెంపొందించేందుకు పటిష్టమైన యంత్రాంగాన్ని రూపొందించుకోవాలి. కేంద్ర రాష్ట్ర స్థాయిలలో అమలు జరిగే ప్రాయోజిత కార్యరకమాలపై సమన్వయ ప్రణాళికలతోను, పారదర్శకతతోను, వివిధ ప్రభుత్వ విభాగాల సహకారంతోను, ప్రజాప్రతినిధులు, పౌర సేవా సంస్థలు, ప్రజా సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు, విద్యా వైజ్ఞానిక సంఘాలు, భారత నిర్మాణ్ వాలంటీర్లు కార్మిక సంఘాలు, శ్రమశక్తి సంఘాలు వగైరాల భాగస్వామ్యంతో సుస్థిరాభివృద్ధిని సాధించవచ్చును. స్థానిక వనరుల సక్రమ వినియోగానికి, నిర్వహణకు ప్రజలందరినీ భాగస్వాములుగా చెయ్యాలి. స్థానిక పాలనలో ప్రజలు, ముఖ్యంగా మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతైనా వున్నాది.

ప్రజా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసూలు చేసే పన్నుల నుండి కొంత శాతం గ్రామ పంచాయితీల మనుగడకు, గ్రామ ప్రజల సౌకర్యాలకు, గ్రామీణాభివృద్ధికి గ్రామ పంచాయితీలకు కేటాయించాలి.

పంచాయితీ వ్యవస్థలో మొట్టమొదటి సారిగా రాష్ట్ర ప్రభుత్వం, గ్రామ సభలో 29 అంశాలను సమీక్షించే విధంగా, అన్ని శాఖల గ్రామస్థాయి అధికారులు, గ్రామసభకు జవాబుదారీగా ఉండే విధంగా, ఆదేశాలు జారీ చేయడం జరిగింది. (జి.ఓ.ఎం.ఎస్.నెం. 791 సాధారణ పరిపాలన తేది 07.11.2013) పంచాయితీల ఆర్థిక, సామాజిక, న్యాయ అంశాలు మరియు ప్రణాళికా రచన, పారదర్శకంగా వాటి అమలుకు ప్రభుత్వం తాజాగా జారీ చేసిన ఆదేశాలవల్ల అవకాశం ఏర్పడింది.

గ్రామ పంచాయితీలు స్థానిక స్వయం ప్రభుత్వాలుగా ఎదగడానికి వివిధ శాఖల సమన్వయం ఎంతగానో ఉపయోగపడుతుంది. నిర్ణయాల అమలులో ప్రజల భాగస్వామ్యం పెరుగుతుంది.

నాణ్యమయిన, సుస్థిరమయిన అభివృద్ధి జరుగుతుంది.

న్యాయ పంచాయితీలు ఆవిర్భవించి, నిష్పక్షపాతంగా న్యాయాన్ని సమకూరుస్తూ, ప్రభుత్వ న్యాయస్థానాలపై వుండే పనిభారాన్ని తగ్గించాలి.

గ్రామపంచాయితీల నిర్వహణలో ఇతర అధికార సంస్థల జోక్యం ఉండరాదు.

ప్రజలకు అందుబాటులో వుండే, ప్రజల భాగస్వామ్యంతో ప్రజలకు సేవలందించేది ఒక్క పంచాయితీరాజ్ మరియు గ్రామీణాభివృద్ధి వ్యవస్థ మాత్రమే !

**- కె.యాదయ్య**
**సీనియర్ ఫ్యాకల్టీ, సి.డి.పి.ఎ.**

# భాషా నైపుణ్యాలుంటేనే ముందడుగు

**భాషను వినడానికి, మాట్లాడటానికి, చదవడానికి, రాయడానికి ఉపయోగిస్తాం. కాబట్టి వినే, మాట్లాడే, చదివే, రాసే నైపుణ్యాలను విద్యార్థులు చక్కగా అభివృద్ధి చేసుకోవడం ద్వారా తెలుగు భాషను సుసంపన్నం చేయవచ్చు. భాషానైపుణ్యాలను బోదనలో అభివృద్ధిపరిచి మాతృ భాషపై పట్టుసాధించుటకు తెలుగు బోధకులు కృషి చేయాల్సి అవసరం ఎంతైనా ఉంది. భాషపై సంపూర్ణమైన పట్టును కలగచేసేవి భాషానైపుణ్యాలే. ఇవి నాలుగు రకాలుగా ఉంటాయి. వినడం, రాయడం, మాట్లాడటం, చదవడం, అనే నాలుగు రకాలైన భాషానైపుణ్యాలు ప్రతివానికి వచ్చి ఉండాలి. తెలుగు భాషా సాధానికి భాషా నైపుణ్యాలు మూలాల వంటివి. భాషాకౌశలాలను అభివృద్ధి చేసుకొని, భాషను బతికించాల్సిన అవసరం భాషకు సంబంధించిన మర్యాదలను నిత్యం సమాజం నుంచి నేర్చుకోవాల్సి ఉంది. మానవ సమాజంలో అద్భుతమైన సాధనాలలో భాష అతిప్రధానమైనది. కొన్ని భాషలకు లిపి ఉండదు. నేటి సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌లు, యం.బి.ఎ. యం.సి.ఎ విద్యార్థులతో సహా అన్ని బహుళజాతి సంస్థలలో పనిచేయడానికి లాంగ్వేజ్ స్కిల్స్ అతిప్రధానమైనవి.**

ఏ భాషలోనైనా మొట్టమొదటిసారిగా జరిగే వికాసం వినడమే. శ్రవణేంద్రియాల ద్వారా ఎంత చక్కగా వినగలిగితే అంత చక్కగా మాట్లాడే నైపుణ్యం అలవడుతుంది. వినడం ఒక చక్కని కళ. అందరికి వినడానికి ఓపిక లేకపోవచ్చు. చాలా మంది సక్రమంగా వినకుండా ఏదోఏదో మాట్లాడుతూ తమతమ స్థాయిలనుకోల్పోతున్నారు. 'ఎ గుడ్ లిజనర్ బికేమ్ ఎ గుడ్ స్పీకర్) అనే సామెత ఆంగ్లలో ప్రసిద్ధికెక్కింది. బాగుగా విన్నవాడు బాగుగా మాట్లాడగలడు. శ్రద్ధ, ఏకాగ్రత కుదిరితేనే వ్యక్తి సమగ్ర వికాసాన్ని సాధించినట్లవుతుంది. మనం రేడియోలో వినే వార్తలు, పాటలు, రాజకీయ నాయకుల ఉపన్యాసాలు మనల్ని ఎంతగానో ప్రభావితం చేస్తాయి. కొన్నిసార్లు అభిమాన హీరో, హీరోయిన్లు, అభిమాన యాంకర్‌లు చేసే విన్యాసాలు శ్రోతలను మంత్రముగ్ధులను చేస్తాయి.

శిశువు పుట్టుకతోనే వినడం అనే ప్రక్రియతో ఆరంభమై పాఠశాలలకు చేరాక మాతృభాషా ఉపాధ్యాయులు ద్వారా చక్కని ఉచ్ఛారణను కలిగి ఉంటాడు. ధ్వనులను గ్రహించడం, వాటిని ఉచ్చరించడం, స్వరభేదాలను గుర్తించడం ఇవన్ని ఉత్తమ శ్రోత లక్షణాలు. శ్రవణ నైపుణ్యాలు దైనందిన జీవితంలో ఎంతో మేలు చేస్తాయి. ఏకాగ్రతతో విన్న ప్రతిఅంశం జీవితాంతం గుర్తుండిపోతుంది. భాషా అధ్యయనం నిరంతర ప్రక్రియ దానికి వయోబేధం లేకుండా నేర్చుకుంటే భాషఅభ్యున్నతికి కృషి చేసిన వారు అవుతారు. మనం మాట్లాడే భాషా విధానాన్ని బట్టి మన బాడీలాంగ్వేజ్‌ని బట్టి, మనస్వరం స్థాయిని బట్టి మనకు లాభనష్టాలు ఆధారపడి ఉంటాయి. చాలాసార్లు వినికిడి లోపాలవల్ల ఎన్నో సమస్యలు ఏర్పడి తమ స్థాయిని దిగజార్చుకున్నవారు లేకపోలేదు. భగవంతుడు మనకు ఒక నోరు రెండు చెవులను ఇచ్చినది ఎక్కువగా విని తక్కువగా మాట్లాడమని చెప్పడం కోసమే. సైలెన్స్ ఈస్‌గోల్డెన్ టాకింగ్ ఈస్ సిల్వర్ అనే సామెత అక్షరాలనిజం. వినటం మూగవాని లక్షణంగా భావించకూడదు. అది బలహీనత, పిరికితనం అంతకంటే కానేకాదు. ఒకరు చెప్పేది శ్రద్ధగా వినడం అంతర్గత క్రమశిక్షణకు పునాది. నాలిక ఉన్నదికదా అని దానిని అదుపులో ఉంచుకోకపోతే మనోనిగ్రహం కోల్పోయి పిచ్చివానిలా తయారైనా వారు ఉన్నారు.

మాటల అర్థాలు ఆవభావాలపై అతని ఉద్వేగంపై, అతడు వ్యక్తం చేసే సమయంపై ఆధారపడి ఉంటాయి. కొన్నిసార్లు శ్రోతలు మౌనంగా ఉంటే కూడా దానికి వేరే అర్థం ఉండవచ్చు శ్రవణం అంటే ఒకరు చెప్పిన మాటలు మక్కికి మక్కి జ్ఞాపకం ఉంచుకోవడం కాదు విన్న మాటలను జ్ఞాపకం ఉంచుకోవడం కూడా శ్రవణ ప్రక్రియలో అంతర్భాగమే. విద్యార్థులు 10 నిమిషాలలో విన్న ఉపన్యాసాన్ని వెనువెంటనే 50 శాతం మరిచిపోతారు. మరుసటి రోజు మరో 15 శాతం జ్ఞాపకం ఉంచుకుంటారంటే వినడాన్నికున్న ప్రాధాన్యత అర్థం అవుతుంది. సంస్థలలోనూ, కార్యాలయాలోనూ, ఉద్యోగబాధ్యతను సక్రమంగా నిర్వహించాలంటే పై అధికారులతో చీవాట్లు తినకుండా ఉండాలంటే వినడం అనేది చాలా ముఖ్యమైన పాత్ర వహిస్తుంది. ■

# ప్రకృతి రక్షణే - భవిష్యత్తుకి భరోసా

**"ప్రతి మనిషి అవసరానికి ప్రకృతి అందిస్తుంది గాని,**
**ప్రతి వాడి దురాశకూ కావలసినంతగా ప్రకృతి ఇవ్వలేదు" - *మహాత్మాగాంధీ***

**మనిషి మనుగడ ప్రకృతి అనుకూలతపై ఆధారపడి వుంటుంది. ప్రాచీనం నుండి నవీన మానవుడి అభివృద్ధిలో ప్రకృతి పాత్ర విలువ కట్టలేనిది మరియు అవిభాజ్యమైనది. ప్రాచీన మానవుని జంతుప్రాయ జీవితం పరిణామ క్రమంలో విలక్షణతకు దారి తీసి ఇప్పుడు మనమంతా చెప్పకునే అత్యాధునిక మరజీవితానికి పాదుక వేసింది ప్రకృతిలో లభించే వనరులే కారణం. పంచభూతాలుగా విశ్లేషించుకొనే గాలి, నీరు, అగ్ని, ఆకాశం, భూమి సరియైన దిశలో పరిణామం లేదా మనగలిగినంతకాలం మనిషి జీవితం సునాయాసమే. కానీ వికృత దిశలో పయనిస్తే మనిషి మనుగడ ప్రశ్నార్థకమే.**

నవీన మనిషి ఎంత ఎత్తుకి ఎగబాకినా, ప్రకృతి సహకారం, సమన్వయం, అత్యంత ఆవశ్యం. ఈ సృష్టిలో పరమాత్మ నుండి అకాశం, అకాశం నుండి వాయువు, వాయువు నుండి అగ్ని, అగ్ని నుండి నీరు, నీటి నుండి భూమి, భూమి నుండి వృక్షాలు, వృక్షాల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు ఈ ఉత్పత్తి క్రమంలో ఉద్భవించాయి. దీన్ని బట్టి వృక్షాలు ఎంత ప్రాచీనమైనవో సృష్టిలోని జీవోత్పత్తికి ఎంత అవసరమో ద్యోతకమవుతున్నది.

మనిషి జన్మతహా జ్ఞానజీవి కాదు. కానీ పరిణామక్రమంలో



జీవరాశుల తర్వాత జన్మించాడు. పుట్టగానే పక్షిలా ఎగరలేదు, పాములా ప్రాకలేదు, లేడిలా పరుగెత్త లేదు మరియు సింహంలా వేటాడలేదు. కానీ క్రమేపి విజ్ఞాన పిపాసిగా జ్ఞానార్జన యజ్ఞం చేసిన రుషిలా జ్ఞానంతో పాటు సృష్టిలోని సకల జీవులపై ఆధిపత్యాన్ని ఆర్జించాడు.

ప్రకృతి మరియు పర్యావరణ ఆవశ్యకత ప్రస్థావన మన మతాలలో సయితం గోచరమవుతున్నది. ప్రాచీన కాలంలో మానవులు ప్రకృతి ఆరాధకులు. ప్రకృతిలో పంచభూతాలు ప్రధానమైనవి. ఆధారపడిన మనిషి గౌరవం లేదా భయంతో వాటిని పూజించటం గమనార్హం. ఈ నేపథ్యంలో ప్రకృతి ఆరాధకులుగా వుంటూ, వాటి రక్షణలో ప్రముఖ పాత్రను పోషించారు.

కాలక్రమేణ నాగరికత నేర్చుకుంటున్న క్రమంలో సరైన జీవనశైలి అలవరచుకోవటానికి ఒక్కొక్కరు ఒక్కొక్క పద్ధతిని అలవరచుకున్నారు. ఆ జీవన విధానమే ఒక్కొక్క మతంగా ప్రపంచంలో ప్రసిద్ధి చెందాయి. ఏ మతంలో అయినా, మనిషి ప్రకృతిలో మమేకమై జీవించటానికే ప్రాధాన్యతనిచ్చారు. ప్రకృతి సహకరించకుంటే సృష్టిలో ఏ జీవికూడా మనలేదనే సత్యాన్ని వేల సంవత్సరాల క్రితమే మన పురాణేతిహాసాలు, గ్రంథాలు, ఉపనిషత్తులు ఎలుగెత్తి చాటాయి.

సంప్రదాయ భారతదేశంలో చెట్టును బ్రహ్మదేశాలనీ, జంతువులు పక్షులు దేవతల ప్రతి రూపాలని హిందూ మత పురాణాలు వర్ణించాయి. మన మతాలు, సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు, రీతి రివాజు, సద్భావం పెంచే మత సాహిత్యం, ధ్యాన చింతనా మార్గాలు, పరమగురు పరంపరలు, ప్రచార మాధ్యమాల విజ్ఞానం ఏవీకూడా మన పరిసరాల గురించి గానీ, ప్రకృతి గురించి గాని మనలో నిజమైన

ప్రేమను కాదు గదా, చిన్నపాటి కదలికను కూడా సృష్టించలేక పోయాయి ప్రకృతిలోని పంచభూతాలు వాటి ధర్మాలను తూచా తప్పకుండా నిర్వర్తించి మానవాళికి అవసరమైన వనరులను ప్రసాదిస్తుంటే చివరకి దురాశ, స్వార్థంతో మనిషి వాటి పాలిట శత్రువై తనకు తాను శిథిలమై పోవటాన్ని జ్ఞానమెరిగిన ప్రతి ఒక్కరు గ్రహించాలి.

### ప్రకృతికి మనిషే శత్రువు

ప్రపంచంలోని ప్రతి మనిషి ఆస్తికుడో, నాస్తికుడో అయివుంటాడు. ఒకవేళ రెండింటికి వర్తించని మనిషయినా సరే, అందరిలో సమానంగా కనిపించే సహజమైన జబ్బు ఒక్కటే, ప్రకృతి మరియు పరిసరాలపై తెలిసో తెలియకో పగబట్టినట్లు ప్రవర్తించటం. ఆధునిక ప్రపంచం

కనిపెట్టిన సవాలక్ష సాంకేతిక విశేష పరికరాలు మనిషికి సమాచారాన్ని, విజ్ఞానాన్ని ఇచ్చినంతగా విశాలమైన దూరదృష్టిని, సుజ్ఞానాన్ని, విశాల హృదయాన్ని ప్రసాదించలేక పోయాయని చెప్పటానికి మనం, మనం ఎంచుకున్న ప్రభుత్వాలు, మనలో ఒక భాగమైన రాజకీయ నాయకులు, అధికార యంత్రాంగం చేస్తున్న అసమతుల్య విధానాలే నిదర్శనాలు.

ప్రకృతి సమాజంలో భాగమే కనుక మన సదుద్దేశాల్ని ఆచరణలో పెట్టడానికి మతం, కులం ప్రాంతాలతో సంబంధం లేకుండా సమస్త మానవాళి నడుం బిగించాలి. ఇటువంటివి సాధ్యం కావడానికి ఏదో ఒక రూపంలో ఎవరి ప్రయత్నం వారు చేయవలసిన పుణ్యకాలం దగ్గరపడింది.

## పురోగమనమా... తిరోగమనమా?

ప్రకృతి అంతా ఒక చక్రభంధం. ప్రకృతిలోని ప్రతి ప్రాణి ఇంకొక ప్రాణిపై ఆధారపడి జీవిస్తుంది. ఈ నేపథ్యంలో మనిషి ఎప్పుడైతే మన నుండి వేరయ్యాడో అప్పుడే ప్రకృతి నుండి కూడా విడిపోయాడు. మానవుడు విద్య, పారిశ్రామిక, శాస్త్ర, సాంకేతిక రంగాలలో విప్లవాత్మకమైన అభివృద్ధి సాధించాడు. భారతావనికి స్వాతంత్ర్యం సిద్ధించిన సమయంలో 37 కోట్లున్న జనాభా నేడు 120 కోట్లకు చేరింది. తలసరి ఆదాయం రెండింతలయింది. మనిషి జీవన ప్రమాణం 55 నుండి 65 ఏళ్ళకు చేరింది.

భూమి, జలం చివరకు ఆకాశాన్ని సయితం తన అవసరాలకు మరియు విలాసవంతమైన జీవితానికి ఒక వనరుగా వాడుకొనే జ్ఞానశక్తిని సమకూర్చుకున్నాడు. కానీ అభివృద్ధి భావిజీవితానికి ప్రతిబంధకంగా పరిణమించకూడదు. పెరుగుతున్న జనాభా అవసరాలను తీర్చడానికి ప్రకృతిలో భాగమైన భూమి, అడవులను వుపయోగించుకోవటం సహజం. కానీ, మానవాళి స్వార్థం వల్ల వాటి పునరాభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టక పోవటం మనిషి సంకుచిత స్వభావానికి దర్పణం పడుతుంది.

ప్రకృతి ప్రసాదిత వనరులు మనతో అంతంకాకుండా భావి ప్రజానీకానికి అందించే సుస్థిర అభివృద్ధిని కాంక్షించాలి. పల్లెలో ఒకనాడు పెరుగు, మజ్జిగను అమ్మేవారిని చూసి చీదరించుకొనే వారు. కానీ నేడు త్రాగే నీటితో వ్యాపారం చేస్తూ మనిషి అవసరాలతో వ్యాపారం చెయ్యటం, ఆ అవసరాలను సృష్టించి లాభమే పరమావధిగా భావించే సంకుచిత మనుషుల కంటే చెట్టు, పుట్ట, రాయి, రప్పలే నయం అని సగటు మనిషి నిట్టూర్చే దీన, అవహేళన స్థితిలో మనుషులుండటం ప్రమాదకరం.

వాస్తవానికి మనిషి వుపయోగించుకున్న ప్రతి వనరుకి ప్రత్యామ్నాయంగా దానిని పున:వృద్ధిచేయటం బాధ్యతగా భావించాలి. కానీ, ఈ విషయంలో ప్రభుత్వాల దగ్గరి నుండి ప్రతి ఒక మనిషి వరకు జరుగుతున్న నష్టాన్ని అంచనా వేయటంలో వైఫల్యం చెందుతూనే ఉన్నాము.

ముఖ్యంగా ప్రకృతి పరంగా జరిగే నష్టం పూడ్చలేనిదనే 'స్పృహ' మనిషిలో లోపించటం బాధాకరం. అణుశక్తిని సృష్టించుకోగలిగే పురోగమనమా? స్వచ్ఛమైన జీవన విధానం నుండి కాలుష్యపు కోరలలో చిక్కుకొనే తిరోగమనమా?

## గ్రామాల అభివృద్ధే దేశాభివృద్ధి

నేటికి దేశ జనాభాలో సుమారు 70% మంది పల్లెల్లో జీవించటం గమనార్హం. ప్రాచీనకాలం నుండి భారతీయ సమాజం ప్రకృతి వనరులపై ఆధారపడ్డ చేతివృత్తులు, వ్యవసాయం, వ్యవసాయ ఆధారిత పనులు చేస్తూ జీవనం గడిపేవారు. అందువలన నాటి పెద్దలు సామాజిక బాధ్యతతో ఆలోచించి చేసినటువంటి వ్యాఖ్యానాలు ఒకప్పటి పల్లెల పరిస్థితి వేరు, ఇప్పటి పరిస్థితి వేరు. నాటి 'సంపద' అనే అర్థం మారి పోయినది.

వాస్తవానికి పల్లెటూర్లలో ఆర్థిక, సామాజికపరంగా మంచి అభివృద్ధే జరుగుతుంది. ప్రతి ఇంట్లో ఒక కలర్ టీ.వి, ఇంటికో ఫోన్ స్థానంలో మనిషికో ఫోన్, రోజువారి ఖర్చు చేసే ఆర్థిక వనరులు ప్రతి ఒక్కరికి అందుబాటులో వున్నాయి. అభివృద్ధి పేరుతో మహావృక్షాలు నెలకొరిగాయి. తిరిగి వాటి స్థానంలో మరొక మొక్క నాటాలనే స్పృహ మనలో చాలా మందికి లేదు.

భవిష్యత్తరాలకు తరగని సంపదను కూడబెట్టే ఆరాటంలో తన పిల్లలకు బ్రతుకు లేకుండా చేస్తున్నామనే మర్మాన్ని మరువటం, తాను కూర్చున్న కొమ్మను తనే నరుక్కున్న చందంగా వున్నది. అక్షర జ్ఞానం లేని రోజులలో మన పూర్వీకులు అసలైన సంపద విలువను గుర్తించి వారి ముందు తరాలకు స్వచ్ఛమైన ప్రకృతిని ప్రసాదించారు. అటువంటి వనరులను మొత్తం వాడుకొని తిరిగి తమ వారసులకు లేకుండా చేస్తూ పిల్లల కోసం జీవితాలనే త్యాగం చేస్తున్నామనే భ్రమలో మనం నివసిస్తున్నాం.

వందల సంవత్సరాలకు కరగని ప్లాస్టిక్ భూమి, వేల అడుగుల లోతుకు చేరిన నీళ్ళు, చెట్లు నరికి వాహనాల ద్వారా అందించే కాలుష్యపు గాలి ఇలాంటి సంపదనే మనం మన పిల్లలకు అందిస్తున్నామనే విషయాన్ని అందరం మరిచిపోతున్నాము.

మనం చేసే ఈ పనుల వల్ల భావితరాల పిల్లలకు జీవితాన్నే లేకుండా చేసిన చరిత్రహీనులుగా మనకో స్థానాన్ని సుస్థిరం చేసుకుంటున్నాము. సృష్టిలోని ప్రతి ప్రాణి పర్యావరణ రక్షణ చేస్తుంది ఒక్క మనిషి తప్ప! క్రూర మృగం మొదలు తేనెటీగ వరకు తమకు అవసరమైన మేరకు మాంస, ఫలాలను భుజించి అంత మేరకు ప్రకృతి రక్షణతో భాగమవుతుంది. ఇవన్నీ ఏ గురువుల వద్ద విద్య నేర్చుకోలేదు. అయినా అవి ఎంత వివేకంతో ఆలోచిస్తున్నాయి.

ప్రకృతి విశ్వసంపద. ఇది సమస్త జీవరాశుల సమిష్టి సంపద. విశ్వాన్నంత తన మదిలో బంధించిన మానవుడు, విశ్వంలోనే విజ్ఞానం కలిగి ఆలోచించగలిగే మానవ జాతి మాత్రమే ప్రకృతిని కాపాడే ప్రయత్నం చెయ్యకుండా కృతఘ్నులుగా మిగిలిపోతున్నాము. ఈ నేపథ్యంలో మనం విజ్ఞానంతో చెయ్యాల్సింది కృతజ్ఞతా లేక కృతఘ్నుతా? బాధ్యతగా ఆలోచించే సమయం ఇప్పటికే మించిపోయింది!

## అభివృద్ధి జరగాలంటే పర్యావరణ హననం జరగాల్సిందేనా!

పర్యావరణాన్ని కాపాడుకుంటూ సుస్థిర అభివృద్ధిని సాధించాలనే లక్ష్యం ప్రతి ఒక్కరి మదిలో వుండాలి. అలాకాకుండా అభివృద్ధి పేరుతో జరిగే పర్యావరణ నష్టం ద్వారా మనమొక్కరమే కాదు, భూమిపైన వున్న సకల జీవరాశులతో పాటు ఈ భూమాత భవితనే ప్రశ్నార్థకంగా

# గణాంక శాఖ మొదటి బ్యాచ్ ఎ.డిలు, ఎ.ఎస్.ఓ.ల 28 రోజుల శిక్షణా ముగింపు

**రాష్ట్ర గణాంక శాఖ ఎ.డి.లు & ఎస్.ఓల శిక్షణ మొదటి బ్యాచ్ ముగింపు కార్యక్రమం ఏఎంఆర్-అపార్డ్ లో 8.3.2014న జరిగింది. ఈ ముగింపు సమావేశంలో అపార్డ్ డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్ పాల్గొన్నారు.**

ఈ సందర్భంగా శిక్షణలో బోధనా అంశాలుపైన వసతులు, నాణ్యత, శిక్షణ టూల్స్‌పై శిక్షణాధికారులు విలువైన సమాచారంను అందించడం జరిగింది. స్థానిక పీల్డు స్థాయిలో వాస్తవాలను ఎలా సరి చేయాలనే అంశాలను బోధించడం వలన శిక్షణ 90% ఉపయోగకరంగా ఉందని శిక్షకులు అన్నారు. తగిన సమయంలో ఈ శిక్షణకు హాజరవటం వలన అధికారుల బాధ్యతలు, విధులను ఎంత పారదర్శకతతో నిర్వహించ వలెనో స్పష్టమైందని చెప్పారు. అపార్డ్‌లో వసతులు, యోగ, ప్రణయామం తదితర సౌకర్యాలను అందజేయుట వలన ఎంతో నేర్చుకొన్నామని శిక్షణ పొందినవారు తమ ఫీడ్‌బ్యాక్‌లో చెప్పారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్రగణాంక శాఖ డైరెక్టరు డా॥ డి. దక్షిణామూర్తి, అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు తదితర అధికారులు పాల్గొన్నారు.

**సి.ఎం.పి**

# గ్రామీణ యువతకు గ్రామీణాభివృద్ధిలో సర్టిఫికేట్ కోర్సు సి-సాట్

**ఎ.ఎం.ఆర్. అపార్డు సెంటర్ ఫర్ సోషల్ ఆడిట్ విభాగం, సొసైటీ పర్ సోషల్ ఆడిట్ అకౌంట్ బిలిటీ మరియు ట్రాన్స్‌పరెన్సీ శాఖ వారి సంయుక్త ఆధ్వర్యంలో 3 వారాలు గ్రామీణ యువతకు సర్టిఫికెట్ కోర్సును ప్రత్యేకంగా గ్రామ సోషల్ ఆడిటర్స్‌కు) నిర్వహించడం జరిగింది. కోర్సు ముఖ్యోద్దేశ్యం గ్రామాభివృద్ధిలో అమలగుచున్న పేదరిక నిర్మూలన, విద్యా, భూసంస్కరణలు తదితర అంశాలలో సామాజిక ఆడిట్ పక్రియను గూర్చి మరియు వ్యక్తిత్వం కమ్యూనికేషన్ స్కిల్స్‌ను అభివృద్ధి చేయుటకు మార్చి 1 నుండి 21 వరకు అపార్డులో కోర్సు నిర్వహించబడింది. ఇందులో పని చేయువారికి అభివృద్ధి కార్యక్రమాల అమలు మీద అవగాహన కల్పించడం జరిగింది.**

ఈ కోర్సులో తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కృష్ణా, గుంటూరు, కర్నూలు, కడప, చిత్తూరు, మెదక్, మహబూబ్‌నగర్, నల్గొండ, నిజామాబాద్, కరీంనగర్ నుండి 40 మంది పాల్గొన్నారు.

Printed & Published by: G.D. Priyadarshini, Director, on behalf of Andhra Pradesh Academy of Rural Development, Printed at Caxton Offset Pvt. Ltd., 11-5-416/3, Red Hills, Hyderabad-4. A.P. Published at Andhra Pradesh Academy of Rural Development, Rajendranagar, Hyderabad-30, Rangareddi. **Editor : G.D. Priyadarshini**

మారుస్తుంది. ప్రకృతి అమ్మలాంటిది. అమ్మ ఆరోగ్యంగా వుంటేనే బిడ్డకు భవిష్యత్తు వుంటుంది. అభివృద్ధి పేరుతో అమ్మ అవయవాలను అమ్ముకుంటే అనారోగ్యానికి గురైన అమ్మ ఆరోగ్యకరమైన బిడ్డలను ఎలా తయారు చేయగలదు. ఈ విపత్కర పరిస్థితులలో అమ్మలాంటి ప్రకృతిని రక్షించుకుందామా లేకుంటే సంహరించి భక్షిద్దామా?

### పర్యావరణ రక్షణ మన బాధ్యత

గత దశాబ్దకాలంలో ప్రకృతి ప్రకోప ఉపద్రవాలైన సునామీలు, భూకంపాలు, వరదలు, కరువు, ఆమ్ల వర్షాల విషఫలాల చేదును మానవాలి రుచి చూసింది. అటువంటి చేదు రుచులు అనుభవించిన వారికే తెలుస్తుంది. కాబట్టి ప్రతి మనిషి ప్రకృతి, పర్యావరణ రక్షణ బాధ్యతను అంకితభావంతో నిర్వర్తించాలి. అనంతకోటి జీవరాశుల పుట్టుకకు ఆధారమై వాటి మనుగడకు జీవనాధారమైన ఈ పుడమి తల్లి ఆరోగ్యమే ఇప్పుడు యావత్ ప్రపంచానికి ప్రశ్నార్థకంగా మారింది. తల్లి ఆరోగ్యం బిడ్డకు క్షేమమైనట్లే, పుడమి పచ్చగా వుంటేనే సమస్త ప్రాణులూ ఆరోగ్యంగా వుంటాయి. ఐతే అంతటి అపురూపమైన భూదేవిని కూడా అనారోగ్యానికి గురిచేస్తున్న మానవ దుశ్చర్యల్ని మనం ముందుగా నిరసించాలి. ఈ క్రమంలో మనల్ని మనం ఆత్మపరిశీలన చేసుకోవాలి.

ఈ భూమిపైన వున్న నదీనదాలు, సతత హరిత మహారణ్యాలు మనకు అన్నదముల వంటివని ప్రేమించి గౌరవించాలి. అలా సంరక్షించపోతే భావితరాలు ఒక రోజు కేవలం కరెన్సీ నోట్లని మాత్రమే ఆహారంగా తీసికోవాల్సి వస్తుందనే వాస్తవాన్ని గ్రహించాలి.

పర్యావరణ పరిరక్షణ దిశగా అందరం ఉద్యమిద్దాం, చేయి చేయి కలుపుదాం! పచ్చని చెట్లని పెంచుదాం!

*– డా॥ గుండ్రాతి వెంకట నారాయణ,*
*ఎం.పి.డి.ఓ. పాకాల (మండలం), చిత్తూరు (జిల్లా)*

## ఎన్నికలు -2014

ఎన్నికలు
దేశ భవిష్యత్తుకు
నిదర్శనం
దేశానికి నాయకుల
ఎంపిక

దేశ అభివృద్ధికి తోడ్పాటు
అందుకే
అమ్ముకోకు నీ ఓటును.
మంచివాడికి వెయ్యి

నీ ఓటును
మార్గాన్ని
నిర్ధేశించు
మంచి మార్గం

చూపించు
ఎన్నికలే
ప్రజాస్వామ్యానికి
మచ్చు తునకలు.
ఓటు విజయానికి
ప్రతీక.

*– కె.ఎ.*

# సామాజిక బాధ్యత

**సామాజిక బాధ్యత తో గ్రామాలలో త్రాగు నీరు పారిశుద్ధ్యపు పనులును పూర్తి చేయాలని ఎ.ఎం.ఆర్. అపార్డ్ జాయింట్ డైరెక్టర్ డా॥ సి. నాగరాజు అన్నారు. ఆయన ది. 18.03.2014 న అపార్డ్‌లో నూతనంగా ఎంపికైన ఆర్.డబ్ల్యు.ఎస్ ఎస్. అసిస్టెంట్ ఇంజనీర్లకు 28 రోజుల ఇండక్షన్ శిక్షణా కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రసంగించారు ఇంజనీర్లు తమ బాధ్యతలను నిర్వహిస్తూ గ్రామాభివృద్ధికి పాటు పడాలని సూచించారు.**

కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు నీటి పారిశుద్ధ్యానికి సంబంధించి పలు కార్యక్రమాలు అమలు చేస్తుందని, కాని అవి ప్రజలకు పూర్తిగా చేరకుండా ఉన్నాయని, ఆటంకాలు గ్రహించి ఇంజనీర్లు వాటిని అధిగమించి నీరు మరియు పారిశుద్ధ్య శాఖకు పేరు తెచ్చే విధంగా పనిచేయాలని ఆయన కోరారు

అదే విధంగా ప్రభుత్వం నిర్దేశించిన మిలీనియం అభివృద్ధి లక్ష్యాలను సాధించటానికి కృషి చేయాలని అన్నారు. అపార్డ్ వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు శిక్షణ ఇస్తుందని అపార్డ్‌లో ఇచ్చే శిక్షణను సమర్ధవంతంగా ప్రతి ఒక్కరూ ఉపయోగించుకోవాలన్నారు.

ఈ కార్యక్రమంలో సి.సి.డి.యు ప్రాజెక్టు డైరెక్టర్, చీఫ్ ఇంజనీర్లు శ్రీ రవిబాబు అధ్యక్షత వహించి అభ్యర్థులనుద్దేశించి ప్రసంగించారు.

ఈ కార్యక్రమాన్ని అపార్డ్‌లో నీరు మరియు పారిశుద్ధ్య కేంద్రం అధ్వర్యంలో జరుగుతుంది.




డి.ఇ.ఎస్. 2వ బ్యాచ్ ఇండక్షన్ శిక్షణా కార్యక్రమంలో ముఖ్యోపన్యాసం చేస్తున్న
అపార్డు జాయింట్ డైరెక్టర్, డాక్టర్ సి.నాగరాజు, ఇతర డిఇఎస్ అధికారులు.



ఎ.ఎం.ఆర్ - అపార్డు విస్తరణ కేంద్రాలలో జరుగుతున్న శిక్షణా కార్యక్రమాలను గూర్చి రివ్యూ నిర్వహిస్తున్న
అపార్డు డైరెక్టర్ జి.డి. ప్రియదర్శిని, ఐఎఎస్., సిఎన్ఆర్ఎం అధికారులు, ఇతర సిబ్బంది.



డి.ఇ.ఎస్. వారి ఎ.డి.లు & ఎ.ఎస్.ఓ. ల శిక్షణలో యు.ఎన్. మిలినీయం గోల్స్ అభివృద్ధి కార్యక్రమాలను గూర్చి
ఉపన్యసిస్తున్న సిఎన్ఆర్ఎం, సెంటర్‌హెడ్, హెచ్. కూర్మారావు.

Regd. No. HSE/929/2014-2016 Sthanika Palana RNI No. APTEL/27888/2009
Printed on 05-04-2014 No. AP/HSE-03/WPP/2013-2014

దేశం అభివృద్ధి చెందడమంటే,
అద్దాల మేడలు, రంగుల గోడలు కాదు.
పౌరుని నైతికాభివృద్ధే
నిజమైన దేశాభివృద్ధి.

– బి.ఆర్.అంబేద్కర్



డా॥ బి.ఆర్.అంబేద్కర్
జయంతి

తాజా సమాచారం కోసం www.apard.gov.in
మరియు YouTube facebook /amrapard
టోల్ ఫ్రీ నెం.: 1800 425 7070